

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-6-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 141, పేజీలు : 12 వెల : 6.50


కాంగ్రెస్‌లో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం? పిసిసిచీఫ్‌గా షర్మిల? 2లో

మార్గదర్శిలో అక్రమాలు 10లో

నిజమే: ఎపిసిఐడి అదనపు డిజి



## అమెరికా, ఈజిప్ట్ పర్యటనకు

# ప్రధాని మోడీ పయనం

**నేడు యుఎన్ అంతర్జాతీయ యోగా వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని**

**తర్వాత అధ్యక్షుడు బైడెన్‌తో భేటీ**

**అమెరికా కాంగ్రెస్ ఉభయసభల్లో ప్రసంగం**

**న్యూఢిల్లీ, జూన్20:** నాలుగు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం ఉదయం ఢిల్లీ నుండి ప్రత్యేక విమానంలో వెళ్లారు. ప్రధాని బుధవారం నుంచి అమెరికాలో అధికారిక పర్యటన చేయనున్నారు. ఈ పర్యటన ఇండో, అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుందని ప్రధాని తెలిపారు. ఈ పర్యటనలో మోడీ తీరిక లేకుండా గడపనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ కానున్నారు. ఈ నాలుగు రోజుల పర్యటనలో ట్విటర్ అధినేత ఎలాన్ మస్క్ సహా దాదాపు రెండు డజన్ల మందితో సమావేశం కానున్నారు. అమెరికా పర్యటనలోభాగంగా తొలుతమోడీ న్యూయార్క్ నగరంలో పర్యటించనున్నారు. 21బుధ వారం ఐక్యరాజ్యసమితి ప్రధానకార్యాలయంలో అంత ≫2



మంగళవారం పూరీ జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న లక్షలాది భక్తజనం 9లో

## నా సవాల్ స్వీకరించకపోతే

# తోక ముడిచినట్లే!

## పవన్‌కు ద్వారంపూడి రెండో సవాల్



**కాకినాడ సిటీ/రూరల్, జూన్ 20, ప్రభాతవార్త:** నన్ను డెకాయిట్, అక్రమార్కుడు అంటూ సంభోదించి నన్ను ఓడిస్తానని బీరాలు పలికిన జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తనపై పోటీకు సిద్ధమా.. పోటీ చేస్తావా లేదా క్లారిటీ ఇచ్చి జిల్లా దాటి పోవాలని, లేని పక్షంలో నాపై చేసిన ఆరోపణలు వెనక్కి తీసుకున్నట్టు తాను భావిస్తానని, కాకినాడ నగర ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌కు రెండవసారి సవాల్ విసిరారు. మంగళవారం మద్యాహ్నం కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడారు. ఈనెల 18న వారాహి సభలో నాపై చేసిన వ్యక్తిగత దూషణలు, ఆరోపణలను నిరూపించి, కాకినాడ నగరంలో తనపై పోటీ చేసి గెలవమని సవాల్ విసిరారు.

నా సవాల్ స్వీకరించకపోతే, నీ సభలో నువ్వు మాట్లాడిన మాటలు, ఆరోపణలు అబద్ధం అని ప్రజలు గ్రహిస్తారని ఆయన తెలిపారు. ఎక్కడ నీ సభ జరిగితే అక్కడ స్థానిక శాసనసభ్యుడిని దూషించడం అలవాటు అని నీ ≫2



## విజయవాడలో

# భారీ వర్షం

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** అత్యధిక వేసవి ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న విజయవాడ నగరానికి ఉపశమనం లభించింది. మంగళవారం సాయంత్రం ఒక్క సారిగా వాతావరణం చల్లబడింది,గత నెలతో సహా ఈ నెలలో ఇప్పటి వరకు విజయవాడ నగరంలో సగటు ఉష్ణోగ్రత దాదాపు 42 డిగ్రీలుఉంది.ఎండ వేడిమి, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు.ఈ నేపధ్యంలో నైరుతి రుతుపవనాల కదలిక ప్రభావంతో విజయవాడలో భారీ వర్షం కురిసింది,ఈ వానతో వాతావరణంలో మార్పుచోటు చేసుకుంది. భారీ వర్షానికి నగరంలో రోడ్లన్ని ≫2

# పేద విద్యార్థులను తీర్చిదిద్దుతాం

**టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు 'ఆణిముత్యాలు' ప్రదానం చేసిన సిఎం జగన్**

**ప్రథమస్థానానికి రూ. లక్ష, ద్వితీయస్థానానికి రూ. 75వేలు, తృతీయస్థానానికి రూ. 50 వేలు అందజేత**



టెన్త్ టాపర్‌కు ఆణిముత్యాలు అవార్డు అందిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచాన్ని శాసించే దిశలో పేదవర్గాలకు చెందిన విద్యార్థులను తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.చదువులకు పేదరికం ఆటంకం కాకూడదన్నారు.ప్రతి ఒక్కరు కనీసంమ డిగ్రీ చదవాలన్నారు."జగన్ మామ" ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మార్పులు వస్తున్నాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఎపి విద్యార్థులు పోటీపడాలనేది తమ తపన అన్నారు. త్వరలో రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో అంతర్జాతీయ స్థాయి సిలబస్‌ను అమలు చేస్తామన్నారు.పరీక్షా విధానంలోను ఇప్పటికి మార్పులు చేసామన్నారు. కొత్తగా అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానం అమలుకు యోచిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేటు స్కూల్స్‌తో పోటీ పడేలా ప్రభుత్వ పాఠశాలలు రూపు రేఖలు మార్చామన్నారు. సౌకర్యాలన్ని మెరుగయ్యాయని వివరించారు. రాష్ట్ర ≫2






మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు పుట్టినరోజు శుభాకాంక్షలు అందజేస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ప్రధాని మోడీ పయనం

భారతీయ యోగా వేడుకల్లో ప్రధాని పాల్గొననున్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్న భారత ప్రతిపాదనకు ఆమోదం లభించిన చోట యోగా వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉందని మోదీ వెల్లడించారు. న్యూయార్క్ తర్వాత నేరుగా ప్రధాని వాషింగ్టన్ వెళ్లనున్నారు. వాణిజ్యం, సాంకేతిక, సృజనాత్మకత వంటి పలు రంగాల్లో ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతాన్ని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్షణ రంగంలో ఇరు దేశాల పరస్పర సహకారం కోసం ఈ పర్యటన చేపట్టినట్లు తెలుస్తోంది. బైడెన్‌తో చర్చల్లోభాగంగా ఉమ్మడిగా రక్షణ ఉత్పత్తుల తయారీ, అభివృద్ధికి రోడ్డు మ్యాప్ రూపొందించాలని భారత్ భావిస్తోంది. ఈ పర్యటనలోనే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతులు శ్వేతసౌధంలో మోదీకి విందు ఇవ్వనున్నారు. తర్వాత అమెరికా కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తారు. గతంలో ట్రంప్ హయాంలో అమెరికన్ కాంగ్రెస్‌ను ఉద్దేశించి మాట్లాడిన మోదీ ఈ ఘనత సాధించిన తొలి భారత ప్రధానిగా రికార్డు సృష్టించారు. ఈ పర్యటన అనంతరం మోదీ ఈజిప్టులో పర్యటించనున్నారు. జూన్ 25న భారత్ చేరుకోనున్నారు. ప్రపంచంలోనే అపర కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్‌తో ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ భేటీ కానున్నారు. తర్వాత ఖగోళ భౌతిక శాస్త్రవేత్త, రచయిత, సైన్స్ కమ్యూనికేటర్ నీల్ డి గ్రాస్సే టైసన్‌తో ప్రధాని సమావేశం కాన్నుట్లు తెలు స్తోంది. వరల్డ్ బ్యాంక్ మాజీ చీఫ్ ఎకనమిస్ట్ పాల్ మైకెల్ రోమర్‌తోనూ మోదీ భేటీ కానున్నారు. ఇదే పర్యటనలో భారత మూలాలున్న సింగర్, 2022 గ్రామీ అవార్డు విన్నర్ ఫాలూ షాతో మోదీ సమావేశం కానున్నారు. వీరితోపాటుచాలామంది అమెరికాలోని రక్షణశాఖలో పనిచేసిన మాజీఅధికారులను కలవనున్నారు.

## వివేకా హత్యకేసులో అప్రూవర్ దస్తగిరిపై కేసు నమోదు

**పులివెందుల, జూన్ 20, ప్రభాతవార్త :** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిపై పులివెందుల పోలీసుస్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. పట్టణంలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయం సమీపంలోని జయమ్మ కాలనీలో ఉంటున్న దస్తగిఇ తన నివాసంలో అదే వీధికి చెందిన తన కుమారుడు గూగూడువల్లీని నిర్బంధించి చిత్రహింసలకు గురి చేస్తున్నాడని, కాపాడాలంటూ అతని తల్లి కుళ్లాయమ్మ పోలీసులను ఆశ్రయిం చారు. దీంతో ఎస్సై హుసేన్ తన సిబ్బందితో కలిసి దస్తగిరి ఇంట్లో నిర్బంధించిన ఆ బాలుడిని విడిపించారు. పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి వైద్యసేవలందించారు. ఈ విషయం తెలుసుకున్న బాధితుల బంధువులు, వైఎస్సార్సీ నాయకులు ఆసుపత్రి వద్దకు చేరుకు న్నారు. వైద్యసేవల అనంతరం బాలుడిని స్టేషన్‌కు తీసుకువెళ్తుండగా పోలీసుల వాహనాన్ని బాధితుడి బంధువులు అడ్డగించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్‌లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ విలీనం?

## ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల?

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,జూన్20:** కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ విలీనం కానుందని జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలు ఆమెతో సంప్రదింపులు జరిపే యత్నంలో ఉన్నారని తెలుస్తోంది. వైఎస్సార్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలన్న అంశంపై షర్మిల భర్త అనిల్‌కు ఫోన్ చేసి కాంగ్రెస్ అగ్రనేత కెసి వేణుగోపాల్ మాట్లాడారని తెలుస్తోంది. ఈ విషయంలో రెండు,మూడు రోజుల్లో విజయమ్మ,షర్మిలతో కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చర్చలు చేసే అవకాశం ఉందని సమాచారం. కాగా, జగన్ టార్గెట్‌గా కాంగ్రెస్ వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటుందోందని మరో సమాచారం. ఈ నేపథ్యంలో ఏపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిలను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఏపిలో బలమైన నాయకత్వం లేనందున అక్కడ కాంగ్రెస్ చాల బలహీన పడిపోయింది. ఇప్పటికే గత 7,8 ఏళ్లగా ఇద్దరు,ముగ్గురు పిసిసి చీఫ్‌లు మారారు. దీంతో బలమైన నాయకత్వం కోసం కాంగ్రెస్ శ్రేణులు ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఏపి పిసిసి చీఫ్‌గా వైఎస్ షర్మిల వస్తే ఆశ్చర్యపోనవసరం లేదని సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, వైఎస్ షర్మిల ఇటీవల రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఆయన నాయకత్వ తీరును అభినందించారు. కర్ణాటకలో కాంగ్రెస్‌ను గెలిపించిన డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్‌ను కూడా కలిసి ఆమె అభినందించారు కూడా. అంతకు ముందు డికెకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా వైఎస్ షర్మిల పార్టీ కాంగ్రెస్ పార్టీలో విలీనమైన పక్షంలో ఆమెకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జులై 8న ఇడుపుల పాయకు సోనియా,రాహుల్‌గాంధీ ఇతర కాంగ్రెస్ అగ్రనేతలు దివంగతనేత వైఎస్సార్‌కు నివాళులర్పించ నున్నారని తెలుస్తోంది. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని దివంతగత నేత వైఎస్సార్ కోరిక ఉండేదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. తండ్రి కోరిక నెరవేర్చేందుకు కాంగ్రెస్ వైపు షర్మిల అడుగులు వేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# తోక ముడిచినట్లే!

పార్టీకి చంద్రబాబు నాయుడు స్క్రిప్ట్ తప్ప జెండా, అజెండాలు లేవని ఎద్దేవా చేశారు. కొన్ని సంవత్సరాలుగా కాపులు, రెడ్డిలు కలిసి ఉంటున్నారని, వారిని విడదీసి పబ్బం గడుపుకోవాలనే దుష్ట ఆలోచన నీ ద్వారా చంద్రబాబు తీర్చుకుంటున్నాడని దుయ్యబట్టారు. నువ్వు నాపై చేసిన వ్యక్తిగత ఆరోపణలకు నేను, నామద్దతు దారులు వలన అనుకోని అలజడి జరిగితే, దాన్ని రాజకీయానికి వాడుకోవాలని చంద్రబాబు నాయుడి గుంటనక్క బుద్ధి అని విమర్శించారు. తనకు తన కుటుంబానికి అండగా నిలిచిన ముద్రగడ పద్మనాభానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత మాట్లాడారు. గతం వారం రోజులుగా వారాహి యాత్రలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ మాట్లాడుతున్న మాటలు అభ్యంతరకరంగా, జగుప్సా కరంగా ఉన్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై యువతకు దిశానిర్దేశం ఇస్తారని చాలామంది ఆశించారని కానీ అందుకు భిన్నంగా ఈ యాత్ర జరుగుతోం దన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాడి గెలిచిన సిఎం జగన్, ఎమ్మెల్యే చంద్రశేఖర్‌రెడ్డిని విమర్శించడం అనైతికం అని గీత దుయ్యబట్టారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు మాట్లాడారు. రాజకీయాల్లో వ్యక్తి గత విమర్శలు చేయడం పరిపాటిగా మారిందని దాన్ని సమాజం అనేక సమస్యలను ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఆత్మ పరిశీలన చేసుకుని తాను మాట్లాడే భాష మార్చుకోవాలన్నారు. రాజకీయాల్లో అహ్లాదకరమైన పోటీ ఉండాలి కానీ అసభ్య పదజాలం మంచిది కాదన్నారు. తన పార్టీ విధి విధానాలు తెలియజేయకుండా ఎటువంటి నిర్ణయాలు లేకుండా టిడిపి కోసం చంద్రబాబు నాయుడు కోసం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో యువతను మోసం చేయవద్దని హితవుపలికారు. తాను రాజకీయాల్లో తాను హీరో నని భావిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని, నాయకులను విలన్లుగా ఊహించుకోవడం వెనుక అతని మానసిక పరిస్థితి సరిగ్గా లేదని అవగతం అవుతుందన్నారు. బొత్స సత్యనారాయణ, అవంతి శ్రీనివాస్, పేర్ని నానీ, కొడాలి నాని, ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డిపై వ్యక్తిగత దూషణలు చేయడం పవన్‌కల్యాణ్‌కు అలవాటుగా మారిందని, అవసరంకోసం రాజకీయాలు చేయడం, అప్పుడప్పుడు యాత్రలు చేయడం సీజనల్ రాజకీయాలు పవన్ కల్యాణ్‌కే చెల్లిందన్నారు. సిఎం జగన్‌పైకాని అనవసర ఆరోపణలు చేస్తే తిప్పి కొడతామని హెచ్చరిం చారు. సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడిపై చేసిన ఆరోపణలు నిజమైతే, మీరు కాకినాడ నుండి పోటీ చేసి మీ నిజాయితీ నిరూపించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కుడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, జడ్పిటిసీలు నులుకుర్తిరామకృష్ణ, యాళ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



మంగళవారం జమ్మూ ప్రాంతంలోని ఒక బ్రిడ్జిపై యోగా సాధన చేస్తున్న సైనిక సిబ్బంది

# భారీ వర్షం

జలమయం అయ్యాయి. పలు చోట్ల లోతట్టు ప్రాంతాల్లో కాల్వలు పొంగి వాహనాల రాకపోకలు కొంత ఇబ్బంది కలిగింది. జాతీయ రహదారిపైన సైతం వాన నీరు కాసేపు నిలిచిపోవడంతో. కారల్‌మార్క్స్ ఫ్లై,మహాత్మాగాంధీ రోడ్డులో పలు క్రాసింగ్‌లపై వాన నీరు చేరడంతో పాదచారులు, ద్విచక్రవాహన దారులు ఇబ్బంది పడ్డారు. నైరుతి రుతు పవనాల కదలికతో విజయవాడ నగరంతో పాటు ఎన్టీఆర్, కృష్ణా,గుంటూరు,ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లా ల్లోని పలు ప్రాంతాలో వాతావరణం చల్లబడటంతో పాటు ఒకమోస్తరు నుంచి భారీ వానలు కురిసాయి. ఆయా ప్రాంతాల్లో ఎండ వేడిమితో ఇబ్బంది పడ్డ ప్రజలు వాన రాకతో సంతోషపడ్డారు.లభించిన సమాచారం మేరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలు వానలు పడ్డాయి.కొన్ని చోట్ల ఈదురు గాలులతో కూడిన వానలు పడ్డాయి,ఇక నైరుతి పవనాలు రాయలసీమ,దక్షిణ కోస్తాలోని పలు ప్రాంతాలకు, కీలకంగా నెల్లూరుజిల్లా కావలి వరకు విస్తరించినట్లు రాష్ట్ర విపత్తు నిర్వాహణ సంస్థ ఎండీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేటి రాత్రి మీడియాకు వివరించారు.రెండు రోజుల పాటు రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు, మిగిలిన చోట్ల తేలిక పాటి జల్లులు పడే అవకాశం ఉన్నట్లు వెల్లడిం చారు. రేపు పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు,పల్నాడు, బాపట్ల ,,ప్రకాశం, నెల్లూరు జిల్లాల వరకు సన్నపాటి జల్లుతో కూడిన వానలతో పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.వాతావరణ శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నేటిసాయంత్రం ఆరుగంటల ప్రాంతా నికి విజయవాడలో 66.5 మి.మీలు, ప్రకాశం జిల్లా కొండెపిలో 64 మి.మీ ,ఎన్టీఆర్ జిల్లా ఏ.కొండూరులో 58.5 మి.మీలు,గుంటూరు జిల్లా కొల్లిపరలో 49.5 మిమీ వర్షపాతం నమోదనట్లు వివరించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అక్కడక్కడ పిడుగులు పడే అవకాశం ఉన్నందున ఖరీఫ్ పనులకు ఉపక్రమించే రైతులు, వ్యవసాయ కార్మికులు జాగ్రత్తగా ఉండాలి.

# అభద్రతాభావం వీడండి

## ముస్లీం ఆత్మీయ సమావేశంలో పవన్ కల్యాణ్

**కాకినాడ బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త:** ఈ దేశంలో అన్ని మతాలుకు, రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని ముస్లిం సామాజిక వర్గం వారు తాము మైనారిటీస్ అనే అభద్రత భావం వీడాలని జనసేనఅధినేత పవన్ తెలిపారు. మంగళవారం జనసేన వారాహి యాత్రలో భాగంగా స్థానిక హెలికాన్ టైమ్స్ (ముత్తా క్లబ్ నందు) ముస్లిం సామాజిక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లా డుతూ ఏ మతమైన అతివాదం ప్రమాదకర మన్నారు.

మన మతాన్ని విశ్వసిస్తూ పరమత సహనం ఉండాలన్నారు. స్వాతంత్ర్య తర్వాత మహ్మద్ జిన్నా ప్రతిపాదనతో అఖండ భారతదేశం ముస్లిం, హిందూ దేశాలుగా విడిపోయాయన్నారు. పాకిస్తాన్‌లో ఉన్న లక్షల మంది మత గోడవలలో చనిపోయారన్నారు. తాను అధికారంలోకి వస్తే ముస్లిం సామాజికవర్గం వారు గౌరవంగా జీవించేలా పరిపాలన చేస్తానన్నారు. తనను నమ్మి అధికారం ఇవ్వాలని కోరారు.

# పేద విద్యార్థులను తీర్చిదిద్దుతాం

స్థాయిలో పదో తరగతిలో టాపర్స్‌గా నిలిచిన 42 మంది విద్యార్థిని, విద్యార్థులకు, ఇంటర్మీడియట్‌లో గ్రూపులు వారిగా ప్రతిభను చూపిన 26 మందికి ఏపీ ప్రభుత్వం విద్యార్థులకు 'జగనన్న ఆణిముత్యాలు-స్టేట్ బ్రిలియెంట్స్' అవార్డులను ఇస్తోంది. మంగళవారం విజయవాడలో ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో టెన్త్, ఇంటర్‌లో ఆణి ముత్యాలుగా నిలిచిన విద్యార్థులకు సీఎం జగన్ సంబంధిత నగదు అవార్డులను, జ్ఞాపికలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందించారు.వారిని సముచిత రీతిలో సిఎం జగన్ సత్కరించారు. రాష్ట్ర స్థాయిలో టెన్త్‌లో ప్రతిభ కన్పర్చిన విద్యార్థులకు ప్రథమస్థానం కింద రూ.లక్ష,ద్వితీయ స్థానం కింద రూ.75వేలు, తృతయ స్థానం కింద రూ.50వేలు అందించారు. జిల్లా స్థాయిలో నగదు పురస్కారం ప్రథమ స్థానానికి రూ.50వేలు, ద్వితీయ స్థానం కింద రూ.30వేలు, తృతీయ స్థానం కింద మొత్తం 609 మంది విద్యార్థులకు, నియోజకవర్గ స్థాయిలో ప్రథమ స్థానానికి నగదు పురస్కారం 15వేలు, ద్వితీయ నగదు పురస్కారం కింద రూ.10వేలు, తృతీయ నగదు పురస్కారంగా విద్యార్థులకు 681 మంది విద్యార్థులకు, ఆయా పాఠశాల స్థాయిలో నగదు పురస్కారం కింద ప్రథమ స్థానానికి రూ.3వేలు ద్వితీయ స్థానం కింద రూ.2వేలు, తృతీయ స్థానం కింద రూ.1000లు మొత్తం 20,299 మంది విద్యార్థులకు అందిస్తారు. ఇంటర్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో గ్రూపుల వారిగా 26మంది టాపర్స్‌కు రూ.లక్ష చొప్పున, జిల్లా స్థాయిలో గ్రూపులు వారిగా టాపర్స్‌కు రూ.50వేలు చొప్పున 662 మందికి ప్రధానం చేస్తారు. ర్యాంకర్లుకు సమాన మార్కులతో ఎంత మంది ఉన్నా అందరిని సత్కరించనున్నారు.ప్రతి ఒక్క విద్యార్థికి నగదుతో పాటు సర్టిఫికేట్,పతకం అందిస్తారు.రాష్ట్ర స్థాయి ఆణిముత్యాలు అవార్డుల కార్యక్రమంలో సిఎం జగన్ రాష్ట్రస్థాయి ర్యాంకర్లుకు అవార్డులు ప్రధానం చేసారు.మిగిలిన వారికి జిల్లా, నియోజకవర్గ, పాఠశాల స్థాయిలో అవార్డులను మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రముఖుల ద్వారా అందజేస్తారు.అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో సిఎం జగన్ ఉద్వేగభరితంగా ప్రసంగిస్తూ చదువు కోసం తమ వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని సిఎం వైఎస్ జగన్ హామీ ఇచ్చారు.మట్టి నుంచి గడ్డిగా పెరిగిన ఈ మొక్కలు, ప్రపంచానికి అభివృద్ధి ఫలాలు అందించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలను మరింతగా మార్చాలని అనిపిస్తోందన్నారు. జగనన్న గోరు ముద్దలోను మార్పులు చేసామని తెలిపారు. మొదటి సారి ప్రభుత్వ స్కూళ్ళలోను ఇంగ్లీష్ మీడియం, సిబిఎస్ఇ సిలబస్ అందుబాటులోకి వచ్చిందన్నారు. తొలిసారి బైజూస్ కంటెంట్ కుడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి వచ్చిందన్నారు.

మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లును నియమిస్తున్నామని పునరుద్ఘాటించారు.విదేశీ విశ్వ విద్యాలయాల్లో సీటు తెచ్చుకుంటే వారి రూ.1.80కోట్లు వరకు ఫీజు కట్టడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి రంగంలో మన పిల్లలు ఎదగాలని, ఎగరాలని కోరుకున్నారు.మన పిల్లలు ప్రపంచానికి నాయకత్వం వహించాలన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ పాఠశాలల్లో ఐబీ సిలబస్‌లు కుడా తీసుకుని వస్తామన్నారు.ఆ రోజు దగ్గరలోని ఉందని ఉద్ఘాటించారు. పరీక్షా విధానంలోను సమూల మార్పులు తీసుకొస్తామని సిఎం జగన్ చెప్పారు. ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్, ఛాట్ జీపీటీ యుగంలో ఉన్నామన్నారు. మనం వేగంగా మారకపోతే, మనం ఎక్కడ ఉన్నామో మనకే తెలియని పరిస్థితులు ఏర్పడతాయని హెచ్చరించారు. ర్యాంకులు తెచ్చుకోక పోయిన విద్యార్థులు కూడా మనకు ముఖ్యమన్నారు. అరక దున్నినప్పుడే వజ్రాలు బయటకు వస్తాయని విద్యార్థులకు స్ఫూర్తిదాయక మార్గదర్శనం చేసారు.గతంలో ఏ ప్రభుత్వాలు కుడా చదువుపై దృష్టి పెట్టలేదన్నారు.తాము క్వాలిటీ విద్యపై ఎక్కువగా దృష్టి పెట్టామని అన్నారు. విద్యాదీవెన పాటు వసతి దీవెన పథకాల్ని చేపట్టామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలనుంచి చదివి పదవ తరగతిలో ప్రతిభావంతమైన రీతిలో మార్కులు సాధించడం పట్ల విద్యార్థుల మోములో కన్పిస్తున్న ఆత్మస్థయిర్యం తనకు నచ్చిందన్నారు.అందుకే ప్రభుత్వ బడులు, ప్రభుత్వ కళాశాలల్లో మరినిమ్న మార్పులు తీసుకునియ రావాలనే కోరిక పెరిగిందన్నారు. బడులు తెరిచ సమయానికి జగనన్న విద్యాకానుక కిట్ అందజేసామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మార్పులు చేసామన్నారు.మనం చదువుకుం టున్న స్కూళ్లలో అన్ని మారాయన్నారు. గతంలో సబ్జెక్టు టీచర్లు లేని పరిస్థితి ఉందన్నారు.ఇప్పుడు మూడవ తరగతి నుంచే సబ్జెక్టు టీచర్లు ఉండేలా చూస్తున్నామని సిఎం తెలిపారు. క్లాస్ రూమ్‌లో డిజిటల్ బోధనతో ప్రతి పిల్లలకు చదువు మరింత నేర్పించేంతగా ప్రభుత్వ బడుల్లో జరుగుతుందన్నారు.లీడరు షిప్ పెంచే విధంగా చదువులు ఉండాలని తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యారంగం మారబోతుందన్నారు.ఈ ఏడాది రాష్ట్రంలో ప్రతిభను కన్పర్చిన 22,710 మంది విద్యార్థులను సత్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది విద్యార్థులను సత్కరిస్తామని అన్నారు.బడుల్లో మార్పులు చేస్తామన్నారు. విద్యార్థులు మరింత రాణించాలన్నారు.టెన్త్‌లో 18 మంది అబ్బాయిలు 24 మంది ఆడపిల్లలు,ఇంటర్‌లో ఇద్దరు అబ్బాయిలు, 25మంది అమ్మాయిలు ప్రతిభ కన్పర్చారని తెలిపారు.

ఆడపిల్లలను బడులకు పంపిస్తే మరింతగా రాణిస్తారనడానికి ఇది మంచి ఉదాహరణ అన్నారు..గత ప్రభుత్వంలో పెత్తందార్లు చేతిలో బందీ అయిన విద్యా వ్యవస్థలో ప్రస్తుతం తమ ప్రభుత్వం మంచి మార్పులు తెచ్చిందన్నారు. రూ.లక్షల్లో విద్యార్థులనుంచి డబ్బులు గుంజే కార్పొరేట్ పాఠశాలల కన్నా మిన్నగా పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ బడుల్లో వసతలు కల్పించిందన్నారు. ఇంగ్లీషు మీడియం తీసుకొచ్చి, డిజిటల విద్యను ప్రవేశపెట్టి మెరుగైన విద్యనందిస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబం నుంచి ఒక డాక్టర్,ఒక ఇంజినీర్, ఒక కలెక్టర్, ఒక సైంటిస్ట్, ఒక ఎంటర్‌ప్రెన్యూర్, ఒక లీడరు వంటి ఆణి ముత్యాలు రావాలన్న తపన, తాపత్రయంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, హోం మంత్రి తానేటి వనిత, మంత్రి ఉషశ్రీచరణ్,కారుమూరు నాగేశ్వరరావు,మెరుగు నాగార్జున,విజయవాడ మేయర్ రాయన భాగలక్ష్మి, హాజరయ్యారు.

## వారం - వర్జ్యం

**21-6-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తె మృగశిర
తదియ మ.12-39; పుష్యమి రా.11-32
వర్జ్యం ఉ.05-54 ల 07-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** విశేష వస్తువులు లభిస్తాయి. క్రయ-విక్రయాలు యథాతథం.

**వృషభం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. ప్రయాణ సూచన.

**కర్కాటకం:** ప్రశాంతత కరువవుతుంది. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**సింహం:** కుటుంబ సమస్యలు తీరుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**కన్య:** శారీరక శ్రమ అధికం. కుటుంబంలో మనస్పర్థలకు అవకాశం.

**తుల:** ఉన్నతాధికారం లభిస్తుంది. శక్తి సామర్థ్యాలకు గుర్తింపు పొందుతారు.

**వృశ్చికం:** విద్యార్థులకు పరీక్షల్లో విజయం. మొండి బకాయిలు వసూలవుతాయి.

**ధనస్సు:** ఖర్చులు అధికం. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** కోర్టు విషయాలు సానుకూలం. వ్యాపారులకు పోటీ అధికంగా ఉంటుంది.

**కుంభం:** కొత్త విషయాలు తెలుసుకుం టారు. వృత్తి రంగాల్లోనివారికి లాభం.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. కుటుంబ సమస్యలు తీరుతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:20/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 129976
2nd Prize Rs.7000/- 47555
3rd Prize Rs.3500/-
00157 01218 43518 53732 55346
66931 67764 78742 87932 93262
4th Prize Rs.200/-
2133 2379 5229 5537 6391 7319 7793
8205 8813 9038
5th Prize Rs.100/-
1551 1728 2978 3962 3976 4779 6974
8013 8876 9211
6th Prize Rs.50/-
0036 1472 3191 5158 6711 8259 9236
0131 1621 3209 5210 6775 8260 9398
0335 1646 3255 5266 6890 8295 9467
0551 1798 3815 5294 7029 8419 9556
0677 1843 4088 5400 7152 8679 9659
0679 1901 4118 5647 7205 8693 9724
0804 1915 4194 5718 7414 8744 9752
0815 1960 4242 5820 7435 8788 9843
0935 2048 4245 6043 7463 8858 9901
0975 2128 4260 6130 7600 8930 9965
0985 2305 4278 6157 7751 8945
0991 2549 4570 6430 7901 9043
1066 2800 4611 6489 7955 9057
1208 3072 4718 6527 8177 9066
1365 3082 4900 6588 8223 9093

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 259423
2nd Prize Rs.7000/- 22087
3rd Prize Rs.3500/-
12007 23932 29065 29527 31137
33962 54343 66627 73140 97412
4th Prize Rs.200/-
0089 0453 0627 2200 2512 2583 2970
3576 7324 9477
5th Prize Rs.100/-
0295 1770 3398 5469 5851 5854 5993
7548 8198 8904
6th Prize Rs.50/-
0202 1784 3232 4787 6868 7906 9219
0252 1867 3290 4876 7070 7934 9238
0263 1900 3523 4994 7097 7989 9345
0458 1967 3532 5003 7200 8017 9361
0502 2045 3560 5126 7211 8135 9682
0583 2079 3651 5368 7327 8336 9805
0847 2172 3660 5386 7340 8363 9900
0986 2193 3682 5415 7352 8505 9927
0997 2292 3739 5670 7455 8511 9971
1023 2587 3837 5697 7489 8565 9996
1070 2636 4052 5860 7649 8710
1204 2867 4217 6160 7716 8908
1329 2902 4225 6327 7819 9019
1369 2903 4251 6568 7829 9074
1383 3022 4262 6709 7839 9218

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:20/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 871284
2nd Prize Rs.7000/- 90744
3rd Prize Rs.3500/-
04149 07107 14433 16435 27876
34561 86486 89240 90716 95637
4th Prize Rs.200/-
0113 0227 0682 1657 2893 3423 5883
6896 8082 9206
5th Prize Rs.100/-
0768 1443 1530 3099 4066 5682 7231
7539 8499 9309
6th Prize Rs.50/-
0003 2368 4376 5041 6869 8036 9218
0008 2564 4379 5193 6974 8171 9356
0093 2630 4408 5202 7087 8186 9498
0140 3077 4438 5482 7145 8218 9531
0200 3132 4484 5513 7164 8269 9652
0237 3291 4516 5847 7224 8295 9704
0377 3338 4528 5916 7391 8376 9737
0853 3447 4542 5961 7530 8417 9751
0885 3585 4597 6086 7537 8523 9874
0977 3679 4617 6163 7624 8710 9920
1004 3710 4644 6180 7636 8957
1702 4100 4753 6188 7771 9012
1736 4118 4920 6411 7787 9056
2248 4224 5006 6572 7840 9063
2359 4316 5013 6659 7885 9093

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 329841
2nd Prize Rs.7000/- 13432
3rd Prize Rs.3500/-
07645 35309 54690 68172 72730
74064 78070 87666 90128 91855
4th Prize Rs.200/-
1117 2564 3420 5975 6639 7021 7124
8505 8762 9884
5th Prize Rs.100/-
0520 1341 1371 2829 3159 3780 4597
4992 5926 7473
6th Prize Rs.50/-
0025 1639 2930 4141 5633 7500 8851
0095 2030 3007 4154 5709 7538 8914
0102 2192 3055 4469 5843 7543 9014
0133 2272 3120 4484 6065 7661 9078
0397 2278 3160 4559 6371 7662 9335
0448 2314 3195 4802 6376 7748 9431
0540 2380 3257 4815 6418 7773 9707
0553 2434 3387 4820 6698 7799 9734
0580 2441 3474 4871 6886 8187 9863
0617 2534 3607 5081 7091 8190 9885
0863 2634 3790 5179 7197 8346
1015 2713 3816 5268 7255 8467
1269 2742 3900 5406 7327 8555
1370 2804 4026 5494 7370 8589
1524 2874 4074 5566 7421 8712

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:20/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 473859
2nd Prize Rs.7000/- 85314
3rd Prize Rs.3500/-
07264 19386 20492 29991 37399
42677 53475 54633 66180 94862
4th Prize Rs.200/-
0107 2412 2798 2966 3183 5394 5675
5824 6574 7582
5th Prize Rs.100/-
2907 4401 4781 4996 5407 5780 7165
7357 7686 8009
6th Prize Rs.50/-
0144 1706 3140 4534 5851 7719 9192
0435 1727 3259 4570 6257 7768 9505
0713 1877 3260 4640 6287 7779 9529
0745 2081 3277 4657 6442 7791 9625
0793 2224 3371 4767 6511 7879 9637
0965 2399 3427 4772 6743 7994 9684
1043 2447 3601 4795 6883 8053 9853
1068 2467 3795 4921 6908 8259 9859
1192 2536 3922 5114 6922 8440 9898
1269 2555 4153 5127 6990 8659 9918
1396 2709 4189 5135 7003 8775
1431 2717 4323 5478 7208 8842
1610 2721 4348 5747 7538 8876
1618 2924 4369 5834 7639 9084
1670 2972 4496 5837 7646 9085

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 148437
2nd Prize Rs.7000/- 97029
3rd Prize Rs.3500/-
13865 33496 35683 41374 59817
70731 70985 85200 97247 98266
4th Prize Rs.200/-
0561 0650 1279 3009 3627 3803 4695
4875 8301 9763
5th Prize Rs.100/-
0176 0591 1118 3262 5066 5151 6276
7805 9232 9967
6th Prize Rs.50/-
0044 1520 3149 4944 6319 7489 9077
0148 1752 3336 4950 6353 7574 9125
0238 1832 3338 5092 6361 7619 9153
0296 1833 3715 5099 6442 8097 9401
0513 1993 3725 5125 6486 8321 9454
0526 1996 3775 5224 6535 8378 9538
0545 2411 4013 5537 6545 8385 9600
0598 2414 4158 5568 6854 8417 9651
0666 2465 4185 5708 6901 8498 9669
0700 2474 4384 5766 6932 8522 9776
1105 2539 4584 5899 6952 8588
1436 2844 4748 6201 7004 8711
1441 2974 4824 6218 7062 8734
1462 3001 4837 6221 7160 8773
1497 3005 4925 6257 7451 9035

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:20/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 385583
2nd Prize Rs.7000/- 75796
3rd Prize Rs.3500/-
00766 31414 34291 42694 51391
63088 85346 97641 98732 99244
4th Prize Rs.200/-
0511 1706 1916 2547 3094 4598 6022
7862 8152 8431
5th Prize Rs.100/-
0587 0618 2570 2612 3563 3883 4086
5131 5891 7766
6th Prize Rs.50/-
0107 2185 3820 4925 6314 7527 9177
0230 2221 3875 5061 6322 7828 9189
0265 2433 3895 5185 6398 7920 9712
0280 2441 3901 5241 6545 8003 9769
0392 2464 3978 5311 6555 8068 9770
0684 2572 4017 5317 6839 8211 9827
0688 2601 4115 5517 6916 8314 9840
0775 2716 4271 5738 6992 8324 9841
0938 2922 4427 5763 7023 8478 9871
1243 3235 4538 5804 7041 8616 9920
1341 3551 4539 5828 7118 8734
1461 3572 4633 5839 7431 8779
1510 3586 4789 5902 7473 8794
2042 3801 4838 5967 7478 8957
2140 3812 4903 6311 7489 9084

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 652276
2nd Prize Rs.7000/- 00451
3rd Prize Rs.3500/-
02453 16638 24997 27455 46171
68406 71471 75877 80099 86436
4th Prize Rs.200/-
0116 0903 3013 5443 6430 6474 9290
9316 9744 9804
5th Prize Rs.100/-
0027 0572 1069 4785 5066 7412 7963
8363 8528 9218
6th Prize Rs.50/-
0062 2415 3510 4855 5822 7241 8486
0353 2434 3569 4883 5967 7302 8547
0564 2448 3593 5076 6108 7360 8622
0980 2560 3662 5166 6158 7610 8744
1205 2576 3686 5223 6221 7702 9033
1293 2668 3766 5316 6371 7736 9094
1331 2707 3934 5322 6417 7883 9105
1383 2773 3993 5408 6559 7885 9170
1414 2827 4232 5410 6590 7923 9584
1550 2949 4257 5524 6763 8104 9992
1650 3083 4292 5599 6811 8122
2057 3125 4396 5609 6943 8182
2062 3170 4465 5641 7055 8282
2080 3184 4509 5665 7181 8381
2401 3299 4544 5783 7235 8439

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:20/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 942169
2nd Prize Rs.7000/- 34351
3rd Prize Rs.3500/-
03650 03812 19015 20879 52926
56526 68880 78126 91531 97703
4th Prize Rs.200/-
0756 4560 4893 5819 7029 7270 7441
9191 9884 9987
5th Prize Rs.100/-
0335 0536 1458 3242 3513 4266 5761
6973 9020 9370
6th Prize Rs.50/-
0108 1535 2522 4426 5557 7051 8951
0204 1557 2555 4523 5611 7070 9270
0333 1564 2598 4715 5944 7074 9351
0365 1577 3262 4716 6031 7263 9379
0501 1651 3397 4726 6124 7440 9414
0684 1735 3581 4744 6150 7459 9435
1000 1779 3605 4769 6210 7611 9730
1059 1896 3640 4814 6371 7776 9796
1117 1942 3785 4999 6429 8207 9856
1182 2100 3822 5119 6543 8532 9998
1284 2161 4013 5138 6630 8595
1302 2178 4240 5143 6656 8855
1336 2334 4318 5222 6725 8856
1462 2414 4361 5270 6870 8857
1471 2438 4375 5339 6877 8921

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 738452
2nd Prize Rs.7000/- 63689
3rd Prize Rs.3500/-
20199 42839 49041 58971 68861
75913 78699 78719 83815 85490
4th Prize Rs.200/-
1181 1583 2054 3055 4629 5424 5513
5666 7361 7950
5th Prize Rs.100/-
2106 2186 2357 2595 3610 5202 5302
5413 5682 7456
6th Prize Rs.50/-
0082 1380 2998 4514 5660 7034 9164
0108 1589 3068 4536 5789 7263 9209
0118 1677 3152 4638 5803 7386 9218
0166 1684 3159 4686 5810 7556 9244
0269 1894 3168 4704 6026 7851 9276
0337 2016 3179 4716 6193 8007 9377
0623 2345 3493 4850 6303 8074 9607
0669 2374 3688 5151 6381 8095 9626
0781 2601 3703 5199 6428 8141 9649
0858 2618 3767 5237 6510 8626 9664
0864 2633 3857 5278 6520 8670
0902 2659 3888 5432 6644 8727
1151 2733 3913 5468 6700 8821
1318 2871 3990 5576 6871 8913
1339 2936 4028 5612 6875 8995

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:20/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 218452
2nd Prize Rs.7000/- 75917
3rd Prize Rs.3500/-
18113 29390 31505 42237 53804
64442 64927 75211 86630 97597
4th Prize Rs.200/-
0187 0385 0776 1168 1486 3063 3591
6240 7888 8125
5th Prize Rs.100/-
0990 1320 1831 1942 3794 6363 6436
7879 7891 8119
6th Prize Rs.50/-
0053 1012 2890 4020 5487 7541 8189
0263 1140 2914 4132 5725 7547 9048
0278 1164 2922 4155 5767 7581 9385
0292 1536 3040 4225 5860 7678 9395
0302 1555 3107 4324 5947 7683 9400
0368 1599 3218 4344 5998 7686 9426
0543 1646 3244 4363 6093 7783 9742
0589 1703 3348 4542 6323 7889 9764
0770 1776 3382 4661 6340 7917 9898
0791 1861 3444 4695 6398 7924 9991
0797 1968 3653 4854 6417 8101
0803 2057 3698 4908 6661 8136
0865 2069 3961 5014 6718 8163
0962 2719 3982 5335 7077 8167
0982 2804 4017 5366 7437 8183

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 139278
2nd Prize Rs.7000/- 63836
3rd Prize Rs.3500/-
17287 28693 39782 41365 52600
63227 74363 74716 85613 96837
4th Prize Rs.200/-
1517 2284 2540 4110 4288 5287 8530
8532 9205 9657
5th Prize Rs.100/-
0824 1482 2845 3139 4257 5571 5706
6048 7120 7460
6th Prize Rs.50/-
0085 1614 2695 3833 5392 7420 8984
0162 1659 2704 4025 5632 7499 9041
0198 1738 2780 4128 5726 7528 9223
0206 1915 2786 4237 5973 7561 9341
0339 1997 2895 4315 6049 7566 9627
0452 2092 3020 4327 6105 7677 9651
0671 2108 3070 4345 6205 8048 9755
0719 2346 3210 4484 6479 8185 9810
0735 2363 3280 4614 6610 8357 9822
0991 2364 3288 4744 6760 8522 9974
1376 2399 3319 4826 6845 8621
1399 2421 3322 4839 6892 8632
1527 2516 3695 5006 6928 8673
1539 2543 3700 5010 7046 8777
1544 2627 3798 5186 7179 8943

# రూ.6కోట్లతో భక్తులకు 'శివయ్య జలప్రసాదం'

## భక్తుల సదుపాయాలకే పెద్ద పీట: ఎంఎల్ఏ



రూ.6కోట్లతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి, సినీనటులు జెడి చక్రవర్తి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ కె వి సాగర్‌బాబు

**శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి భక్తి శ్రద్ధలతో వస్తున్న శివభక్తులకు సకల సదుపాయాలు కల్పించటమే లక్ష్యంగా పని చేస్తున్నామని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డిఅన్నారు. మంగళవారం ఆయన రూ.6 కోట్లతో ఏర్పాటు చేసిన మూడు జల ప్రసాదం యూనిట్‌లను ప్రారంభించారు. ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో హైదరాబాదుకు చెందిన దివిస్ లేబోరేటరీస్ అధినేత రూ, 6కోట్లతో ఇక్కడ భక్తులకు మంచినీటి సదుపాయం కల్పించుటకు మూడు చోట్ల మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసారు. వాటిని మంగళవారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, సినీ నటుడు జడి చక్రవర్తిలు ప్రారంభించారు.

**భక్తులకు సదుపాయాలకే ప్రాధాన్యత:**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించుటకు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్ఏవివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆలయానికి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందని దీనికి తోడు ఆలయ ఆదాయాలు కూడ గతంలో రూ.వంద కోట్లు ఉంటే ప్రస్తుతం రూ. రెండు వందల కోట్లకు పెరిగిందని వివరించారు.గతంలో ఆలయంలో కేవలం రెండు వేల మందికి నిత్యాన్న ప్రసాదంలో భక్తులకు భోజన వసతి కల్పిస్తుంటే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రస్తుతం ఏడు వేల మందికి భోజన వసతి కల్పిస్తున్నామన్నారు.ఈ సదుపయాల్ని పదివేలకు పెంచాలని సూచిస్తున్నామని వివరించారు. యువ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవతో ఆలయానికి వచ్చే అతిధుల నుంచి విరాళాల వెల్లువగా మారిందన్నారు.

ముఖ్యంగా కర్నాటక, తమిళనాడు, తెలంగాణ నుంచి వస్తున్న విఐపిలు భారి విరాళాలతో సదుపాయాల కల్పనకు అవకాశం కల్పిస్తున్నట్లు ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు.వచ్చే భక్తులకు లోబావి అనే భరద్వాజతీర్థంలో భారీ ఎత్తున కాటేజీల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందించి అమలుచేస్తున్నామని ఎంఎల్ఏ వివరించారు.గతంలో ఇక్కడ కర్నాటకభక్తుల సౌకర్యార్థం సత్రాలు నిర్మాణం ప్రతిపాదన ఉన్నట్లు తెలిసిందని ప్రస్తుతం ముఖ్యమంత్రి సిద్దారామయ్యతో చర్చించి ఆ ప్రతిపాదన అమలుకు చర్యలు తీసుకుంటామని మధుసూధనరెడ్డి వివరించారు.

**ఒక్కమాటతో రూ.6కోట్ల ప్రాజెక్టు: అంజూరు**
శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం ఇక్కడ దర్శనానికి వచ్చిన దివీస్‌లేబోరేటరీస్ అధినేత మురళీకృష్ణను మంచినీటి సదుపాయం కోసం కోరగా ఆయన మాతవతా దృక్పథంతో రూ.6కోట్లతో మినరల్ వాటర్ ప్లాంట్లను ఐదుచోట్ల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసారన్నారు.అంతేకాక వెంటనే అమలుకు టెండర్లు పిలిచి సదుపాయంకల్పించారన్నారు. ప్రస్తుతం ఇక్కడకు వచ్చే భక్తులు మంచినీటి కోసం సొమ్ములు వెచ్చించాల్సి వస్తుందని ఇక భక్తులకు ఆలయం చుట్టూ చల్లని మంచినీటి లభ్యత దొరికిందన్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న మురళీకృష్ణ కేవలం ఒకే మాటతో రూ.6కోట్లతో భక్తుల సదుపాయాలకు అవకాశం కల్పించటం ఆయనలోని భక్తి భావానికి నిదర్శనం అన్నారు.ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా తాను బాధ్యతలు చేపట్టిన తరువాత పురాతన ఆలయాల జీర్ణోద్ధారణ, అలాగే భక్తుల సదుపాయాలకు సంబంధించి పలు సంస్కరణలు తీసుకురావటం అనందంగా ఉందన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమా లకు సినీనటులు జెడి చక్రవర్తి హాజరు కావటం అదృష్టంగా భావిస్తున్నామని వివరించారు. ఏర్పా ట్లను ఆలయ కార్యనిర్వహాణాధికారి కెవి సాగర్ బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి సభ్యులు బుల్లెట్ శ్యాం,సాధన మునస్వామి, పసల సుమతి, ఇఇ నూకారత్నం, పౌరోహితులు అర్ధగిరి, వేదపండితులు హేమంత్‌శర్మ, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుదర్శనం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 'శ్రీవాణి'ట్రస్ట్‌పై రాజకీయ ప్రకంపనలు!

## దాతల నుంచి రాని అనుమానాలు!

### ఆలయాల నిర్మాణం...పునరుద్దరణ లక్ష్యంగా టిటిడి వ్యూహం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనంలో డబ్బున్న వాళ్లకు ప్రత్యేకంగా టిటిడి తీసుకువచ్చిన 'శ్రీవాణి' ట్రస్ట్ బ్రేక్ దర్శనంపై కొందరు రాజకీయనాయకులు చేస్తున్న ఆరోపణలతో దుమారం రేగుతోంది. దేశవిదేశాల్లో డబ్బున్న ధనవంతులైన యాత్రికులు దేవుని దర్శనాలకు దళారుల బారిన పడకుండా ఎంతో పారదర్శకంగా వినూత్నంగా సదుద్దేశ్యంతో ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్‌పై, నిధులు పక్కదారిపట్టిస్తున్నారనే కొందరు రాజకీయనాయకులు ఇటీవల విమర్శలు, ఆరోపణలు ప్రకంపనలు సృష్టిస్తుండటంతోసర్వత్రా చర్చనీయాంశంగామారింది. 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనం పేరుతో టిటిడి 2018వ సంవత్సరంలోనే ఈ ట్రస్ట్‌ను నెలకొల్పినా 2019 నుంచి పూర్తిస్థాయిలో అమలవుతోంది. ఈ దర్శనాల టిక్కెట్ కలిగిన భక్తులను ఆలయంలోపల ఆనందనిలయంలో కులశేఖరపడి వరకు (మూల విరాట్టు వెంకన్న దివ్యమంగళరూపాన్ని మరింత దగ్గరగా వీక్షిస్తున్నారు) అనుమతిస్తున్నారు. శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా దేశ్యవ్యాప్తంగా పురాతన పాడుబడిన ఆలయాలు పునరుద్ధరణ, తెలుగు రాష్ట్రాల్లోనేగాక పాండిచ్చేరి, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలు మత మార్పిడులు జరగకుండా ఆలయాల నిర్మాణం జరుగుతోంది.

శ్రీవాణి ట్రస్ట్ బ్రేక్ దర్శనాలు పొందుతున్న దాతలైన భక్తుల నుంచి ఇప్పటివరకు విమర్శలు, ఆరోపణలు లేని దానిపై రాజకీయంగా ఆరోపణలు చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. ఇటీవల జనసేనాని పవన్ కల్యాణ్ శ్రీవాణి పథకంపై ఆరోపణలు గుప్పించగా, తాజాగా మంగళవారం టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, ఆ పార్టీ నేత బండారు సత్యనారాయణ కూడా చేసిన ఆరోపణలతో టిటిడి అధికారులు కూడా కౌంటర్‌కు సిద్ధమయ్యారు. దేవుని దర్శనాలపై పసలేని ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు ఎవరైనా వారివారి ఆడిటర్లతో నేరుగా తిరుమలకు వచ్చి శ్రీవాణి ట్రస్ట్‌నిర్వహణ తీరును పరిశీలించుకోవచ్చని సవాల్ విసిరారు. డబ్బున్న భక్తులు దళారులను ఆశ్రయించ కూడదనే నేపధ్యంలో పురాతన ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల నిర్మాణానికి ట్రస్ట్‌ను నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన టిటిడి ధర్మకర్తలమండలి సమావేశంలోనూ శ్రీవాణి ట్రస్ట్ ఆరోపణలపై సభ్యులు ఖండించారు.

**పారదర్శకంగా శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ: టిటిడి ఇఒ ధర్మారెడ్డి**
కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని భక్తులు మరింత ప్రశాంతంగా, దళారుల బారిన పడకుండా చూడటానికి 10,500 రూపాయలకు శ్రీవాణిట్రస్ట్‌ను ఏర్పాటుచేశాం. ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు ఎక్కడా అక్రమాలు, నిధులు పక్కదారిపట్టలేదు. ప్రత్యేక బ్యాంకు అకౌంట్ తెరిచి నిధులు అందులో జమచేస్తున్నాం. రెండు రకాల రశీదులు ఇస్తున్నాం.ట్రస్ట్ విరాళాతో 2,445 ఆలయాల నిర్మాణం జరుగుతోంది. శ్రీవాణి ట్రస్ట్ నిధులు నిర్వహణ ఆడిటర్లతో వచ్చి పరిశీలించుకోవచ్చు.గత50ఏళ్ళలో టిటిడి పరిపాలనలో అవినీతికి ఆస్కారం లేదు.

# తిరుమలకొండపై అనధికార వ్యక్తుల తిష్టపై కొరడా!

## ఇళ్లను అద్దెకిచ్చినా క్రిమినల్ కేసుల దిశగా అడుగులు: ఎస్‌పి



**తిరుమల,జూన్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల కొండ పవిత్రతను కాపాడేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం వేస్తున్న అడుగుల్లో అనధికారికంగా, అక్రమంగా నివాసముంటున్న వ్యక్తులపై కొరఢా ఝుళిపించేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు కొండపై ఇలాంటి వ్యక్తులకు ఇళ్ళను అద్దెకిచ్చిన యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. తిరుమలలో అనధికార హాకర్ల వ్యాపార లావాదవీల్లో గొడవలు పడటం, హత్యాయత్నాలకు పాల్పడటం, ఒకరిపై నొకరు ఫిర్యాదులుకు దిగడంతోబాటు కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం వంటివి జరుగుతున్నాయి. అంతేగాక ఇతర రాష్ట్రాల నుంచి బ్రతుకుదెరువుకోసం తిరుమలకు వచ్చి హోటళ్లలో పనిచేసుకోవడం, టిటిడి సివిల్ ఇంజనీరింగ్ కాంట్రాక్టర్‌ల వద్దకూలీలుగా కొత్తకొత్తవాళ్లు రావడం, మద్యం, గంజాయి. మాంసం వంటి నిషేదిత పదార్థాలు తీసుకురావడం వంటివి జరుగుతున్నాయి. ఈ నేపధ్యంలో తిరుమల పవిత్రతను, పుణ్యక్షేత్రం ప్రాశస్త్యం కాపాడేందుకు అక్రమంగా నివాసముంటున్న వారిని ఇక ఉపేక్షించేది లేదని పోలీసువర్గాలు హెచ్చరించాయి.

ఇప్పటికే తిరుమలలో సిఆర్‌ఒ, హెచ్‌విసి కాంప్లెక్స్, పిఎసి 1,2,సముదాయాల వద్ద, ఎస్వీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో, దేవదేవుడు వెంకన్న ఆలయం ముందు హాకర్లు ఫోటోలు తీస్తుండటం, భక్తులను నమ్మించడం వంటివాటిని తీవ్రంగా పరిగణిస్తున్నారు. చాలావరకు అనధికార వ్యక్తులు తిష్టవేశారు. పలు చోట్ల వ్యాపారాల్లో, హోటళ్లలో కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరంతా ఎక్కడి నుంచి వచ్చారో, ఇక్కడ ఏమి చేస్తున్నారనేది అంతుచిక్కని విషయం. ఈ నేపధ్యంలో తిరుమలలో శాంతిభద్రతల పరిరక్షణతో బాటు నేరాల నియంత్రణ, ప్రధానంగా నిషేధిత వస్తువులు తీసుకురాకుండా చూడాలనేది లక్ష్యంగా వ్యూహం రూపొందిస్తున్నారు. మంగళవారం తిరుపతిలో జరిగిన జిల్లా పోలీసుఅధికారుల నెలవారీ నేరసమీక్షలో తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వర్‌రెడ్డి తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, సిఐలు పి.జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌తో ప్రత్యేకంగా ఈ విషయంపై సమీక్షించడం ప్రత్యేకతగా మారింది. తిరుమలలో భక్తుల భద్రత, చిన్నపిల్లల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకునేలా కార్యాచరణ సిద్ధం చేశారు. తిరుమల పుణ్యక్షేత్రం ముసుగులో నేరస్తులు తలదాచుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. విజిబుల్ పోలీసింగ్‌లో ఇలాంటి వారిని గుర్తించాలని ఆదేశించారు. తిరుమలలో చిన్నపిల్లలను, వృద్దులను, మహిళలను కొంతమంది కావాలనే వదలిపెట్టి వెళ్లిపోతున్నారని, ఈ సంఘటనలు చాలా బాధాకరంగా మారాయి.

# లింగమనేని రమేష్‌కు హైకోర్టులో చుక్కెదురు

## ఎసిబి కోర్టు ఆదేశాలపై స్టేకు హైకోర్టు నిరాకరణ

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీలో విపక్షనేత చంద్రబాబు నివాసముంటున్న వ్యాపారవేత్త లింగమనేని రమేష్ ఇంటి జప్తు కేసు వ్యవహారంలో స్టే ఇవ్వడానికి రాష్ట్ర హైకోర్టు నిరాకరించింది. విజయవాడ సమీపంలోని ఉండవల్ల కరకట్టవద్ద ఉన్న ఇళ్లు జప్తు విషయంలో వ్యాపారవేత్త లిరగమనేని రమేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది.ఇల్లు జప్తుకు సంబంధించి ఏసీబీ కోర్టు తమ వాదనలు వినలేదని లింగమనేని దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తమ వాదనలు విన్పించడానికి అవకాశం లేదని తీర్పు ఇచ్చిన కింద కోర్టు తదుపరి చర్యలు తీసుకోకుండా స్టే ఇవ్వాలని లింగమనేని రమేష్ న్యాయవాది హైకోర్టును కోరారు.అయితే అందుకు హైకోర్టు నిరాకరించింది.ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.చంద్రబాబు నివాసముంటున్న ఇళ్ళు లింగమనేనిది.పరస్పర ప్రయోజనాల్లో భాగంగా చంద్రబాబుకు లింగమనేని ఈ ఇంటిని ఇచ్చారని సిఐడి ఆరోపిస్తుంది.ఈ ఇంటికి అద్దెను చెల్లించిస్తున్నట్లు విపక్షనేత హోదాలో చంద్రబాబు ప్రభుత్వం దగ్గర క్లయిం చేస్తున్నారనే అభియోగం ఉంది.ఈ నడుమ ఇంటిని జప్తుచేయడానికి అనుమతిని కోరుతూ సిఐడి విజయవాడ ఎసిబి కోర్టు ఆశ్రయించింది.ఈ ఇటీవలే ఈ కేసులో ఇరువర్గాల వాద ప్రతివాదనలు విన్న ఏసీబీ కోర్టు తీర్పును ఈనెల 28కి రిజర్వు చేసింది.ఇదే సంద ర్భంలో ఈకేసులో లింగమనేని రమేష్‌కి వాదనలు విన్పించే అవకాశంలేదని ఎసిబికోర్టు స్పష్టంచేసింది. ఎసిబి కోర్టు ఆదేశాలను లింగమనేని హైకోర్టులో సవాల చేసారు. ఎసిబి హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వా లని ఆయనకోరారు.అయితే హైకోర్టు నిరాకరించింది.

# మైనర్ బాలికపై అత్యాచార యత్నం

## ఫోక్సో చట్టం కింద కేసు నమోదు

**గోనెగండ్ల,జూన్ 20,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా గోనెగండ్ల, మండలపరిధిలోని గంజహళ్లి గ్రామంలో సోమవారం రాత్రి మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన వ్యక్తి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఎస్ఐ తిమ్మారెడ్డితెలిపారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు అత్యాచారయత్నంకు పాల్పడిన వ్యక్తి తన భార్యతోకలిసి మైనర్‌బాలికపై అత్యాచారానికి పాల్పడాలని పథకంవేశారు. దీంతో సోమవారం రాత్రి అత్యాచార యత్నంకు పాల్పడిన వ్యక్తి భార్య మైనర్ బాలికను బహిర్భూమికి వెలదాం రమ్మని పిలిచింది. దీంతో బాలిక ఆమెతో కలిసి వెళ్లింది. బహిర్భూమి ప్రాంతంలో చెట్ల చాటున ఉన్నవ్యక్తి బాలికపై అత్యాచార యత్నంకు పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరడంతో ఆ వ్యక్తి పారిపోయాడు. భాదితురాలు మైనర్ బాలిక కావడంతో ఆమె ఇచ్చిన ఫిర్యాదు ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# ఎఎన్‌యులో 22,23 తేదీల్లో మెగా జాబ్‌మేళా



సమావేశంలో మాట్లాడుతున్న విసి ప్రొ. రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్19,ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు వర్సిటీ ముస్తాబౌతుంది. ఈ జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. జాబ్‌మేళాకు యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, ఇతర కళాశాలల్లో చదువుకున్న వారు అర్హులని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి కడప వరకు ఎవరైనా ఉద్యోగాలకు అర్హులుంటే ఏఎన్‌యు నిర్వహిస్తున్న జాబ్‌మేళాకు హాజరుకావచ్చునన్నారు. డిగ్రీ, పీజీ, టెక్నికల్, నాన్ టెక్నికల్, కొత్తవారితో పాటు అనుభవం ఉన్నవారు సైతం జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని వీసి తెలిపారు. జాబ్‌మేళాకు ప్రతిష్ఠాత్మక కంపెనీలు, సంస్థలు, ఇండస్ట్రీలు రానున్నాయని పేర్కొన్నారు. జాబ్‌మేళాకు సంబంధించిన ఏర్పాట్లపై అతిధి అధ్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లతో జాబ్‌మేళా కన్వీనర్, హెచ్‌ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ఎంతో విజయవంతం అయ్యిందని అందుకు సహకరించిన ప్రతీ అధ్యాపకునికి అభినందనలు తెలిపారు. రానున్న రెండురోజుల్లో యూనివర్సిటీ నిర్వహించే మెగాజాబ్‌మేళాకు కూడా విజయవంతం చేయాలన్నారు. అందుకు ప్రతీ ఒక్క అధ్యాపకుడు తనకు అప్పగించిన విధులను నిర్వహించాలని ఆదేశించారు.

నిరుద్యోగులు వర్సిటీ నిర్వహించే జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. బట్టు నాగరాజు మాట్లాడుతూ వర్సిటీ నిర్వహించే మెగాజాబ్ మేళాకు మద్రాస్‌కు చెందిన సిటిజన్ ఫర్ చేంజ్ అనే ఇంటర్నేషనల్ సంస్థ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాకు ఐటి, ఐటిఇఎస్. బిపిఓ, కేపి.ఓ, ఆటోమైబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, మొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రా నిక్స్, ఎలక్ట్రికల్స్. రిటైల్, ఇండస్ట్రీస్, బ్యాంకింగ్, ఎన్‌బిఎఫ్‌సి, టెలికామ్, ఇన్సూరెన్స్, మెడికల్, ఫార్మా వంటి దాదాపు 100కు పైగా కంపెనీలు వస్తున్నా యన్నారు. ఈ మేళాకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, ఇంజనీర్ కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

# భద్రతా ప్రమాణాలు తప్పక పాటించాలి

## గుంతకల్లులో నిర్వహించిన రైల్వే భద్రతా సదస్సులో జిఎం జైన్



రైల్వే భద్రతా సదస్సులో సిబ్బందితో మాట్లాడుతున్న జిఎం జైన్

**గుంతకల్లు రైల్వే, జూన్ 20 ప్రభాతవార్త:** .రైళ్ల రాకపోకల కార్యకలాపాలు, నిర్వహణ అంశాలపై ఆయా విభాగాలలో పనిచేసే సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఏకాగ్రతతో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ విధులు నిర్వర్తించాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ ఉద్ఘాటించారు. గుంతకల్లు రైల్వే డివిజన్ మంగళవారం స్థానిక రైల్వే క్లబ్‌లో ఏర్పాటు చేసిన భద్రతా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైల్వేలో భద్రతా విభాగాలైన ఇంజినీరింగ్, ఆపరేటింగ్, విద్యుత్ ట్రాక్షన్, మెకానికల్, సిగ్నల్, టెలికాం, కమర్షియల్ విభాగాలకు సంబంధించిన అధికారులు, సీనియర్ సబార్డినేట్లు, సిబ్బందితో కలిసి మాట్లాడుతూ.. వారి అభిప్రాయాలను ఆసక్తిగా విన్నారు. ప్రస్తుత స్పీడ్ యుగంలో రైళ్ల వేగం పెరిగిందని అందు కనుగుణంగా రైళ్లను నడిపేందుకు రైలు మార్గాలు, వంతెనలు పటిష్ట పర్చడంతోపాటు నిత్యం పర్యవేక్షిస్తుండాలని సూచించారు. పలు ప్రాంతాల్లో ఎనిమో మీటర్లను ఏర్పాటు చేసి ప్రతి గంటకు ఒకసారి గాలి వేగాన్ని పరిశీలించి, 50 కిలోమీటర్ల కంటే అధికంగా ఉంటుందనే విషయాన్ని గుర్తించామని పేర్కొంటూ ఈ సమయంలో రైళ్లను రైళ్లను నియంత్రించడం లేదా ఈ సమయంలో రైళ్లను ఆపివేయడం జరుగుతుందన్నారు. మరీ ముఖ్యంగా రైల్వే లోకో పైలెట్‌లు, సహాయ లోకో పైలెట్‌లు, ట్రైన్ మేనేజర్లు అప్రమత్తంగా ఉంటూ సమన్వయంతో పనిచేయాలన్నారు. రైల్వే భద్రతా విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదన్నారు. అనంతరం డివిజనల్ కంట్రోల్ కార్యాలయాన్ని సందర్శించి కంట్రోలర్ల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. భోజనం విరామం అనంతరం న్యూ మీటింగ్ హాలులో డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల ఉన్నతాధికారులతో సమావేశమై ఆయా విభాగాల పనితీరును సమీక్షించారు.

ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న పలువురు సిబ్బంది చేసిన సలహా, సూచనలను పరిగణలోకి తీసుకుని సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డి, అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, రైల్వే భద్రతా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, అక్కిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శ్రావణ్ కుమార్, పుష్పరాజ్, మంగాచార్యులు, శివప్రసాద్, ప్రశాంత్‌కుమార్, వివిధ విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నాలమ్మకు పొంగళ్లు, పానగల్ గంగమ్మకు సారె

## కన్నుల పండువగా జాతర సంబరాలు



**శ్రీకాళహస్తి,జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నగరాన్ని పూర్వం పాలించిన రాజుల కాలంలో పట్టణాన్ని రెండుగా విభజించారు. ఇందులో పడమర వైపు ఉన్న ప్రాంతాన్ని పానగల్ అని నామకరణం చేసారు. ఇక్కడే వారు నివాసమున్నారు.ఈ ప్రాంతంలో జాతర సంబరాలు ప్రత్యేకంగా నిర్వహిస్తారు.వేసవి కాలంలో నిర్వహించే జాతరకు చుట్టుపక్కల పది గ్రామాల నుంచి జనం రావటం ఆనవాయితి. పానగల్‌లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. మంగళవారం ఉదయం నుంచి పొన్నాలమ్మకు పొంగళ్లను చుట్టుపక్కల ఏడు గ్రామాలకు చెందిన మహిళలు చెల్లించుకున్నారు. అమ్మవారికి విశేష అలంకారాలు జరిపారు. దాంతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి.ఆదివారం రాత్రి చాటింపుతో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలో అంతర్భాగమైన పానగల్‌లో జాతరకు ఎంతో ప్రాధానత్య ఉంది. మంగళవారం ఉదయం విశేష సంఖ్యలో పొన్నాలమ్మ ఆలయంనందు పొంగళ్లపెట్టారు. మొక్కులు తీర్చుకున్నారు.

**తూర్పు మండలాల్లో ఆధ్యాత్మిక చింతన:**
తూర్పు మండలాల్లో వేసవి సందర్భంగా గ్రామాల్లో జాతర, పొంగళ్లు, పాండురంగ స్వామి తిరునాళ్లు సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తి పట్టణంలోని ఏడుగంగమ్మల జాతర మాత్రం మంచుకాలం వస్తుంది. మిగిలిన గ్రామాల్లో జాతర్లు పొంగళ్ల నిర్వహించటం ఆనవాయితి.ఈ నేపధ్యంలో మంగళవారం రాత్రి నుంచి పలు గ్రామాల్లో జాతర సంబరాలు చోటు చేసుకున్నాయి. శ్రీకాళహస్తిలోని పానగల్ జాతరకు ఎంతో ప్రాశస్త్యం ఉంది. పానగల్‌లో వెలసిన పొన్నాలమ్మ గ్రామ దేవతకు చుట్టుపక్కల ఏడుగ్రామాల నుంచి మహిళా భక్తులువచ్చి మొక్కులు చెల్లించుకోవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళవారం పొన్నాలమ్మ ఆలయంలో మహిళల సందడి చోటు చేసుకుంది. మంగళవారం రాత్రినుంచి పానగల్‌లో జాతర సంబరాలు చోటుచేసుకున్నాయి. వేలాది మంది మహిళలు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వచ్చి పొన్నాలమ్మకు పొంగళ్లు పెట్టారు. కోళ్లను బలి ఇచ్చారు.శ్రీకాళహస్తి పట్టణంలోని బంధువుల్ని స్నేహితుల్ని విందు, వినోదాలకు ఆహ్వానించారు. యువకులు పానగల్ జాతరను ఘనంగా నిర్వహించుటకు తీర్మానించి చేపట్టారు. గ్రామంలో విద్యుత్‌దీపాల కాంతులతో కళ కళ లాడుతుంది. నేడు సమాజం సుభిక్షంగాఉండాలని పుణ్యక్షేత్రంలో శాంతి భద్రతలు సుభిక్షంగా ఉండాలని నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడుపుటకు శాసన సభ్యునికి అమ్మవారు ఆశీర్వదించాలని ప్రార్తిస్తూ జాతరలో అమ్మవారిని మొక్కుకుంటున్నారు వర్షాలు బాగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుకుంటూ జాతర్లు పొంగళ్లు నిర్వహించారు. బుధవారం గ్రామంలో అమ్మవారిని ప్రతిష్ఠించి పూజలు నిర్వహిస్తారు. ఇందుకు ఏర్పాట్లు చేపట్టారు. పానగల్ జాతరలో ప్రధానంగా ఉభయదారులుభారీ ఎత్తున నిర్వహించటం ఆనవాయితి. కాగా పలుగ్రామాల్లో 'పాండురంగ స్వామి తిరునాళ్లు' అగ్నిగుండం కార్యక్రమాలకు సమాయత్తమౌతున్నారు. దాంతో గ్రామాల్లో సంబరాలు చోటు చేసుకున్నాయి. గ్రామాల్లో దేవాలయాల వద్ద పొంగళ్లు నిర్వహించటం జరుగుతుంది.

**పొన్నాలమ్మకు విశేష అలంకారాలు:**
శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్ వద్ద గల పొన్నాలమ్మను పెద్దక్కయ్యఅని పిలుస్తారు. పానగల్ జాతర సందర్భంగా ఉదయం నుంచి ఆలయం వద్ద భక్తుల సందడి చోటు చేసుకుంది. ఆలయంలో వెలసి అమ్మవారి మూల విరాట్టుకు విశేష అభిషేకాలతో పాటు అలంకారాలు నిర్వహించారు. రక రకాల పరిమళాలు కల్గిన పువ్వులతో అలంకరించారు.

అమ్మవారికి రాజరాజేశ్వరి దేవి అలంకారం నిర్వహించారు. ఆలయ ఆవరణలో చుట్టుపక్కల గ్రామాలతో పాటు పానగల్ శ్రీరామ నగర్ కాలనీ వాసులు పొంగళ్లు పెట్టడం కనబ డింది. కొందరు పాలపొంగళ్లు పెట్టారు. అమ్మవా రికి కొత్త చీరల్ని సమర్పించారు. ఓ వైపు ఎండ దడపుట్టిస్తున్నా ఖాతరు చేయక పొంగళ్లు పెట్టారు. ఇక్కడ ఓ దాతలు ముందుకు వచ్చి వచ్చిన భక్తులకు మినరల్ వాటర్ బాటిల్స్‌ను అందించారు. భక్తులకు అంబలి అనే పిండి పదార్థాన్ని అందించారు. ఈ కార్యక్రమాల్లోఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ పుదూరులక్ష్మణరెడ్డి ,పర్యవేక్షించారు. పూజారి జగదీష్ విశేష అలంకారాలు జరిపారు.

# 'జై తెలుగు' పేరిట కొత్త పార్టీ: జొన్నవిత్తుల



**విజయవాడ,జూన్20,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు భాష పరిరక్షణ కోసం 'జై తెలుగు' పేరిట రాజకీయ పార్టీ ఏర్పాటవుతుంది. ప్రముఖ భాషావేత్త, చలనచిత్ర,సామాజిక గేయాల రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు ఈ పార్టీని వ్యవస్థాపిస్తున్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జొన్నవిత్తుల ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించారు.ఆగస్టు 15వ తేదిన పార్టీ విధి.విధానాలను వెల్లడిస్తామన్నారు. తెలుగు భాషా ఉనికి ప్రమాదం తీసుకుని వచ్చే దిశలో వర్తమాన, సామాజిక రాజకీయ పరిస్దితులున్నాయన్నారు. తెలుగు బాషాభ్యున్నతికి శక్తివంచన లేకుండా తాము కృషి చేస్తున్నామన్నారు. మాతృభాషలో పట్టు ఉంటేనే ఎవ్వరైనా ఏ భాషనైనా అవగాహన చేసుకోగలరన్నారు. ఎక్కడైనా రాణించగలరన్నారు. అయితే మాతృభాషకు ముప్పును తీసుకుని వచ్చే దిశలో ప్రస్తుత సామాజిక,రాజకీయ వ్యవస్థల వ్యవహరిస్తున్నారన్నారు. తెలుగుభాషకు పూర్వవైభవం తీసుకుని రావాల్సి ఉందన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పరిశ్రమించాలన్నారు.

భాషకు పునర్ వైభవం తీసుకు రావాలన్నదే తమ సంకల్పమన్నారు. తెలుగు భాష, పరిరక్షణ అజెండాతో రానున్న ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. తెలుగు వెలుగు పార్టీకి అనేక మంది భాషాభి మానుల మద్దతు ఉందన్నారు. వారందరిని కలుపుకుని ముందుకు సాగుతామన్నారు. ఈ పార్టీ కోసం అయిదు రంగులతో జెండాను జొన్నవిత్తుల రూపొందించారు. భాషాభ్యున్నతో పాటు వ్యవసాయం, శ్రామిక రంగం, విద్యా రంగం, స్వచ్ఛ ప్రగతి వంటి భావాలను ప్రతి దీప్తించే దిశలో జెండాను రూపొందించామన్నారు. పార్టీ గుర్తుగా రథాన్ని ఏర్పాటు చేసామన్నారు.ఇది తెలుగు సాంస్కృతిక ప్రగతి రథం అన్నారు.

వార్త

ఖర్చు పెట్టాక బాధపడే బదులు, ఖర్చు పెట్టడానికి ముందు పడేబాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# ప్రజారోగ్యాన్ని పీలుస్తున్నదెవరు?

జనారోగ్యమే జాతి మహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు కూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గూర్చి రాజ్యాంగంలో పొందుపరిచారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా నేటికీ అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కేంద్ర,రాష్ట్ర పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్నివ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాముగా తెచ్చుకొని సమాజంపైకి వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించు కున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూవీరు అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షల సంఖ్యలో ప్రాణాలు వదులుతున్నారు. మొన్న కరోనా రక్కసి సృష్టించిన బీభత్సం నుంచి మానవజాతి ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఈ వ్యాధిసోకినవారు బయటపడినా ఇంకా దాని ప్రభావం వదిలిపెట్టడం లేదు. గుండెజబ్బులు, లివర్, కిడ్నీ లాంటి అవయవాలపై దాని ప్రభావం చూపడంతో ఇప్పటికీ బయటపడలేకపోతున్నారు. అయితే రోగనిరోధక శక్తి ఉన్నవారు కొంతమేరకు తట్టుకోగలుగుతున్నారని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. మధుమేహం, గుండెపోటు, రక్తపోటు, వ్యాధులున్నవారు తట్టుకోలేకపోయారు. ఇప్పుడిక వర్షాకాలం ఆరంభం కాబోతున్నది. దీంతో దోమలద్వారా వచ్చే సీజనల్ వ్యాధులు విజృంభించబోతున్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. భారత్‌లో కొవిడ్ తర్వాత అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో డెంగ్యూ ఒకటని చెప్పొచ్చు. ప్రధానంగా నైరుతి ఈశాన్య రుతుపవనాలతోపాటు ఈ డెంగ్యూ వ్యాధి కూడా విస్తరించడం సర్వసాధారణమైపోయింది. పగటిపూట మాత్రమే కుట్టే ఎయిడిస్ ఈజిప్ట్లయి అనే దోమకారణంగా డెంగ్యూ వ్యాపిస్తుంది. ఈ వ్యాధి వచ్చిన తర్వాత కోలుకోవడం కొంత క్లిష్టతరంగానే మారుతున్నది. ప్రపంచవ్యాప్తంగా యేటా పది, ఇరవై కోట్ల మంది వరకు ఈవ్యాధిబారిన పడుతున్నట్లు ప్రభుత్వ అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం గుర్తించిన ప్రమాదకర వ్యాధుల్లో ఒకటిగా డెంగ్యూని ప్రపంచ ఆరోగ్యసంస్థ 2019లోనే గుర్తించింది. 2022లో దేశం మొత్తం మీద నమోదైన డెంగ్యూ కేసుల్లో 60 శాతం తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి. డెంగ్యూను నియంత్రించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలం కావడం లేదు. ఈ వ్యాధి విస్తరించకుండా నిరోధించేందుకు టీకా కనుగొనే ప్రయత్నాలు ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇకస్వైన్‌ఫ్లూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే శరీరంలో ఇమ్యూనిటీని పెంచు కోవడంతోపాటు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని డాక్టర్లు చెబుతున్నారు. ఒక్క అల్లోపతి డాక్టర్లేకాదు ఆయుర్వేదిక్, హోమియో అన్ని విభాగాల డాక్టర్లు, వైద్యరంగ నిపుణులందరూ శరీరంలోని ఇమ్యూనిటీని పెంచుకోవాలని సూచనలు ఇస్తున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుంచో చెప్తున్నారు. అయితే ప్రజలు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తిని ఎందుకు పెంచుకోలేక పోతున్నారు. రోగనిరోధకశక్తి ఒక్క రోజులోనో, ఒక వారంలోనో నెలరోజుల్లోనో పెరిగేది కాదు. బాల్యం నుండి సమతుల్యమైన మంచి పోషకవిలువలు కలిగిన ఆహారాన్ని అందివ్వాలి. ఏ మేరకు అందిస్తున్నామో చెప్పాల్సిన పనిలేదు. పౌష్టికాహార లోపంతో కోట్లాది మంది ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్థాకలితో అలమటిస్తున్న వారే కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుండి వస్తుంది? మరోకపక్క ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ధూమపానం, మద్యపానం వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరుకున్నది. ధూమపానం చేసేవారికే కాదు వారి చుట్టుపక్కల ఉన్నవారికి కూడా వ్యాధులను వ్యాపింపచేయగలిగే శక్తి దానికి ఉంది. సిగరెట్‌పొగలో 4,800 ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. ధూమపానాన్ని నియంత్రించేందుకు పాలకులు తీసుకున్న చర్యలు ఆశించిన లక్ష్యాన్ని చేరుకో లేకపోతున్నాయి. ప్రధానంగా ధూమపానం నిషేధం వల్ల జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపకుండా చట్టాలు చేయడంతో అవి నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఇక మద్యపానం కూడా ప్రజా రోగ్యాన్ని కాటువేస్తున్నది. ఇక కల్తీ గురించి ప్రత్యేకంగా చర్చించాల్సిన పనిలేదు. ఇలాంటివి ఎన్నో ప్రజల అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. రోగనిరోధకశక్తి తగ్గిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో రోగనిరోధక శక్తి ఎలా పెరుగుతుందో, ఎలా పెంచుకోవాలో పాలకులే ఆలోచించాలి.

చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయలి

గొప్ప మేధ నలుగురు నడిచిన దారిలో నడవదు. అది ఇంతవరకూ ఆవిష్కరించని మార్గాలను అన్వేషిస్తుంది.



లింకన్

## ప్రజావాక్కు

### వ్యవస్థల వైఫల్యం!

**రాష్ట్రంలో** యువకుల్లో రోజురోజుకు హింసా ప్రవృత్తి పెరిగిపోవడం ప్రతిఒక్కరినీ ఆందోళనకు గురిచేస్తున్నది. సమస్య మూలాల్లోకి వెళితేచట్టాలు, పోలీసువ్యవస్థ తమను ఏమీ చేయలేవన్న ధీమా పెరిగిపోయింది. ఆపైన రాజకీయ అండదండలతో మరింత బరితెగిస్తున్నారు. గతనాలుగు సంవత్సరాలుగా హత్యలు, అత్యాచారాలు, ఇంకా అనేక చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారికి శిక్షలు పడిన దాఖలాలు లేవు. పాలకులు చట్టసభల్లో ఊకదంపుడు, బడాయికబుర్లు చెప్పడం, అందుకు విరుద్ధంగా పోలీసు వ్యవస్థను దుర్వినియోగ పరిచి కేసులను నీరుగార్చే ప్రక్రియ యధేచ్ఛగా కొనసాగుతున్నది. విధి నిర్వహణలో భాగంగా హంతకులను పట్టుకోవడానికి వచ్చిన కేంద్ర సిబిఐ అధికారుల మీదే ఎదురు కేసులు పెట్టిస్తున్నారంటే రాజకీయ అధికార దుర్వినియోగం ఏ స్థితికి వెళ్లిందో ప్రతి ఒక్కరికి అర్థం అవుతున్నది. ఇంకాగొంగట్లో తింటూ వెంట్రుకలు ఏరుకోవడం ఎందుకు? ప్రజాక్షేత్రంలో పాలకులే ముద్దాయిలు?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బాధ్యులను కఠినంగా శిక్షించాలి

**రాష్ట్రంలో** పలు చోట్ల భారీగా దొంగ ఓట్లు నమోదు అయినట్లు పత్రికల్లో నిత్యం వార్తలు వస్తున్నాయి. అది కూడా ఒకే ఇంటి నంబరుతో, ఒకే తండ్రి పేరుతో వందల సంఖ్యలో నమోదు అయినాయంటే అది ఉద్దేశ్యపూర్వకంగా చేసిన దుశ్చర్య అని స్పష్టంగా తెలుస్తుంది. ఓటర్లజాబితా అనేది ప్రజాస్వామ్య ప్రక్రియలో కీలకమైనది. ఇలాంటి తప్పుడు జాబితాలతో ఎన్నికైన ప్రతినిధులు మరిన్ని దుర్మార్గాలకు పాల్పడుతున్నారు. ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుంది. ఈ విధంగా దొంగ ఓట్ల నమోదుచేయడంలో బాధ్యులెవరోగుర్తించి శిక్షించాల్సిన బాధ్యత ఎన్నికలసంఘంపై ఉంది. ఎప్పుడో పరిశీలించి తొలగిస్తామని చెప్పడం బాధ్యతారాహిత్యం అవుతుంది. తప్పుచేసిన వారికి తగిన శిక్షపడకపోతే అవే తప్పులు పునరావృతం అవుతాయి.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### అధిక ఫీజులపై ఉక్కుపాదం మోపాలి

**పాఠశాలలు** పునఃప్రారంభం అయ్యాయోలేదో రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ మొదలైంది. ప్రభుత్వం ప్రైవేట్ స్కూళ్లకు సంబంధించి మూడురకాల ఫీజులను నిర్ణయించింది. అంతకుమించి అదనంగా వసూలు చేసినట్లు తెలిస్తే ఆ స్కూల్ అనుమతులను రద్దుచేస్తామని హెచ్చరించింది. అయినా ప్రైవేట్ స్కూళ్లు ఫీజులు పెంచేశాయి. ముఖ్యమంత్రి ఆదేశించినా విద్యాశాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### యోగాతో లాభమే

**జూన్** 21న ప్రపంచ యోగాదినోత్సవం అన్ని దేశాల్లో జరుపుకోవడం యోగా పుట్టినభారత దేశానికి గర్వకారణం. ఈ యేడు భారత ప్రధాని మోడీ అమెరికాలో ఐక్యరాజ్యసమితి ఆవరణలో యోగాకార్యక్రమాలు నిర్వహించబోవడం మరింత హర్షణీయం. ఆరోగ్యానికి బాటలువేసే సహజమార్గమైన యోగాని జనబాహుళ్యంలోకిప్రాచుర్యంలోకితీసుకురావడం, అవగాహన కలిగించి ఆచరణ మార్గంపట్టించడం దేహానికి, దేశానికి లాభదాయకమే. ఈ మధ్యనే ఐసిఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన ఒక పరిశోధన ప్రకారం దేశంలో చక్కెరవ్యాధి, రక్తపోటు, స్థూలకాయం జీవన శైలివ్యాధులు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. రానున్న ఐదేళ్లలో 13 కోట్ల మంది కొత్తగా చక్కెర వ్యాధి బారిన పడే అవకాశాలు ఎక్కువగాఉన్నాయి. ఇప్పటికే దేశం ఈ వ్యాధికి ప్రపంచ రాజధానిగా తయారైంది. కాబట్టి వెంటనే మేలుకుంటే ప్రమాద తీవ్రతను తగ్గించొచ్చు. స్కూల్ దశ నుండే మంచి జీవన శైలి అలవడితే దేహానికి, దేశానికి లాభం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగ రంగాల పట్ల దృష్టి సారించాలి

**తెలంగాణ** రాష్ట్రదశాబ్ది వేడుకలో భాగంగా జూన్ 20న విద్యాదినోత్సవాన్ని జరిపింది. గత 9 సంవత్సరాలుగా విద్యావ్యవస్థ గాడి తప్పింది. గురుకుల పేరుతో హంగామా చేస్తున్న ప్రభుత్వం ప్రభుత్వబడుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోలేదు. గత సంవత్సరం నుండి మన ఊరు, మన బడి పేరుతో కొంతమార్పు చేస్తున్నట్టు ప్రచారాలు చేస్తున్నారు. విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు, బట్టలు ఇవ్వలేదు. విద్యార్థులకు సరిపడా టీచర్లను నియమించలేదు. ఉన్న విద్య వలంటీర్లను తొలగించారు. క్రమంతప్పకుండా టెట్ డీఎస్సీ నోటిఫికేషన్లు జారీచేయాలని నిబంధనలు ఉన్నగత 9 సంవత్సరాలుగా ఈ నోటిఫికేషన్స్ పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. ప్రభుత్వంఇప్పటికైనావిద్య, ఉద్యోగరంగాలపట్లదృష్టి సారించాలి.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, హైదరాబాద్

### పెరుగుతున్న నేరాలు

**నేరాలు,** హత్యలురోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమ కుటుంబానికి అన్యాయంచేశారనే కారణం వల్ల, ప్రేమవ్యవహారాలవల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. తమను పోలీసులు పట్టుకోరనే భావనతో హత్యలు చేస్తూ ఉండవచ్చు. కానీ సెల్‌ఫోన్ లొకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి హత్య అనే ఆలోచన రాకుండా బతకడం మంచిది.

-ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఏరువాక సాగేదెలా! సాగునీరు పారేదెలా?

**ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలం లో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు.**



డా.సంగని మల్లేశ్వర్

దేశవ్యాప్తంగా ఎండ తీవ్రత కొనసాగుతూనే ఉంది. వడగాల్పులు వీస్తున్నాయి. తెలంగాణలో చుక్కవర్షం లేక రైతులు అల్లాడిపోతున్నారు. రోహిణికార్తెలో పడుతాయనుకున్న వర్షాలు మృగశిరకార్తె ముగిసినా చినుకు జాడలేదు. వర్షం చుక్క కోసం జనం ఆకాశంవైపు ఆశగా చూస్తున్నారు. జూన్‌లో జోరుగా పడాల్సిన వానలు నెలాఖరొచ్చినా కరుణించడం లేదు. రుతుపవనాలు వచ్చాయని ఆశపడుతున్న అన్నదాతలకు అన్నమో రామచంద్రా అనేంత పని చేస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభంలో అక్కడక్కడా కురిసిన వర్షాలు ఆ తరువాత జాడలేకుండా పోయాయి. వేడి గాలులతో ఎండలు తీవ్రంగా కొడుతున్నాయి. కొంత మెత్తబడే వరకు రైతులు కొన్ని చోట్ల బాయిలకాడా నార్లుపోసుకున్నారు. పత్తి విత్తనం నాటినారు. మొలకెత్తక, ముఖం చాటేస్తున్న మేఘం రైతులను నిలువునా కుంగదీస్తోంది. అనేక ప్రాంతాల్లో వేసవి వాతావరణం సాయంత్రం ఏడుగంటలు అయినా పొద్దుకుక్కడం లేదు. సాధారణంగా నైరుతి సీజన్‌లో ఖరీఫ్ పనుల ప్రారంభానికిజూన్‌లో కురిసే వర్షాలు ఎంతో కీలకం. అటువంటిది ఆరుద్రకార్తె వచ్చే వరకు కూడా దేశవ్యాప్తంగా 159 మి.మీ వర్షపాతానికి కేవలం 104.3 మి.మీ. (34మిమీ లోటు) మాత్రమే నమోదైంది. సాధారణం కంటే దక్షిణాదిన 30.మి.మీ మధ్యభారతంలో 36.మి.మీ వాయవ్య భారతంలో 34 మి.మీ తూర్పు ఈశాన్య భారతంలో 35.మి.మీ తక్కువ వర్షం కురిసింది. దేశంలో ఒక్క తూర్పు రాజస్థాన్, జమ్మూకాశ్మీర్‌లో మాత్రమే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. విదర్భలో 74 శాతం, తూర్పు మధ్యప్రదేశ్‌లో 66, జార్ఖండ్‌లో 60, ఢిల్లీ,పశ్చిమ యూపీలో 62 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతన్నలను కాపాడుకోవాలనే ఉద్దేశ్యంతో ముందస్తు పంటలకు సిద్ధం కావాలన్న తెలంగాణ ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు సిద్ధం చేసినా ఫలితం లేకుండాపోయింది. ఖరీఫ్‌కు జూన్‌లో వర్షాలే కీలకం. తెలంగాణలో కొన్ని చోట్ల అసలు వర్షమే లేకపోవడంతో వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టక గందరగోళంలో పడ్డారు. దేశవ్యాప్తంగా తీవ్ర వర్షాభావం కొనసాగింది. రుతుపవనాలొచ్చినా కనుకరించని మేఘాల వల్ల దిగులుగా చినుకు జాడకోసం రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి. ఈ యేడాది రుతుపవనాలు సాధారణం కంటే వారం ఆలస్యంగా జూన్‌లో కేరళను తాకాయి. ఆ తర్వాత అరేబియా సముద్రంలో ఏర్పడిన తుఫాను రుతుపవనాల విస్తరణకు అడ్డంకిగా మారడంతోపాటు అటు అరేబియా సముద్రం, ఇటు భూ ఉపరితలంపై తేమను దొంగిలించింది. ఆ తరువాత రుతుపవనాలు పుంజుకున్నా ఆశించిన వర్షాన్ని ఇవ్వలేదు. దక్షిణాది మొత్తానికి రుతుపవనాలు విస్తరించాయని చెప్పడమే తప్ప చినుకు కురిసిన దాఖలాలు మచ్చుకు కూడా కనిపించలేదు. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీని రుతుపవనాలు తాకాల్సి ఉండగా జాప్యం అవుతుంది. శాస్త్రవేత్తలకైతే అంతుపట్టడం లేదు. మరో నాలుగైదు రోజులు పడుతుందని జ్యోతిష్యం చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో దుర్భిక్షంగామారింది. రెండు రాష్ట్రాల్లో చూసుకుంటే తెలంగాణలో ఈ సీజన్‌లో నిన్నటి



వరకు ఏపిలో సాధారణం కంటే 31 శాతం, తెలంగాణలో 37 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఎండల కారణంగా వ్యవసాయంతోపాటు నడుస్తున్న ఏసిలకు, ఫ్యాన్‌లకు కరెంట్ బిల్లులు కట్టలేక జనం గగ్గోలు పెడుతున్నారు. బిపరిజోయ్ తుఫానులు ప్రతిబంధకాలుగా మారాయి. మండుతున్న ఎండలను చూసి కాలు బయట పెట్టలేని పరిస్థితి. జాడలేని రుతుపవనాలతో తెలంగాణలోని కోల్‌బెల్ట్ ఏరియా నిప్పుల కొలిమిలా మండుతోంది. జూన్ చివరివారంలో దడపుట్టిస్తున్న ఎండలు, వడగాల్పులు మరో మూడు రోజులు కొనసాగనున్నాయి. వర్షం ఎప్పుడు పడుతుందా అని ఆకాశం వైపు చూస్తున్నారు. కదలని నైరుతి, 'తొలకరి పలకరింపు' మరింత ఆలస్యం అవుతుందనే భావంతో రైతన్నలు డీలా పడిపోయారు. సాధారణంగా ప్రతి యేడాది తొలకరి చినుకులు కురిసినవెంటనే రైతన్నలు తమ పొలాల్లో విత్తనాలను వేసుకొని పంటల సాగులో నిమగ్నమయ్యేవారు. ఈ యేడాదికూడా తొలకరి వర్షాలు వస్తాయని వేసవిలో రైతులు పొలాలను దుక్కులు దున్ని, గతంలో వేసిన పంట వ్యర్థాలను తీసివేశారు. పొలాలను సేద్యాలు చేసుకొని సాగుకు సిద్ధం చేసి తొలకరి వర్షాల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. పలు గ్రామాల్లో రైతులు ఖరీఫ్ సాగు కోసం వేసవిలోనే పొలాలను సిద్ధం చేసుకుని తొలకరి చినుకులు కురిసిన వెంటనే పలు రకాల విత్తనాలు వేసే విధంగా గత మే నెలలో కురిసిన వర్షాల కారణం గా రైతన్నలు తమ పొలాలను సిద్ధం చేసి తొలకరి చినుకులు పడిన వెంటనే విత్తనాలు వేయాలన్న సంకల్పంతో ఇప్పటికే విత్తనాలను కూడా అప్పులు చేసి తెచ్చి పెట్టుకున్నారు. అయితే ఆదిలోనే వర్షాలు లేక రైతన్నకు కష్టాలు మొదలయ్యాయి. గత సంవత్సరం ఈ సమయం కల్లా మండలంలో రైతులు విత్తనాలు వేయడంతోపాటు మొలకలు కూడా వచ్చి వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతూ ఉన్నారు. ఈ యేడాది మాత్రం ప్రతిరోజు సాయంత్రం సమయంలో మేఘాలు ఊరిస్తూ, వీస్తున్న గాలులకు రైతన్నలు వర్షాలు పడుతాయన్న ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎంతకు వాతావరణంలో మార్పులు అగుపడకపోయే సరికి నిరాశ చెందుతున్నారు. ఈ యేడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే రైతులకు కష్టాలు మొదలయ్యాయి. తొలకరి వర్షం పడిన వెంటనే విత్తనాలు వేసుకోవచ్చని ఎదురుచూస్తున్న రైతులకు ఆదిలోనే హంసపాదు ఎదురవుతోంది. వర్షాలు ఆలస్యంగా పడితే పంటలు చేతికొచ్చే సమయంలో వర్షాలు లేకపోతే సరైన దిగుబడి రాక రైతన్నలు నట్టేట మునిగే ప్రమాదం ఉంది. ఏదేమైనప్పటికీప్రకృతి రైతులపై కన్నెర్ర చేయడంతో ఆందోళన పరిస్థితి నెలకొంది. జూన్ నెల చివరికి వచ్చినా నేటికీ పగలంతా ఎండకాలంలా విపరీతమైన ఎండలు, వడగాల్పులు వీస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో చిన్న, సన్నకారు రైతులు పొలాలకు ముందుగానే కౌలు చెల్లించారు. సకాలంలో వర్షాలు రాకపోతే సరైన పంటలు రాక పెట్టుబడుల కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలోనని కౌలు రైతులు చర్చించుకుంటున్నారు. తొలకరి పలకరింపు లేక రాష్ట్రంలో కొనసాగుతున్న గ్రీష్మతాపం తొలకరి కోసం రైతుల ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. గతనెలలో కురిసిన వర్షాలతో తొలకరి సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులు వర్షం కోసం ఆకాశం వైపు చూస్తున్నారు. కొన్ని చోట్ల విత్తనం, మరికొన్ని చోట్ల దుక్కులు దున్ని ఎదురు చూస్తున్నారు. ఈనెల చివరి వారంలో రుతుపవనాల గమనంపై స్పష్టత రానుంది. గతంలో ఈదురు గాలులు, అకాల వర్షాలు, వడగండ్ల జడివానలతో నష్టపోయిన రైతన్నలను ముందుగా ప్రిపేర్ చేస్తే రోహిణికార్తె, మృగశిర కార్తెలో ఫలితం లేకుండాపోయింది. 30 రోజులు గడిచినా తొలకరి జల్లుల జాడ కనిపించడం లేదు. మృగశిరకార్తెలో కూడా ఎండలు మండే పరిస్థితి ఈ సంవత్సరం కనిపిస్తుంది. పూర్వం కప్పలకి పెళ్లి చేసి ఊరంతా ఊరేగింపుగా ఊరేగిస్తే వర్షాలు కురిసేవనీ, ఎపి కొత్తపేట మండలంలో కప్పలకు పెళ్లి చేసినట్లు చెప్తున్నారు. భానుడు శాంతించాలి. నైరుతి రుతుపవనాలు త్వరగా రావాలని పూజలు నిర్వహిస్తున్నారు. ●

# చైనాకు రష్యా, ఉత్తరకొరియా తోడ్పాటు

కనుమ ఎల్లారెడ్డి

ఏనాడూ చైనాకు రష్యాసహకారం ఇవ్వలేదు. ఉత్తర కొరియా అడపాదడపా మద్దతు ఇచ్చినా రష్యా దూరంగా ఉండేది. అయితే మారుతున్న పరిణామాల దృష్ట్యా చైనాకు రష్యాదగ్గర అవుతున్నట్లు కనపడుతోంది. ఇటీవల చైనా అధ్యక్షుడికి డెబ్బై ఏళ్ల నిండిన సందర్భంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రత్యేకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు అందించారు. అయితే ఇది గతంలో లేదు. ఉక్రెయిన్‌తో యుద్ధం వచ్చినప్పటి నుంచి రష్యాను కొన్ని దేశాలు పక్కన పెట్టాయి. అది తెలిసే రష్యా అధ్యక్షుడు జిన్‌పింగ్‌కు దగ్గర కావాలని, చైనా, రష్యా నుంచి భాగస్వామ్యదేశాలుగా ఉండాలని ఒకరికొకరు తమ ప్రయత్నాలను ముమ్మరంచేశారు. ఈ దిశలో మాస్కో,బీజింగ్ మరింత దగ్గరగా వచ్చాయని మనస్నేహం పటిష్టంగా ఉంటుందని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఇందుకు చైనా అధ్యక్షుడు చేసే ప్రతి ప్రయత్నాన్ని పుతిన్ ప్రశంసించారు. జిన్‌పింగ్ చేసే కృషి వల్లనే మా మధ్యసయోధ్య పెరిగిందని ఒకరికొకరు నమ్మకంగా, విశ్వాసంగా ఉన్నామని వెల్లడించారు. సుదీర్ఘకాలం చైనాకు అధ్యక్షుడిగా వ్యవహరించడం రాజకీయ పరిణితి చెందిన నాయకునిగా అన్ని విషయాలలో ఆయనకు పట్టుఉందని ఓ బలమైన దేశం, మరో బలమైన దేశంతో సఖ్యతతో, సామరస్యంగా మెలగడం గొప్ప చర్యఅని జిన్‌పింగ్‌కు ఉన్నటువంటి ఆదరణ చైనాలో స్పష్టమైందని పుతిన్ వ్యాఖ్యానించారు. ఆయన సారథ్యంలో చైనా అన్ని రంగాల్లో పుంజుకుందని, ముఖ్యంగా పౌరుల జీవన ప్రమాణాలు క్రమక్రమంగా పెరుగుతున్నాయని, విశ్వంలోబీజింగ్ స్థాయి, స్థానం బలపడుతోందని రష్యా అధ్యక్షుడు చెప్పడం గమనార్హం. రెండు దేశాల మధ్య సహకారం బలపడుతోందని ఇది ఆశించిన స్థాయిలో మరింత బలోపేతం కావాలని పుతిన్ వక్కాణించారు. పుతిన్ చైనా గురించి ఎన్నడూ ఇలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఇప్పుడు చైనాతో సంబంధాలు బలపడడంతో ఆ దేశానికి దగ్గరకావాలని కాంక్షిస్తున్నారు. అదేవిధంగా జిన్‌పింగ్‌కు ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్‌జంగ్ ఉన్ కూడా డెబ్బైవ జన్మదిన శుభాకాంక్షలు అందించారు. కిమ్‌జింగ్ ఉన్ అసాంతం చైనా అధ్యక్షుడిని ప్రశంసలతో ముంచెత్తాడు. విశ్వవ్యాప్తంగా చైనా స్థానం దృఢతరంగా ఉందని ఒకేమహత్తర శక్తివంతమైన నాయకత్వాన్ని ఆయన కొనసాగిస్తున్నారని చైనా ప్రపంచ దేశాలకు ఒక మార్గదర్శిగా ఉండగలదని, రాబోయే రోజుల్లో చైనా ఒక బలమైన స్థానం పొందగలదని తన సందేశంలో పేర్కొన్నాడు. అంతేగాక ఆయన ఒకే నిరంతర శ్రామికుడు ఉత్సాహవంతమైన ఆయన హయాంలో చైనా కమ్యూనిస్టు పార్టీ బలం పుంజుకుందని కిమ్ అభినందనలతో ముంచెత్తాడు. చైనా తన పరిధిని విస్తరించుకుంటుందని ఆ దేశంతో మా స్నేహం బలపడాలని కోరుకుంటున్నట్లు కిమ్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలోనేకాక అంతర్జాతీయపరంగా చైనా శక్తివంతమైన దేశంగా ఉందని, ఆ దేశంతో మాకు తోడ్పాటు, సహకారం సహాయం అవసరమని మీ నాయకత్వంలో చైనా అగ్రదేశంగా దూసుకుపోవాలని కిమ్ తన సందేశంలో పేర్కొన్నారు. అందుకు సూచనగా కిమ్ చైనా అధ్యక్షునికి 'పూలు' పంపారు. పూలు పంపడంలో ఉద్దేశ్యం ఏమనగా చైనాకు ఇక ఎదురు ఉండదు. చైనాతో ఎల్లప్పుడూ మేము స్నేహితులుగానే ఉంటామని తెలుస్తోంది. ఈ మేరకు కొరియా వార్త సంస్థ కూడా చైనా అధ్యక్షుడి గురించి ఆయన నాయకత్వ పటిమను వెల్లడించింది. జిన్‌పింగ్ పుట్టిన రోజు సందర్భంగా వైట్‌హౌస్ కాని, భారతదేశం కానీ ఏమాత్రం స్పందించలేదు. రష్యా, చైనా స్నేహం భారత్ గమనిస్తోంది. భారత్‌తో స్నేహాన్ని రష్యా ఎప్పుడూ వదులుకోదు. అది రష్యాకు కూడా తెలుసు. అయితే చైనా దృక్పథం వేరు. ఆసియా ఖండంలో భారత్ ప్రాభవాన్ని తగ్గించాలని చైనా తలుస్తోంది. అందు నిమిత్తమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు రావాల్సిన శాశ్వత స్థానానికి ప్రధాన అడ్డంకి చైనాయే. ఒకదశలో అమెరికా ఒప్పుకున్నా వీటోఅధికారంతో చైనా తన పవర్ చూపిస్తుంది. భారత్ అంటేనే చైనాకు గిట్టదు. అదే విధంగా ఉత్తరకొరియాకు కూడా భారత్‌తో సరైన సంబంధాలు లేవు. ఆసియా ఖండంలో ఈ మూడు దేశాలు ఉన్నా చైనా, ఉత్తరకొరియా ఎప్పుడూ భారత్‌కు వ్యతిరేకమే. ఇప్పుడు చైనాకు అండగా రష్యా చేరడంతో చైనాకు కొత్త ఊపు వచ్చినట్లు అయింది. రష్యాను దగ్గరకు తీసుకుంటే అమెరికాను ఏకాకి చేయవచ్చని చైనా ఆలోచనగా ఉంది. కాని అది అంత సులభంకాదు. ప్రపంచంలోనే అత్యంత బలవంతమైన దేశం అమెరికా. విశ్వంలో అన్నిదేశాలు ఏకమైనా, అమెరికా చెక్కు చెదరదు. అందుకే చైనా, రష్యా, ఉత్తరకొరియా, దేశాల తోడ్పాటు కోరుకుంటోంది. చైనా, రష్యా బంధం ఎన్నాళ్లు ఉంటుందో తెలియదు. పుతిన్‌కు జిన్‌పింగ్ వైఖరి తెలుసు. గతంలో భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందానికి తూట్లు పొడిచిన సంగతి కూడా పుతిన్‌కు అవగతమే. అందుకే ఎట్టి పరిస్థితుల్లోనూ రష్యా భారత్‌ను విడువదు. భారత్‌తో స్నేహభగ్నం కావాలని జిన్‌పింగ్ ఆలోచన ఉండొచ్చు. అయితే అదంతా అనుకున్నట్లుగా జరగదు. ●

# రోడ్డు ప్రమాదాలను నియంత్రించలేమా?

డి.జె.మోహనరావు

ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి ప్రయాణించాలంటే తన కాళ్లనే నమ్ముకున్న మనిషి చక్రం ఆవిష్కరణతో సులువుగా, వేగంగా, సుఖవంతంగా తన గమ్యాన్ని చేరుకునే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని వ్యక్తిగత ప్రయాణం కోసం బస్సులు, కార్లు, ఆటోలు, మోటారు సైకిళ్లు, సరుకు రవాణా కోసం లారీలు, లగేజీ వ్యాన్లు, మొదలైన వాటిని ఉపయోగించే స్థితికి చేరుకోవడానికి ఎన్నో యేళ్లు పట్టింది. దీనికిగాను ఇరుకు రహదారుల నుండి విశాలమైన రహదారులను నిర్మాణం చేసుకొన్నాడు. ప్రస్తుత పరిస్థితుల్లో సుమారు అందరూ వివిధ అవసరాల కోసం ప్రయాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్నిసార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిలో ఎక్కువ ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నాయి. మనదేశంలో ప్రతిరోజూ ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇందులో స్వల్పమైన గాయాలతో గట్టెక్కిన వారు కొందరు తీవ్ర గాయాలతో శరీరంలోని కొన్ని భాగాలను కోల్పోయిన వారు మరికొందరు కాగా చాలా మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతున్నారు. కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీవారి 2022-23 సంవత్సరం విడుదల చేసిన నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, జీపులు, టాక్సీలు, బస్సులు, సరుకు రవాణా చేసేలారీలు, టిప్పర్లు మొదలైనవి ఇతర వాహనాలతో మొత్తంకలిపి 2003వ సంవత్సరంలో 67,007 ఉండగా 2020వ సంవత్సరానికి 3,26,299 వాహనాలు రిజిస్టర్ కాబడి ఉన్నాయి. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, జిల్లా, ఇతర రహదారులతో కలిపి సుమారు 63.32లక్షల కిలో మీటర్ల పొడవు కలిగి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద రోడ్లు కలిగి ఉన్నది మన భారతదేశం. 2005 సంవత్సరంలో జరిగిన 4,39,255రోడ్డు ప్రమాదాలలో 4,65,282 మందిగాయపడగా, 94,968 మంది మరణించారు. అదే 2021 సంవత్సరం వచ్చేసరికి మొత్తం 4,12,432 రోడ్డు ప్రమాదాలలో 3,84,448 మంది గాయపడగా, 1,53,972 మంది చనిపోయారని ఈ నివేదిక పేర్కొంది. ఇందులో 1,28,825 (31.2శాతం) ప్రమాదాలు జాతీయ రహదారులలో 96,382 (23.4శాతం) ప్రమాదాలు రాష్ట్ర రహదారుల్లో 1,87,225 (45.4) ప్రమాదాలు మిగిలిన రహదారుల్లో జరుగుతున్నాయి. ఇక మరణాల విషయం చూస్తే 35.8 శాతం జాతీయరహదారులపై 24.6శాతం రాష్ట్ర రహదారులపై 39.6 శాతం ఇతర రోడ్లపై జరుగుతున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో అత్యధికంగా జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అత్యధికంగా రోడ్డు ప్రమాదాలలో చనిపోతున్నారని కేంద్ర మంత్రిత్వశాఖ నివేదిక బట్టి తెలుస్తుంది. దురదృష్టకరం ఏమిటంటే మొత్తం మరణాల్లో 67 శాతం మంది 15సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య



వయస్సు కలిగినవారే ఉన్నారు. 2020 సంవత్సరంలో 36 శాతంగా ఉన్న మరణాలు 2021 సంవత్సరంలో 37.3 శాతంగా పెరగడం ఆందోళన కలుగచేస్తుంది. 2022 డిసెంబరులో విడుదల చేసిన నివేదిక ముందుమాటలో తెలిపిన సమాచారం ప్రకారం ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో మరణించిన ప్రతి మందిలో ఒక్కరు భారతీయుడే ఉంటున్నారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన, అవయవాలను కోల్పోయిన, మరణించిన వారి కుటుంబాలకు నష్టం వాటిల్లడమే కాకుండా, దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడడం వలన అభివృద్ధి కొంత మేర క్షీణించే ప్రమాదం ఉంది. ప్రధానమైన కారణం వాహనాలు అతివేగంగా నడపడం. కార్లలో సీటుబెల్టు పెట్టుకోకపోవడం, ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం, మద్యంతాగి వాహనాలు నడపడం, లారీలను క్లీనర్లు డ్రైవ్‌చేయడం, సెల్‌ఫోన్లలో మాట్లాడుతూ వాహనాలు నడపడం, ఇయర్‌ఫోన్లు లేదా బ్లూటూత్‌లు ధరించి వాహనాలు డ్రైవ్ చేయడం, కాలం చెల్లిన, భద్రతా ప్రమాణాలు లేని వాహనాలలో ప్రయాణం చేయడం. ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడం, కండిషన్ లేని వాహనాల్లో ప్రయాణం, అర్థరాత్రి దాటిన తరువాత కూడా నడపడం, డ్రైవర్లు పూర్తిస్థాయిలో నిద్రపోకపోవడం, ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన లేకపోవడం, రోడ్లపై నోపార్కింగ్ జోన్‌లో వాహనాలు నిలపడం, జంక్షన్లలో సిగ్నల్స్ పాటించకపోవడం, డ్రగ్స్‌తీసుకొని వాహనాలు నడపడం, కార్, బైక్‌లతో రేసింగ్‌లలో పాల్గొనడం, వయసు మళ్లిన వారు డ్రైవ్ చేయడం మొదలైన కారణాల వలన ప్రమాదాలు జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్నో చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా మోటార్ వెహికల్ చట్టం (సవరణ) 2019 చట్టాన్ని తీసుకువచ్చింది. అలాగే జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా ఏ ప్రదేశాలలో జరుగుతున్నాయో గుర్తించి ఐఆర్‌ఎడి ఇడిఎఆర్‌ల సహాయంతో అంతర్జాతీయస్థాయి పద్ధతులతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడుపరాదు. మద్యతాగి డ్రైవింగ్ చేయరాదు. ఎప్పటికప్పుడు వాహనాల ఇంజన్లను తనిఖీలు చేయించుకోవాలి. కార్లలో సీట్‌బెల్ట్ పెట్టుకోవాలి. అర్ధరాత్రి తరువాత వాహనాలు నడుపరాదు. ట్రాఫిక్ రూల్స్‌ని పాటించాలి. రాంగ్‌రూట్‌లో వెళ్లరాదు. మలుపుల దగ్గర నిదానంగా వెళ్లాలి. ఎప్పటికప్పుడు కళ్లను పరీక్షించుకోవాలి. రాత్రిపూటపార్కింగ్ దగ్గర మాత్రమే వాహనాలు ఆపాలి. వాహనాలను ఓవర్టేక్ చేయవలసి వస్తే జాగ్రత్తగా నడపాలి. జీబ్రా క్రాసింగ్‌ల దగ్గర, పాఠశాల దగ్గర, జనసమూహం ఎక్కువగా ఉన్న దగ్గర నెమ్మదిగా వెళ్లవలెను. మైనర్లు డ్రైవింగ్ చేయకూడదు. యువకులు రేస్ల జోలికి పోకూడదు. ట్రాఫిక్ చిహ్నాలపై అవగాహన పెంచుకోవాలి. లారీలను లైసెన్స్‌లేని వారు నడుపరాదు. ద్విచక్రవాహదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదు. వీటిని అతిక్రమించిన వారిపై సంబంధిత అధికారులు చర్యలుతీసుకోవాలి. పెద్దపెద్ద ప్రమాదాలు జరగడానికి కారణమయ్యేవారిపై కేసులుపెట్టి వారి లైసెన్సులు రద్దు చేయాలి. పాదచారులుకూడా రోడ్డుపై నడిచేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. ●

## సున్నపు బట్టీలో పడి వ్యక్తి
# సజీవ దహనం

**పిడుగురాళ్ల , జూన్ 20 ప్రభాతవార్త :** పిడుగురాళ్ల పట్టణంలో సున్నాబట లో పనిచేస్తూ కాలుజారి బట్టీలో పడిపో వటంతో ఒకరు అక్కడికక్కడేసజీవ దహనం అయ్యారు. ఈ సంఘటన మంగళవారం జరిగింది. పల్నాడులోని పలు గ్రామాల నుండి పొట్టకూటి కోసం పిడుగురాళ్ల పట్టణంలోని సున్నపుబట్టీ లలో పనిచేసేందుకు కూలీలుగా వస్తుంటారు. కాగా వారికి పని స్థలంలో సరైన రక్షణ కరువైందని చెప్పుతున్నారు. ఈ నేపథ్యం లోమండలంలోని జానపాడు గ్రామానికి చెందిన బ్రహ్మం (38) సున్నబట్టీలో కూలీగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య, నలుగురు ఆడపిల్లలు, ఒక బాబు ఉన్నారు. తాపీ పనులకు వెళ్లే మృతుడు బ్రహ్మం ఇళ్ల నిర్మాణ పనులు లేక పోవటంతో సున్న బట్టీలకు వస్తున్నట్లు స్థానికులు తెలిపారు. బట్టీపై నుండి పనిచేస్తున్న క్రమంలో పట్టుజారి కాలు జారీ లోపల పడిపోవటంతో అక్కడికక్కడే సజీవ దహనం అయ్యాడు. ఆ దృశ్యం చూసీ అక్కడికూలీలు భార్య, పిల్లలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇప్పటికైన అధికారులు బట్టీలలో పనిచేస్తున్న కూలీలకు యాజమాన్యం అందిస్తున్న భద్రతా చర్యలపై పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.


కార్మికుడు సజీవ దహనం అయిన బట్టీ,

# ఉచిత మెగా వైద్యశిబిరం

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త :** ఆదిత్య మల్టి స్పెషాలిటీ హాస్పటల్ నందు సాటిలేని వైద్య సాంకేతికత,అత్యాధునిక సదుపాయాలతో,నిష్ణాతులైన వైద్య బృందంతో అత్యుత్తమైన సేవలు రోగులకు ప్రత్యేక శ్రద్ధతో విశేష సేవలు అందించడం అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త,తులసీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ తులసీ రామచంద్రప్రభు కొనియాడారు .తులసీ రామచంద్రప్రభు మరియు వారి తనయుడు తులసీ కృష ్ణచైతన్య జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని తులసీ గ్రూప్ సంస్థలో పనిచేసే సిబ్బందికి,వారి కుటుంబ సభ ్యలకు ఆదిత్య మలి ్ట స్పెషాలిటి వారి సౌజన్యంతో మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఉదయం 9.30గంటలకు ప్రారంభమైన క్యాంప్ రాత్రి 7గంటల వరకు కొనసాగింది.ఈ క్యాంప్‌లో వందలాది మందికి పైగా అన్నిరకాల పరీక్షలు చేయించుకున్నారు.ఎవరికైతే అనారోగ్య సమస్యలు ఉన్నాయో వారందరికీ రోగానికి సరిపడా మందులు ఉచితంగా అందజేసినందుకు డాక్టర్ పాకనాటి కృష్ణ స్రవంత్,డాక్టర్ అమూల్య,తులసీ రామచంద్ర ప్రభు అభినందించారు.డాక్టర్ కృష్ణ స్రవంత్,డాక్టర్ అమూల్య మాట్లాడుతూ క్రిందిస్థాయి నుండి ఉన్నతస్థాయికి ఎదిగి,మూలాలను మరిచిపోకుండా ఎంతోమందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించి,కొన్ని వేలమందికి ఉపకార వేతనాలు పంపిణీ చేసిన గొప్ప వ్యక్తి తులసీ ప్రభు అని,అలాంటి గొప్ప మనస్సున్న వ్యక్తి పుట్టినరోజు సందర్భంగా మేము ఏర్పాటు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.కార్యక్రమంలో డాక్టర్ బాలాజీ (జనరల్ ఫిజీషియన్), డాక్టర్ కాశీరామ్(పల్మనాలజిస్టు), డాక్టర్ రాంబాబు (కార్డియాలజీ) పాకనాటి రమాదేవి,ఏటుకూరు మాజీ సర్పంచ్ ఉగ్గిరాల సీతారామయ్య,మిరియాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# గుంటూరు వార్త

# పేదల అభ్యున్నతికి సిఎం కృషి

**మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో నూతనంగా నిర్మించిన 50 పడకల భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్ పటిష్ట చర్యలు తీసుకుంటున్నార న్నారు. పేద విద్యార్థులకు కార్పోరేట్ విద్య అందేలా చేసేందుకు కోట్లాధి రూపాయలతో నాడు, నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశారన్నారు. ఉన్నత విలువలతో కూడిన విద్యనందించేందుకు శ్రమిస్తున్నా రన్నారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికల్లోనూ వైసీపీ విజయం సాధిస్తుందని, ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మరోమారు బాధ్యతలు చేపడతారన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం పరితపించే వ్యక్తి ఎమ్మెల్యే పీఆర్కే అన్నారు. అలాగే ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అర్హులైనప్పటికీ ప్రభుత్వ పథకాలు అందకుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కొద్ది రోజుల్లోనే వరికపూడిశెల ప్రాజెక్ట్ పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, జిల్లా కలెక్టర్ శివశంకర్, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, మాజీ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, కామనబోయిన కోటయ్య యాదవ్, బండారు రంగారావు, పోలూరి నరసింహారావు, కౌన్సిలర్ మదార్‌సాహెబ్, ఉప్పలపాడు జానీ, రామకోటయ్య, జడ్పీటీసీ మల్లుస్వామి తదితరులు పాల్గొన్నారు.


భవన ప్రారంభోత్సవంలో మంత్రి అంబటి, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే పీఆర్కే

# వడ్డీ లేకుండా పన్ను చెల్లింపుకు నెలాఖరు వరకే గడువు

**గుంటూరు నగరపాలక సంస్థ, జూన్ 20, ప్రభాతవార్త :** ఆస్తి పన్నుపై వడ్డీ లేకుండా చెల్లించడానికి ఈ నెలాఖరు వరకే గడువుందని,పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని వడ్డీ లేకుండా పన్ను చెల్లించాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ 2023-24 మొదటి అర్ధ సంవత్సరానికి వడ్డీ లేకుండా ఆస్తి పన్ను చెల్లించడానికి ఈ నెలాఖరు వరకే గడువుందని,జూలై 1నుండి పన్ను బకాయిపై రూ.2లు వడ్డీ పడుతుందన్నారు.ఇప్పటికే డిమాండ్ నోటీసులు సచివాలయాల వారీగా పంపిణీ చేయడం జరిగిందని,ఎవరికైనా అందకుంటే అందుబాటులోని వార్డు సచివాలయం అడ్మిన్ కార్యదర్శి ద్వారా తీసుకోవచ్చని పేర్కొన్నారు.ఆసి ్త పన్ను,నీటిపన్ను,ఖాళీస ్థల పన్నులు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం,సర్కిల్ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్లతో పాటుగా భారత్‌పేటలోని 140,పెద్ద పలకలూరురోడ్డులోని 106,వసంతరాయపురం మెయిన్‌రోడ్డులోని 148వార్డు సచివాలయాల్లో ఏర్పాటు చేసిన క్యాష్ కౌంటర్లలో కూడా పన్ను చెల్లించవచ్చని తెలిపారు.ప్రతి ఒక్కరూ పన్నులు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.



# యార్డుకు 46వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జూన్ 20,ప్రభాతవార్త :**
గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 46,973 బస్తాల మిర్చి మంగళవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 44,569బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 15,755 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,500నుంచి 24,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,500నుంచి 22,000 వరకు, 273 నంబర్ రకం రూ.11,000 నుంచి రూ.21,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,500 నుంచి 21,500 వరకు, తేజ రకం రూ.9,000నుంచి రూ.24,700వరకు, బాడిగి రూ.10,000 నుంచి 23,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

# గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్టేట్ టాపర్

## -విద్యార్థినికి రాష్ట్ర సిఎం ప్రశంసలు

**గుంటూరు విద్య, జూన్ 20, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత ్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ హెచ్ఈసి విద్యార్థిని సిహెచ్ రమ్య స్టేట్ టాపర్‌గా నిలవడంతో జగనన్న ఆణిముత్యా ్యలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రశంసలు కురిపించారు.మంగళగిరిలో మంగళవారం జరిగిన రాష్ట్రస్థాయి ఆణిముత్యాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఆ కళాశాల ప్రిని ్సపాల్ గర్నేపూడి సునీతను కూడా అభినందించారు.జగనన్న ఆణిముత్యాలు పథకం కింద స్టేట్ బ్రిలియన్స్ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా రమ్య అందుకోవడంతోపాటు లక్ష రూపాయల ప్రోత్సాహక బహుమతిని చెక్కురూపంలో అందుకున్నారు.ప్రశంసాపత్రాన్ని అందుకొని కళాశాల ప్రతిష్టను మరింతగా ఇనుమడింప చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యాభివృద్ధికి నాడు నేడు పథకం కింద ఎంతగానో కృషి చేస్తుందని ఈ నేపథ్యంలోనే ఆ కళాశాల విద్యార్థులు విద్యాభివృద్ధి పరంగా ఉన్నత స్థాయి మార్కులను సాధించడానికి సాధ్యపడిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా రమ్యను కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది, తదితరులు అభినందించారు.


ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అవార్డును అందుకుంటున్న గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్టేట్ టాపర్ సిహెచ్ రమ్య కళాశాల ప్రిన్సిపాల్ గర్నెపూడి సునీత

# గంజాయి అమ్ముతున్న ఐదుగురు ముద్దాయిలు అరెస్టు

## -వివరాలను వెల్లడించిన వెస్ట్ డిఎస్పీ ఉమామహేశ్వరరావు

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 20, ప్రభాతవార్త :** గంజాయి అమ్ముతున్న ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన సంఘటన మంగళవారం గుంటూరు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది.ఈ మేరకు అరండల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముద్దాయిలను హాజరు పరచి డిఎస్పీ ఉమామహేశ్వరరావు,సిఐ రామానాయక్ వివరాలను వెల్లడించారు.సంగడిగుంటకు చెందిన బత్తుల వెంకటేశ్వర్లు,షేక్ బాదుల్లా,రాజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన నక్క రవితేజ,శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటకు చెందిన బెసెట్టి కిరణ్,కేంద్రపుర ఒరిస్సా రాష్ట్రానికి చెందిన జగబందు జేన అను ఐదుగురు ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసై ఎలాగైన డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో గంజాయి అమ్మకంతో ఎక్కువగా డబ్బు వస్తుందని దురాలోచనలతో ఏకంగా ఒరిస్సా రాష్ట్రం నుండి గుంటూరుకు పెద్దమొత్తంలో గంజాయిని తెప్పించి అమ్మకాలను కొనసాగిస్తున్నారు.గుంటూరులో గంజాయి అమ్మకాలపై ప్రత్యేక దృష్టి కొనసాగించిన అరండల్‌పేట పోలీసులు గుంటూరు ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు,వెస్ట్ డిఎస్పీ ఉమామహేశ్వర పర్యవేక్షణలో జూన్ 19వ తేది రాత్రి 8గంటల సమయంలో అరండల్‌పేట 1వ లైన్ ఓవర్ బ్రిడ్జి దగ్గర గంజాయి అమ్మకాలు కొనసాగిస్తున్నారని పక్కాక సమాచారం అందుకున్న పోలీసులు వారిపై మెరుపుదాడి జరిపి వారి వద్దనుండి 2.25కిలోల గంజాయి,రెండు ద్విచక్ర వాహనాలు,రూ.50వేలు నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ గంజాయి ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభను కనబరిచిన సిఐ రామానాయక్ ను తన సిబ్బందిని గుంటూరు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ అభినందించారు.





# ఎపి విపక్షాల్లో బ్రిటీష్ అవశేషాలు

**అమరావతి,జూన్ 20, ప్రభాత వార్త ప్రతినిది :**
స్వాతంత్రానికి పూర్వం భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ వారు విభజించి పాలించు అనే సిద్దాంతాన్ని అనుసరించే వారని కొన్ని కులాలను రెచ్చగొట్టే వారని, అణగారిన, వెనుకబడ్డ వర్గాల వారికి మరింతగా తొక్కేసే వారని ఆయా వర్గాల వారు రాజధానిలో వారు ఉండరాదు ఊరికి దూరంగా లేదా అడవుల్లో ఉండాలని బ్రిటీషర్లు అనే వారని, రాజ్యసభ్య సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వివరించారు. అదే సిద్దాంతాన్ని ఇప్పుడు ఎపిలో విపక్షాలు అనుసరిస్తున్నాయని, బ్రిటీషర్ల అవశేషాలు ఇప్పుడు ఎపి విపక్షాల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. 1947కు ముందు అది చెల్లింది కానీ, ఇప్పుడు చెల్లదని ఆయన అన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్నడూ లేనంతగా రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ పెరిగిందని, 260మిలియన్ యూనిట్ల విద్యుత్ డిమాండ్ ఉందని విజయ సాయిరెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ఏర్పడ్డ డిమాండ్‌ను వ్యవసాయ అవసరాలతో సహా ఎపి జన్‌కో సునాయాసంగా అందించడం ప్రశంసనీయమని అన్నారు. ఇది సాధించేందుకు సంస్థ సరైన ముందస్తు ఏర్పాట్లు విస్తృత స్థాయి ప్రణాళిక చేపట్టిందని అన్నారు.



# సమస్య పరిష్కారమే లక్ష్యం

**అమరావతి,జూన్ 20, ప్రభాత వార్త ప్రతినిది :** సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా ఫిర్యాదులు, వినతులు రాష్ట్ర పార్టీ కో ఆర్డినేటరన విజయసాయిరెడ్డి స్వీకరించారు. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో వరుసగా 2వ రోజు మంగళవారం గ్రీవెన్స్ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పార్టీ నాయకులు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించి కొన్ని సమస్యలకు అక్కడిక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పార్టీ టీచర్స్ విభాగం, ఆంధ్రప్రదేశ్ టైలర్స్ ఫెడరేషన్, బహుజన పరిరక్షణ సమితి ప్రతినిధులతో పాటుగా రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన పార్టీ నాయకులు విజయసాయిరెడ్డిని కలిశారు.



# భరత్‌కు ఘనసత్కారం

**అమరావతి,జూన్ 20, ప్రభాత వార్త ప్రతినిధి :** ఇటీవల జరిగిన వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఇంగ్లాండ్‌లో ఇండియా వర్‌సెస్ ఆస్ట్రేలియా టెస్ట్ మ్యాచ్‌గా క్రికెట్ క్రీపర్‌గా ఎంపికైన ప్రతిభ కనబరచిన ఆంధ్ర క్రికెటర్ కె.ఎస్.భారత్‌ను విజయవాడ నోవోటెల్‌లో ఆంధ్ర క్రికెట్ అసోసియే షన్ తరపున కె.ఎస్.భారత్‌ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డితో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ గోపినాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చైతన్యరథయాత్ర ద్వారా ప్రజలలో చైతన్యం

**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** భవిష్యత్‌కు గ్యారెంటీ చైతన్యరథయాత్ర ద్వారా ప్రజలలో చైతన్యం కలుగుతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం బాపట్లలోని భవిష్యత్ గ్యారెంటీబస్ యాత్రలో సీనియర్ నాయకులతో కలసిబస్‌యాత్రలో పాల్గొన్నారు. తొలుతగా ప్రసిద్ధ భావనారాయణస్వామి దేవాలయంలో నాయకులతో కలసి ప్రత్యేక పూజలను ప్రత్తిపాటి నిర్వహించారు. అనంతరం జమ్ములపాలెం వంతెన వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బాపట్ల టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తరువాత బస్‌యాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైకోపోవాలి,సైకిల్ సర్కారు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, భవిష్యత్‌కు గ్యారెంటీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ 1.22లక్షల సాయం అందుతుందని, టిడిపి మేనిఫెస్టో ప్రజలలో తీసుకువెళ్లేందుకు, పార్టీ విజయానికి పార్టీ శ్రేణులంతా కష్టపడాలని తెలిపారు. వైకాపా ప్రభుత్వ హత్యాచార పాలనకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కోరారు. మహిళలు, రైతులు యువతకు ప్రాధాన్యం ఇస్తూ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ 3అంశాలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తూ చంద్రబాబు మినీ మేనిఫెస్టో ప్రకటించారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఒక్క నిమిషం కూడా పదవిలో కొనసాగేందుకు అనర్హుడని ప్రత్తిపాటి తెలిపారు. పదో తరగతి బాలుడి హత్య అత్యంత దారుణమని కూతవేటు దూరంలో ఉన్న సిఎం జగన్ కనీసం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించేందుకు కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ, మచిలీపట్నంలో జరిగిన సంఘటనలు అత్యంత దారుణమన్నారు. ముక్కుపచ్చలారని పసిపిల్లలపై అఘాయిత్యాలు జరిగితే కనీసం ముఖ్యమంత్రి స్పందించకపోవడం దారుణమని అన్నారు. సిఎం జగన్ చర్యలతో రాష్ట్రం అంతటా విసిగిపోయారని, చంద్రబాబును సిఎం చేసేందుకు రాష్ట్ర ప్రజలంతా ఉవ్విళ్లూరుతున్నారన్నారు. భవిష్యత్‌కు గ్యారెంటీ ద్వారా ఒక్కో కుటుంబానికి రూ1.22లక్షల సాయం అందిస్తామన్నారు. 5సంవత్సరాలలో కుటుంబానికి రూ6లక్షలు లబ్ది చేకూరుతుందన్నారు. అమ్మఒడి కుటుంబంలో ఒకరికే ఇస్తున్నారని, మద్యపాన నిషేదం చేస్తానని మహిళను జగన్ మోసంచేశారన్నారు. రైతులను ధరల స్థిరీకరణ నిధి ఎర్పాటుచేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారని తెలిపారు. అకాల వర్షాలకు ఉభయగోదావరి జిల్లాలలోని పంట నీటమునిగితే కనీసం రైతులను పరామర్శించడానికి జగనో ్మహన్‌రెడ్డి రాలేదన్నారు. ఇలాంటి సిఎం రాష్ట్రానికి అవసరమా అని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. తెలుగుదేశం పార్టీచేపట్టిన బాదుడే బాదుడు, ఇదేంఖర్మ మన రాష్ట్రానికి, నారాలోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారని అన్నారు. బాపట్లలో టిడిపి ఇన్‌చార్జి వేగేశన నరేంద్రవర్మ రికార్డు మెజారిటీతో గెలువబోతున్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నారా భువనేశ్వరి పుట్టినరోజు సందర్భంగా 1435 సంవత్సరాల క్రితం నిర్మాణం జరిగిన భావనారాయణస్వామి ఆలయంలో పూజలు చేసి చైతన్య రథయాత్రను ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రత్తిపాటి తెలిపారు.


సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ప్రత్తిపాటి

# తెదేపా నేతలపై వైకాపా వర్గీయులు దాడి

కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త: ఆనాడు దాయాదుల వర్గపోరు రాజ్యం కోసం ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునే వారు. పౌరుషం ప్రతిబింబించేలా యుద్ధాలు జరిగేవి. గత పదిహేను సంవత్సరాల నుంచి పల్నాడు ప్రాంతం సస్యశ్యామలంగా ఉంది. కుటుంబసభ్యులతో కలిసి ఎలాంటి వివాదాలకు పోకుండా ప్రశాంత జీవితం గడుపుతూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించుకుంటున్నారు. అలాంటి పల్నాడు ప్రాంతంలోని కారంపూడిలో తెలుగుదేశం పార్టీ నేతలపై వైసీపీ వర్గీయులు దాడికి పాల్పడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం

**వైసీపీ నాయకుని కారు ధ్వంసం చేసిన టీడీపీ నేతలు**

**ఆందోళనకు దిగిన టీడీపీ శ్రేణులు**

**పోలీసుల రంగ ప్రవేశం**

లక్ష్మీనారాయణ పార్టీ కార్యకర్త సైదాసాహెబ్‌లు ఉదయం టీ తాగేందుకు కారంపూడికి వచ్చారు. అదే సమయంలో వైసీపీ నాయకులు ఒక్కసారిగా లక్ష్మీనారాయణ, సైదాసాహెబ్‌లపై దాడి చేశారు. దీంతో లక్ష్మీనారాయణ స్పృహ కోల్పోయి పడిపోగా సైదాసాహెబ్‌ను తీవ్రంగా గాయపరిచారు. కారంపూడిలో ఇరు గ్రామాల ప్రజలు ఘర్షణకు దిగడంతో ఒక్కసారిగా పట్టణ ప్రజలు ఉలికిపడ్డారు. ఎప్పుడు ఇలాంటి సంఘటనలు చూడకపోవడం, పల్నాటి చరిత్రలో వినడం తప్ప ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు లేవు. మిర్యాల, వేపకంపల్లి, నరమాలపాడు ఫ్యాక్షన్ గ్రామాలకు పెట్టిన పేరు. వేపకంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు శ్రీనివాసరావును అదే గ్రామానికి చెందిన వైసీపీ నేత అమర్ గతంలో హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే శ్రీనివాసరావు వర్సెస్ అమర్‌ల మధ్య వివాదం జరిగినట్లు తెలుస్తోంది. టీడీపీ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, సైదాసాహెబ్‌లపై వైసీపీ నేతలు దాడి చేశారని తెలుసుకున్న టీడీపీ శ్రేణులు ప్రతి దాడికి దిగే ప్రయత్నం చేశారు. ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద అమర్ తన అనుచరులతో ఉన్నాడని తెలుసుకొని వెళ్లారు. అదే ప్రాంతంలో ఉన్న అమర్ కారును ధ్వంసం చేశారు. అమర్, అతని వర్గీయులు బంగ్లా నుంచి బయటకు రాకపోవడం టీడీపీ కార్యకర్తలు మూకుమ్మడిగా ధర్నాకు దిగారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి టీడీపీ కార్యకర్తలకు నచ్చజెప్పి పంపారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ జయకుమార్ చెప్పారు. పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు.

**పోలీసుల అండదండలతోనే టీడీపీ నేతలపై వైసీపీ దాడులు**

అధికారం ఉందనే అహంకారంతోనే వైసీపీ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని తెలుగుదేశం పార్టీ నేతలపై దాడులకు దిగుతున్నారని టీడీపీ సీనియర్ నాయకుడు పంగులూరి అంజయ్య అన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, సైదాసాహెబ్‌లు టీ తాగేందుకు చింతపల్లి గ్రామం నుంచి కారంపూడికి రావడంతో వేపకంపల్లి గ్రామానికి చెందిన అమర్, కొత్తపల్లి లక్ష్మణ్, ఘంటా కృష్ణ, కొత్తపల్లి కొండ, హైదరాబాద్‌కు చెందిన కిరాయి గూండాలు దాడికి పాల్పడినట్లు తెలిపారు. విచక్షణా రహితంగా దాడికి పాల్పడినట్లు ఆయన తెలిపారు. దాడి చేసిన వారికి పోలీసులు రక్షణ కల్పించి ఆర్‌అండ్‌బి బంగ్లాలో సకల సౌకర్యాలు కల్పించారని తెలిపారు. రాజకీయంగా ఖండించాల్సిన ఎమ్మెల్యే, ఆయన సోదరుడు ఫ్యాక్షన్ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఉన్నతాధికారులకు, తెలుగుదేశం పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తున్నట్లు అంజయ్య తెలిపారు.


ఆర్‌అండ్‌బి బంగ్లా వద్ద టీడీపీ నేతల ఆందోళన



# పొన్నూరును పరిశుభ్రంగా ఉంచుదాం!

**- మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్**



**పొన్నూరు,జూన్ 20,ప్రభాతవార్త:** స్వర్ణపురి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుదామని, అందుకు పురప్రజలు సహకారం అవసరమని మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్ కోరారు. స్థానిక ఒకటో వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కాలువల వెంట, రోడ్డు మార్జిన్లో ఉన్న చెత్తా చెదారాలను, పిచ్చిమొక్కలను తొలగించాలని ఆదేశించారు. గృహ యజమానులు తడి,పొడి చెత్తలను వేర్వేరుగా మునిసిపల్ చెత్త ఆటోలకు అందజేయాలని కోరారు. గృహయజమానులు చెత్తను రోడ్లపై వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉండవచ్చన్నారు. సచివాలయాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఇంటిపన్ను, నీటి పన్నులను తక్షణమే చెల్లించి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ టివిఎస్ఎన్ ప్రసాద్ తదితరులున్నారు.

# అతివేగం ప్రమాదకరం

**- అర్బన్ సిఐ మాతంగి బాబి**



**పొన్నూరు,జూన్ 20,ప్రభాతవార్త:** అతివేగం ప్రమాదకరమని, స్థాయికి మించి ద్విచక్రవాహనంపై ప్రయాణించడం చట్టరీత్యా నేరమని అర్బన్ సిఐ మాతంగి బాబి హెచ్చరించారు. పట్టణంలోని వివిధ కూడళ్ళలో మంగళవారం వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, వాహనానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవడం వంటి చేయాలన్నారు. రహదారి నిబంధనలు పాటించాలన్నారు. ఆటో డ్రైవర్లు కెపాసిటికీ మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదన్నారు. ఆటోలో లౌడ్స్పీకర్లు పెట్టి ధ్వనికాలుష్యాన్ని సృష్టిస్తే తప్పనిసరిగా శిక్షార్హులవుతారన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని, ఆ విధంగా ఇచ్చినట్లయితే సదరు తల్లిదండ్రులను స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తామన్నారు. పదే పదే మైనర్లు వాహనాలను నడిపినట్లయితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు పోలీసులకు సహకరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటించినట్లయితే ప్రమాదరహిత సమాజాన్ని స్థాపించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు షేక్ హసీం, సిబ్బంది ఉన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఘనత వైకాపాదే

**- వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు**

**పొన్నూరు,జూన్ 20,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మార్కులు తెచ్చుకొనే విద్యార్థులను ప్రోత్సహించే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం కృషి చేస్తోందని వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ఆలపాటి సుబ్బారాయుడు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని పాఠశాల స్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద ప్రజలకు నాణ్యమైన విద్యను అందించేందుకే జగన్మోహనరెడ్డి పాఠశాలలను ఆధునీకరించి వసతులు కల్పిస్తున్నారన్నారు. పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టారన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా వసతులు కల్పించడంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు, బ్యాగ్, షూ, యూనిఫాం వంటి వాటిని ఉచితంగా అందజేస్తున్నారన్నారు. అదే విధంగా నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి మెనూ ప్రకారం అమలు చేస్తూ విద్యార్థులకు కడుపునిండా భోజనం పెడుతున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో విద్యార్థులు చక్కగా చదివి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాలు సాధించిన విద్యార్థులకు నగదు, మెడల్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, నాయకులు అల్లం సాంబయ్య, షేక్ సుబాని, బొద్దులూరి రంగారావు, గుడిపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి ఆర్‌వి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీగా మార్పు



**పొన్నూరు,జూన్ 20,ప్రభాతవార్త:** చేబ్రోలు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలల పేరును ఆర్‌వి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీగా మార్చినట్లు కళాశాల ఛైర్మన్ రావిళ్ళ వెంకటకృష్ణయ్య తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి కళాశాల పేరు మార్పు అమలులో ఉంటుందని ఆయన చెప్పారు. ఆర్‌వి ఇన్సిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి అటానమస్ గుర్తింపు వచ్చిందని ఇది పదేళ్ళపాటు అమలులో ఉంటుందన్నారు. కళాశాలలో ఎంసిఏ కోర్సుకు అనుమతి వచ్చిందని, 180సీట్లు ఉంటాయన్నారు. కౌన్సిలింగ్ కోడ్ ఆర్‌విఐటి అన్నారు. ఈ మేరకు యుజిసి, ఏఐసిటిఈ, జెఎన్‌టియూకెల నుండి అనుమతులు అభించాయని కృష్ణయ్య వివరించారు.

# విధుల్లో అలసత్వం వహిస్తే వేటు తప్పదు

**- నియోజకవర్గ ఓటు నమోదు అధికారి హరిహరనాథ్**

**పొన్నూరు,జూన్ 20,ప్రభాతవార్త:** ఎన్నికలకు సంబంధించిన విధులకు ఏవో కుంటిసాకులు చెప్పి తప్పించుకొంటే వేటు తప్పదని నియోజకవర్గ ఓటు నమోదు అధికారి యడ్లపల్లి హరిహరనాథ్ హెచ్చరించారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గస్థాయి బిఎల్వోలు, సూపర్‌వైజర్లు, ఎఈఆర్వోల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటర్ల జాబితా తయారీలో ఎన్నికల కమిషన్ చాలా సీరియస్‌గా ఉందని, బిఎల్వోలు జాబితా తయారీలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇది సరైన విధానం కాదన్నారు. ప్రతి బిఎల్వో రోజులో కొంత భాగాన్ని ఎన్నికల విధులకు కేటాయించాల్సిందేనని, ఆ విధంగా కాకుండా మిగతా పథకాల అమలులో బిజీగా ఉన్నామని, ఇతర అధికారులు ఏవో పనులు చేయమన్నారని కుంటిసాకులు చెప్పి తప్పించుకొంటే కుదరదన్నారు. బిఎల్వోల పనితీరు సరిగ్గా లేకపోవడంతో హరిహరనాథ్ కొంత ఆగ్రహం వ్యక్తం చేశారు. స క్రమంగా పనిచేయాని బిఎల్వోలపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోదలిస్తే మిమ్ములను ఎవరూ కాపాడలేరని ఘాటుగా హెచ్చరించారు. ప్రతి బిఎల్వో ఇంటింటికి తిరిగి ఆ ఇంటిలో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి, కుటంబంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు. వారిలో స్త్రీలు ఎంతమంది, పురుషులు ఎంతమంది, ఇతరులు ఎంతమంది, ఇంకెవరైనా ఓటుహక్కుకు అర్హులున్నారా..? అనే విషయాలను నమోదు చేయాలన్నారు. బిఎల్వోలకు తప్పని సరిగా బిఎల్వో రిజిష్టరు ఉండాలన్నారు. బూత్‌లో ఎంతమంది ఓటర్లు ఉన్నారో వారికి సంబంధించిన పూర్తి సమాచారం ఉండాలన్నారు. జిల్లాలో పొన్నూరు నియోజకవర్గం చాలా సున్నితమైందని, అతి సమస్యాత్మకమైందని కూడా బిఎల్వోలకు వివరించారు. ఇక్కడి ఓటర్లు, ప్రతిపక్ష పార్టీ నాయకులు మీడియా చైతన్యమైందన్నారు. ఏవైనా పొరపాట్లు జరిగితే తక్షణమే బహిర్గతం అవుతుందన్నారు. అందుకే ప్రతి బిఎల్వో జవాబుదారీగా ఉండాలన్నారు.వచ్చే నెల మూడో తేదీన మళ్ళీ సమావేశం ఉంటుందని, ఆ సమావేశానికి ప్రతి బిఎల్వో ప్రస్తుతం చెప్పిన సూచనలు పాటించి ప్రగతి చూపించాలని లేని పక్షంలో చర్యలు తప్పవన్నారు. నెలలో నాలుగైదుసార్లు మునిసిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎఇఆర్వోలతో, సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. సమావేశమందిరంలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్యను ఆదేశించారు. ప్రతి బిఎల్వోను ఆయా బూత్‌లలో ప్రగతిని అడిగి తెలుసుకొన్నారు. బిఎల్వోలు చెప్పే సమాధానాలతో ఓటు నమోదు అధికారి సంతృప్తి చెందలేదు. సమావేశంలో పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని తహాశీల్దార్లు ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, గోపాలకృష్ణ, రత్నం, పట్టణ ప్రణాళికాధికారి సాంబయ్య, ఎన్నికల డిప్యూటీ తహాశీల్దార్ సివిఎల్ ఫణికుమార్, సీనియర్ అసిస్టెంట్ ఆనందరావు, కంప్యూటర్ ఆపరేటర్లు సయ్యద్ లాల్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# బాధితుడికి రూ.11లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**రేపల్లెరూరల్, జూన్ 20, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆపదలోవున్నవారిని ఆదుకోవటంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుంటారని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు అన్నారు. మంగళవారం ఆయన స్వగృహంలో అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి రూ.11లక్షల రూపాయల సి.యం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సోషల్ మీడియాలో పనిచేస్తున్న కార్యకర్తలు ఎన్నికల ముంచుకొస్తున్న సందర్భంగా నిబద్ధతతో పనిచేయాలన్నారు. ఎవరైనా వైయస్ఆర్‌సిపిపై తప్పుడు మాటలు మాట్లాడినా నోరు అదుపులో పెట్టుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని మీ అందరికి అండగా ఉంటానని ఆయన తెలియచేశారు. సోషల్ మీడియాలో పనిచేస్తున్న కార ్యకర్తలు పోస్టులు పెట్టేడప్పుడు జాగ్రత్తగా పెట్టాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చిమటా బాలాజి, పట్టణ వైసిపి కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, నాయకులు పెద్దపల్లిజాన్‌హానుక్, దాసరి ఫల్గుణ తదితరులు పాల్గొన్నారు.

# దారుణహత్యకు గురైన అమరనాధ్ కుటుంబాన్ని ఆదుకోవటంలో అందరి స్పందన భేష్



**చెరుకుపల్లి, జూన్ 20, ప్రభాతవార్తః** మండలం ఉప్పాలవారిపాలెంలో ఉప్పాల అమరనాధ్ కుటుంబాన్ని ఆదుకోవటంలో ప్రభుత్వం ,పలువురు ప్రజా ప్రతినిధులు స్పందించిన తీరుపట్ల మండలంలోని పలువురు గౌడసంఘ నాయకులు పార్టీ శ్రేణులు హర్షంవ్యక్తంచేశారు. గంటల వ్యవధిలో నిందితులను పట్టుకోవటం, త్వరితగతిన మృతుని కుటుంబసభ్యులకు రూ.10లక్షలు ఆర్థిక సహాయం అందించటం, నివేశనస్థలం, ఉద్యోగ భద్రత హామీ ఇవ్వటం పట్ల ప్రభుత్వం ప్రజలసంక్షేమంపట్లచిత్తశుద్దితో ఉందని మండలంలోని పలువురు వైకాపా నాయకులు ఎంపి మోపిదేవి చొరవపట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వేసవిలో మూగ జీవాల సంరక్షణ

**రేపల్లెరూరల్, జూన్ 20, ప్రభాతవార్త :** వేసవి కాలంలో ఎండ వేడి అధికంగా ఉండటంతో మూగ జీవాలు నీటి కోసం తిరిగి నీరందక పడిపోవటం బాధాకరంగా ఉందని తహాశీల్దారు మల్లిఖార్జునరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ స్థానిక తహాశీల్దారు కార్యాలయ ఆవరణలో రహదారులపై తిరిగే మూగ జీవాలకు(ఆవులు) దాహార్తిని తీర్చేందుకు తొట్లు ఏర్పాటు చేశామన్నారు.

# అమరనాధ్ కుటుంబానికి ఇచ్చిన హామీలను అమలుచేయాలి

**చెరుకుపల్లి, జూన్ 20, ప్రభాతవార్తః** ప్రభుత్వం అమరనాధ్ కుటుంబానికి ఇచ్చిన హామీలను వెంటనేఅమలుపర్చాలని రాష్ట్ర ఐద్వా అధ్యక్షురాలు బి ప్రభావతి అన్నారు. మంగళవారం చెరుకుపల్లి గుళ్ళపల్లి, మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరనాధ్ హత్య కేసును ఫాస్ట్‌ట్రాక్‌కోర్టుకు అప్పగించి జస్టిస్‌వర్మ కమీషన్ సిఫారుసులమేరకు 40 రోజుల్లో నిందితులకు శిక్షపడేలా చూడాలన్నారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆమె కోరారు. ఐద్వా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌కుమారి మాట్లాడుతూ నేటి సమాజంలో పాఠశాల దశలో విద్యార్థులు ప్రతి ఒక్క తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని వారు సినిమాలు, టివి సీరియల్స్ అశ్లీలత, హత్యలు, వెబ్ సిరీస్‌లో చూపిస్తున్న అసభ్యకర సన్నివేశాలకు ఆకర్షితులుకాకుండా వారినెప్పుడూ సత్ప్రవర్తనతో నడుచుకునేవిధంగా గమనించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు పి మనోజ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సోదరభావంతో చదువుపట్ల శ్రద్దపెట్టి ఉన్నతస్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బొమ్మిడి ఆర్య, చెరుకుపల్లి మండల నాయకుడు కె శరత్, పలువురు పాల్గొన్నారు.



# బాలల సంరక్షణ మనందరి బాధ్యత



**చెరుకుపల్లి, జూన్ 20, ప్రభాతవార్తః** బాలల సంరక్షణ మనందరి బాధ్యత అని ౨ బత్తుల పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ బి శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు నిరోధించటం, బడిమానినపిల్లలను బడిలో చేర్చటం, బాల కార్మికులను సంరక్షించటం వంటి కార్యక్రమాలను కమీషన్‌ద్వారా నిర్వహించేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నదన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన కల్గిఉండి బాలల సంరక్షణకు మన వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తహాశీల్థార్ మల్లికార్జునరావు, ఎంఇఓ నవీన్‌కుమార్, ఐడిఇఓ వెంకటేశ్వరరావు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సుబ్బమ్మ, దనలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# 40మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్ల పంపిణీ

**తాడేపల్లి, జూన్ 20, ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన 15వ బ్యాచ్ మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు.దుగ్గిరాల మండలా నికి చెందిన 2వ బ్యాచ్ మహిళలు నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ పొందారు. కుట్టు మిషన్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ ఆధ్వర్యంలో మంగళవారం సర్టిఫికేట్లు,కుట్టుమిషన్లు పంపిణీచేశారు.15వ బ్యాచ్‌లో 60రోజుల పాటు శిక్షణ పొందిన 40మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.మహిళల అభ్యున్నతి కోసం, వారి జీవనోపాధి కోసం కృషిచేస్తున్న నారా లోకేష్‌కు కుట్టుమిషన్లు అందుకున్న లబ్దిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ రాష్ట్ర తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య మాట్లాడుతూ స్త్రీశక్తి సంక్షేమం పేరుతో నారా లోకేష్ అందిస్తున్న మిషన్లు ఆదాయమార్గంగాను,కుటుంబ అవసరాలను తీర్చేదిగాను ఉంటుందన్నారు.నియోజకవర్గంలో ప్రతి మహిళాభివృద్ధికి కృషిచేస్తున్న నారా లోకేష్‌ను వచ్చే ఎన్నికల్లో మహిళలందరూ కలసికట్టుగా గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మీ,తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి,మంగళగిరి నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,మంగళగిరి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ఊట్ల దుర్గా మల్లేశ్వరీ,దుగ్గిరాల మండల టిడిపి అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత,సారమేకల మాధవి,తదితర తెలుగు మహిళ నాయకులు పాల్గొన్నారు.



# నెంబర్ ప్లేటు లేని వాహనదారులకు పోలీసు కౌన్సిలింగ్



**తెనాలి,జూన్ 20, ప్రభాత వార్త :** వాహన దారులు విధిగా తమ వాహనాలకు నెంబరు ప్లేట్లు కలిగి ఉండాలని తనిఖీలు చేపట్టినప్పుడు బండికి సంబంధించిన రికార్డులన్నీ సక్రమంగా లేకుంటే అపరాధ రుసుములు చెల్లించక తప్పదని ఒన్‌టౌన్ సిఐ కె.చంద్రశేఖర్ హెచ్చరించారు. డిఎస్పీ బి.జనార్ధనరావు ఆదేశాల మేరకు మంగళవారం ఒన్‌టౌన్ పరిధిలో బోసురోడ్డులోని డైమెండ్ టీస్టాల్ సెంటర్‌లో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 9వాహనాలకు నెంబరు ప్లేట్లు లేవని, నాలుగు వాహనాలకు రికార్డులు చూపేందుకు లేవని నిర్ధారించి వారికి ఒన్‌టౌన్ సిఐ కె.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. మొదటిసారిగా హెచ్చరించి వదిలేస్తున్నామని వాహనదారులు విధిగా తమ వాహనాలకు విధిగా నెంబరు ప్లేట్లు అమర్చుకోవాలని, బండికి సంబంధించిన రికార్డులు వెంట ఉంచుకోవాలని, తనిఖీలో గుర్తించిన వాహనాల వాహనదారులు తక్షణమే తమ వాహనాలకు నెంబరు ప్లేట్లు వేయించాలని హెచ్చరించారు. మొత్తం 12ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో తనిఖీ చేయడం జరిగింది.

# బుర్రిపాలెంలో 2వ రోజు కొనసాగిన గడప గడపకు మన ప్రభుత్వం



**తెనాలి,జూన్ 20, ప్రభాత వార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు అందుతున్న సంక్షేమ పథకాల తీరు తెన్నులపై ప్రతి గడపకు వెళ్ళి వివరాలు సేకరించి ప్రభుత్వం అందిస్తున్న సేవలను వివరించి ప్రజల్లో మమేకం కావాలని చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండలంలోని బుర్రిపాలెం గ్రామంలో మంగళవారం 2వ రోజుగా ఎమ్మెల్యే శివకుమార్ గడప గడపకు కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రామంలోని ఎపికె కళ్యాణ మండపం వద్ద నుండి ప్రారంభమైన కార్యక్రమంలో ఎంపిపి చెన్నుబోయిన శ్రీనివాసరావు, ఎంపిటిసి గోపిశెట్టి రమాదేవి, వైఎస్ఆర్‌సిపి నాయకులు వెంట రాగా ఎమ్మెల్యే శివకుమార్ ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వము అందించని విధంగా ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అమలు విషయంలో చిత్తశుద్ధితో ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రతి గడపకు సంక్షేమం చేరవేయడంలో చేస్తున్న కృషిని వివరించారు. వివిధ పథకాల ద్వారా ప్రజలు లబ్ధిపొందుతున్న తీరును వివరించారు. ప్రధానంగా స్కూల్ విద్యార్థుల అవసరాల నిమిత్తం, వారి విద్య విధానాన్ని మెరుగు పరిచేందుకు నాడు నేడు పథకం ద్వారా స్కూళ్ళను అభివృద్ధి చేయడంతో పాటు పౌష్టికాహారం ఆహారం అందించే గోరు ముద్ద పథకం జగనన్న విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలు ప్రయోజనకరంగా ఉన్నాయని మరలా జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిని ప్రాధమిక దశలో గుర్తిస్తే వ్యాధి నివారణ సులభతరం

**క్షయవ్యాధి నివారణ కేంద్రం వైద్యాధికారి జీవనలత**



**కొల్లిపర,జూన్ 20 ప్రభాతవార్త:** క్షయవ్యాధిని ప్రాధమిక దశలో గుర్తిస్తే వ్యాధి నివారణ సులభతరం అవుతుందని క్షయవ్యాధి నివారణ కేంద్రం వైద్యాధికారి దర్శి జీవనలత అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో క్షయవ్యాధిగ్రస్తుల పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జీవనలత మాట్లాడుతూ క్షయవ్యాధిగ్రస్తులు వైద్యుల సలహాలను పాటిస్తూ మందులను వాడుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నారా భువనేశ్వరీ పుట్టినరోజు వేడుకలు

**మంగళగిరి, జూన్ 20, ప్రభాతవార్త :** తెదేపా జాతీయ అధ్యక్షులు,మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి,ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరీ జన్మదిన వేడుకలను మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలు,మహిళలకు పంచిపెట్టారు.నారా భువనేశ్వరీకి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ నారా భువనేశ్వరీకి హృదయపూర ్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పెద్దఎత్తున హాజరైన మహిళలు నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సందడి చేశారు.సైకోపోవాలి-సైకిల్ రావాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర ్భంగా తెలుగు మహిళలు మాట్లాడుతూ నారా భువనేశ ్వరీ ఎన్టీఆర్ ట్రస్టీగా వేల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతూ,ప్రతినిత్యం తన ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటూ తల్లిలాంటి ఆప్యాయతను చూపుతున్న నారా భువనేశ్వరీ దేవుడు ఆశీస్సులతో ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ప్రజలకు మరింత సేవ చేయాలని వారు కోరుకున్నారు.నారా భువనేశ్వరీ వివాద రహితంగా ఉంటూ జాతీయ అంతర్జాతీయ,రాష్ట్ర వ్యవహారాలతో నిత్యం బిజీగా ఉండే నారా చంద్రబాబు నాయుడు కు అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉంటూ విజయపథంలో పయనించేందుకు కారణమవుతున్నారని చెప్పారు.అదేవిధంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు కూడా దిశా నిర్ధేశం చేస్తూ అంతర్గతంగా నారా భువనేశ్వరీ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,పార్లమెంట్,నియోజకవర్గ,మండల,గ్రామ స్థాయి మహిళా నాయకులు పాల్గొన్నారు.



# ఆధునిక పోకడలతో ఆటో రంగం

**గుంటూరు విద్య, జూన్ 20, ప్రభాతవార్త :** 98కి పైగా దేశాల్లో ప్రాచుర్యం పొందిన హంగేరియన్ దిగ్గజం కీవే నుండి అన్‌ప్రెటెన్షియస్ ఎస్ఆర్ 125 ఉన్నాయి.కీవే ఎస్ఆర్ 125 ఇప్పటికే విక్రయంలో ఉండగా కీవే ఎస్ఆర్ 250యొక్క డెలివరీలు జూన్ 17నుంచి ప్రారంభమవుతాయని సంస్థ ప్రతినిధి పేర్కొన్నారు.అదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా కూడా ఈ ఏడాది చివరినాటికి రెండు నియో-రెట్రో రైడ్‌లను స్థానికీకరించాలని యోచిస్తున్నట్లు పేర్కొన్నారు.

# స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ క్షుణ్ణంగా తనిఖీ జరపాలి

**గుంటూరు విద్య, జూన్ 20, ప్రభాతవార్త :** జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ళ సురేష్ మంగళవారం రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ ను కలసి వినతిపత్రం అందజేశారు.స్కూల్స్ ,కళాశాలలు పున:ప్రారంభం అయిన దృష్ట్యా విద్యార్థుల ట్రావెలింగ్ కి ఉపయోగించే వాహనాలను తనిఖీ చేసి విద్యార్థులకు సౌకర్యవంతమైన సురక్ష ప్రయాణం కల్పించాలని ఆయన కోరారు.స్కూల్ యాజమాన్యానికి ఖచ్చితమైన నియమనిబంధనలు జారీ చేయాలని అధికారులను కోరారు.ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందిన వాహనాలను మాత్రమే అనుమతించాలని కోరారు.పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించే వాహనాలను వెంటనే సీజ్ చేయాలని అలాంటి స్కూల్ యాజమాన్యం పైన పటిష్టమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమానికి నగర ఉపాధ్యక్షుడు కొండూరు కిషోర్‌కుమార్,నగర ప్రధాన కార్యదర్శులు ఏడ్ల నాగ మల్లేశ్వరరావు,కటకంశెట్టి విజయలక్ష్మీ,నగర కార్యదర్శి బండారు రవీంద్ర,తోట కార్తీక్,పి.కోటేశ్వరరావు,పులిగడ్డ గోపి,48వ డివిజన్ అధ్యక్షులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ వ్యవసాయ పరిశ్రమ ఎనలేనిది

**గుంటూరు విద్య, జూన్ 20, ప్రభాతవార్త :** భారతీయ వ్యవసాయ రసాయన పరిశ్రమలో ప్రధాన సంస్థల్లో ఒకటైన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ భారతదేశంలో ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్10శాతం, డైఫెనోకోనజోల్ 12.5శాతం,సల్ఫర్ 3శాతం స్కాండియంను తయారుచేసిన మొదటి భారతీయ వ్యవసాయ రసాయన సంస్థగా ఏర్పడిందని,ఉత్పత్తి ని జూలైలో ట్రైకలర్ బ్రాండ్ పేరుతో విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని,ఇది తమ పేటెంట్ ఉత్పత్తి అవుతుందని ఆగ్రోలైఫ్ లిమిటెడ్ ఎండి విమల్‌కుమార్ తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## తహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వేపై సమీక్ష



**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** పట్టణంలో తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం జాయింట్ కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్ భూముల రీ సర్వేపై సమీక్ష నిర్వహించారు. అదేవిధంగా బైపాస్‌కు సంబందించి 167-ఎ లో భూసేకరణ తదితర అంశాలను, భూసర్వే రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా పట్టణం లోని 17వ సచివాలయంలో తనిఖీలు నిర్వహించారు. సచివాలయంలో జగనన్న సురక్ష, ఓటర్లజాబితాకు సంబందించి తగు సూచనలు,సలహాలు చేశారు. ఈ కార్య క్రమాలలో తహసిల్దార్ జి సుజాత, డిపూ ్యటి తహసిల్దార్ రవికుమార్ సచివాలయ ఆడ్మిన్‌లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అమర్నాథ్‌ని చంపినవారిని కఠినంగా శిక్షించాలి

**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలంలో ఇటీవల 10వ తరగతి చదువుతున్న ఉప్పాల అమర్నాథ్‌ని చంపిన వారిని కఠినంగా శిక్షించాలని బీసి సంక్షేమ సంఘ నాయకులు డిమాండ్‌చేశారు. సోమవారం రాత్రి ఈ మేరకు పట్టణంలోని బీసి సంక్షేమ సంఘ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు బీసి సంక్షేమ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు కాకుమాను రమేష్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన బీసి సంక్షేమసంఘం పల్నాడుజిల్లా అధ్యక్షుడు యామా మురళి మాట్లాడుతూ అమర్నాద్‌ను అగ్రవర్ణానికి చెందిన కొంతమంది కాపుకాసి పెట్రోలుపోసి చంపారని, అమర్నాథ్ చావుకు కారకులైన వారికి వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్‌చేశారు. అదేవిధంగా బీసిలకు బలమైన అట్రాసిటి చట్టం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఎం రాధాకృష్ణ, జనసేన పార్టీ తోట రాజారమేష్, విసికె పార్టీ ఇంచార్జి వంజా ముత్తయ్య, పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు బి ప్రసాద్, సింగరయ్య, దాసరి శ్రీను, డి వెంకట్రావు, రూపేష్ గౌడ్, ఆంజనేయులు సీనియర్ బీసి నాయకులు పాల్గొని ప్రసంగించారు.



## పోలాసు నరసింహరావు భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** పురుషోత్తమపట్నం వాస్తవ్యులు మాజీ కౌన్సిలర్ బత్తినేని లక్ష్మీదేవి సోదరుడు పోలాసు నరసింహరావు ఈ రోజు ఉదయం మరణించారు. కాగా శాసనమండలి సభ్యుడు, కృష్ణ,ఎన్టీఆర్,గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ మంగళవారం పురుషోత్తమపట్నంలోని నరసింహరావు ఇంటికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అరి ్పంచారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి జానకిపతి, గిరి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పుట్టినరోజు పురస్కరించుకొని పట ్టణంలో సాయి ప్రశాంతి వృద్ధాశ్రమం లోమంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని వైసిపి పట్టణ అద్యక్షుడు పఠాన్ తలహాఖాన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 15వఆర్థిక సంఘం సభ్యుడు కోట్యా నాయక్, కౌన్సిలర్ పార్వతి, బండారు జయ, సాపా సైదావలి, యదాల సుజాత, శొంఠి శ్రీను, మోషే,ప్రసాద్, అంజిరెడ్డి తదితర నాయకులు పాల్గొని కెక్ కట్‌చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సహాయం



**నాదెండ్ల,జూన్20,ప్రభాతవార్త:** మండలంలోని కనపర్రు గ్రామ పంచాయితికి చెందిన మైనంపాడు గ్రామానికి చెందిన వున్నూరుబుడే కుమార్తె సైదా వివిహాఖర్చుల నిమిత్తం జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ ్వర్యలో మంగళవారం రూ10వేలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్‌సైదా అందచేశారు. అదేవిధంగా గ్రామంలో ప్రమాదవశాత్తు వెన్నుముక దెబ్బతిని మంచంలో ఉంటున్న షేక్ మహబూబ్ సుభానిని జాన్‌సైదా పరామర్శించి రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో చల్లా యజ్ఞేశ్వరరెడ్డి, వైఎస్ కరిముల్లా, వైసిపినాయకులు ముగ్దుమ్,వైఎస్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డుకు ఎంఆర్ ఫౌండేషన్ రూ50వేలు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఉయ్యాల ఆశీర్వాదం క్యాన్సర్‌తో పోరాడుతూ గుంటూరు లోని ఒమేగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వారి కుటుంబం ఆర్థిక పరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హోంగార్డు సంక్షేమ సంఘం నాయకులు ఎంఆర్‌ఫౌండేషన్ ఛైర్మన్ మల్లెల రాజేష్‌నాయుడి దృష్టికి తీసుకువెళ్లారు. మానవతా దృక్పదంతో స్పందించిన రాజేష్‌నాయుడు రూ 50వేలు మంగళవారం ఫౌండేషన్ నాయకుల ద్వారా గుంటూరులోని ఒమేగా ఆసుప త్రికి వెళ్లి ఆశీర్వాదం ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకొని వారి కుటుంబసభ ్యలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని ఆశీర్వాదం భార్య కుమారి, కుమారుడు త్రినాథ్‌లకు అందచేశారు. ఈ సందర్భంగా వారు మల్లెల రాజేష్‌నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ యూనిట్ ఇన్‌చార్జి శ్రీనివాసరావు, హోంగార్డ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ ముబీన్ అహ్మద్, ఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు కోట నాగపూర్ణచంద్రరావు, కుప్పల అనంత నాగేశ్వరరావు, రావుల సీతయ్య, గాయాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ ఛైర్మన్ రఫానికి వినతిపత్రం అందజేత



**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** పట్టణంలోని పెదనందిపాడు రోడ్డులో గల రైస్‌మిల్లుల నుంచి వచ్చే కాలుష్యం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కౌన్సిలర్ ద్వారా మున్సిపల్ చైర్మన్‌కు పిర్యాదు అందింది. మంగళవారం రైస్‌మిల్లులు యజ మానులు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానిని కలిసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా తగు చర్యలు తీసుకుంటామని చైర్మన్‌కు తెలిపారు.

## టిడ్కో గృహాలలో సకల సదుపాయాలు



**చిలకలూరిపేటటౌన్,జూన్20,ప్రభాతవార్త:** పట్టణంలోని 52 ఎకరాలలో ఉన్న టిడో ్కగృహాలలో అన్ని సదుపాయాలు కలవని లబ్దిదారులకు తెలియచేసి వారు తమ తమ ఇండ్లలో చేరేందుకు వారికి సమాచారం ఇవ్వవలసినదిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని కోరారు. మంగళవారం కౌన్సిల్ హాల్‌లో ఎర్పాటుచేసిన మెప్మా వారి ద్వారా ఆర్పీలకు ఎర్పాటుచేసిన సమావేశంలో ఛైర్మన్ రఫాని పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రఫాని మాట్లాడుతూ టిడ్కో గృహాలలో అన్ని సదుపాయాలు కలవని లబ్దిదారులకు తెలియచేయాలని, వారు ఈ నెలాఖరులోపు వారి వారి ఇండ్లకు వెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆర్పిలను, సిఓలను చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఎంఎం మాలతీ, అధికారులు, డిఈ తోట వెంకటరమణ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకంపై శిక్షణ తరగతులు



**నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలో జగనన్న సురక్ష పథకంపై శిక్షణ తరగతులను స్దానిక మునిసిపల్ ట్రావలర్స్ బంగ్లాలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి మునిసిపల్ కమీషనర్ యం రామ్మోహన్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాంప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు వాటికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకై తగిన విధంగా ఉండాలని సూచించారు. సచివాలయ సెక్రటరీలు, వార్డు వాలంటీర్స్ ఆయా పథకాలను తెలుసుకుని ప్రజలకు తగిన సమయంలో అందించాలని తెలిపారు. జగనన్న సురక్ష పథకం పై ఈ సందర్భంగా జేసి శ్యాంప్రసాద్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కమీషనర్ రామ్మోహనరావు, ఎంఈ శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

## టిడిపినే టిడ్కో ఇళ్లు నిర్మించింది

**: డాక్టర్ అరవిందబాబు**

**నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త :** టిడిపి హాయంలో ఇళ్లు నిర్మించటం జరిగిందని, అధికార పార్టీ వారు ఎటువంటి ఇళ్లు కట్టలేదని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. మంగళవారం టిడిపి ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్లు వారు పరిశీలించి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూ కోర్టు పరిధిలో ఉన్న ఇళ్లను ఏ విధంగా ప్రభుత్వ పెద్దలు పంపిణీ చేసారని ప్రశ్నించారు. టిడిపి అధికారంలోకి రాగానే అసలైన లబ్దిదారులకు ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇళ్లు లబ్దిదారులకు ఇవ్వటం కోర్టు ధిక్కరణ క్రిందకు వస్తుందని పేర్కొన్నారు.తమ హాయంలో నిర్మించిన వాటికి వారు రంగులు వేసుకున్నారని విమర్శించారు. గతంలో కోర్టు అసలైన లబ్దిదారులకు ఇళ్లు కేటాయించాలని అధికారులకు నోటీస్‌లు పంపించిందని తెలిపారు. టిడిపికి ప్రజలు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవిందబాబు కోరారు. కార్యక్రమంలో నాయకులు కోటేశ్వరరావు, వేల్పుల సింహాంద్రి, కోటి సుబ్బారావు, కుమ్మెత కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో గంజాయి సంస్కృతి పోతేనే ఆడ బిడ్డలకు రక్షణ

**: జీవి ఆంజనేయులు**



**నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గంజాయి సంస్కృతి పోతేనే ఆడబిడ్డలకు రక్షణ ఉంటుందని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడారు. గంజాయిని అరికట్టేందుకు ఉక్కు సంకల్పంతో పార్టీ కృషి చేస్తుందన్నారు. గంజాయి పండించే వారిని తాగే వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేసారు. ఇటువంటి వారిని రోడ్లపై తిరగనివ్వవద్దని పేర్కొన్నారు. విశాఖలో అధికార పార్టీ ఎంపీ కుటుంబం కిడ్నాప్ జరిగితే సామాన్యులకు రక్షణ ఎలా ఉంటుందని ప్రశ్నించారు. ఏపీలో ఉండలేమని ఎంపీనే హైదారాబాద్‌కు వెళ్లి పోయారని జివి ఆంజనేయులు అన్నారు. తెలుగుదేశం అధికారంలోకి రాగనే పక్కా ప్రణాళికతో గంజాయి సరఫరాపై ఉక్కుపాదం మోపుతామని , పోలీస్‌లు స్పందించి చర్యలు తీసుకోవాలని జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు డిమాండ్ చేసారు.

## విద్యుత్ చట్టంకు వ్యతిరేకంగా నిరసన

**నకరికల్లు, జూన్ 20 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ విద్యుత్ రంగంలో మార్పులు చేస్తూ చేసిన చట్టంకు వ్యతిరేకంగా, ప్రజలపై విద్యుత్ భారాలకు నిరసన తెలుపుతూ సిపియం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు విజయకుమార్, ఈపూరి అప్పిరెడ్డి, కోటేశ్వరరావు, రామాంజినాయక్, షేక్ మునీర్, గాడిదమళ్ళ పిచ్చారావు, చిన్నా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడారు. రాష్ట్రానికి బిజెపి తీవ్ర అన్యాయం చేస్తుందని తెలిపారు. అదే విధంగా రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలు కనీసం తాళాలు సైతం తీయటంలేదని తెలిపారు. కౌలు రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిర్వహించే పోరాటాలకు సిపియం తన వంతుమద్దతు తెలుపుతుందని నాయకులు పేర్కొన్నారు.

## తెలుగు-కన్నడ కవితా గోష్ఠికి గుండాల రాకేష్ ఎంపిక



**నరసరావుపేట టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :** మైసూర్‌లో జరిగే తెలుగు-కన్నడ కవితా గోష్ఠికి పట్టణానికి చెందిన గుండాల రాకేష్ ఎంపికయ్యారు.శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో జూన్ 25న జాతీయ స్దాయిలో ఈ కార్యక్రమం జరుగు తుందని ఈ సందర్భంగా రాకేష్ తెలిపారు. దేశ వ్యాప్తంగా 120మంది కార్యక్ర మానికి ఎంపికయ్యారని తెలిపారు. తనపై విశ్వాసంతో ప్రధాన బాధ్యతలను అప్పగించడం సంతోషమని పేర్కొన్నారు. ఛైర్మన్ కె ప్రతాప్, కొల్లి రమావతి, ఈశ్వరీ భూషణం తదితరులకు గుండాల రాకేష్ కృతఘ్నతలు తెలిపారు.

## ఇంటర్‌తో హెచ్‌సిఎల్ సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు

**నరసరావుపేట టౌన్, జూన్ 20 ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వ ఆధ్వర్యంలో సియం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఇంటర్‌తో హెచ్‌సిఎల్‌సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రతినిధులు తెలిపారు. మంగళవారం నైపుణ్యాభివృద్ధి సంస్ద జిల్లాఅధికారి కె సంజీవరావు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. తమ నైపుణ్యాభివృద్ధి సంస్ద ఇంటర్ బోర్డుసంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు. మొత్తం 27మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వారిలో 7గురు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. హెచ్‌సిఎల్ సంస్దకు ఎంపికైన విద్యార్థులను అధికారి కె సంజీవరావు, కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు అభినందించారు.



## ఘనంగా తారక్‌నాథ్ వర్ధంతి

**గురజాల, జూన్ 2న ప్రభాతవార్తః** పట్టణంలోని వృద్ధాశ్రమంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి తారక్‌నాథ్ వర్ధంతిని స్ధానిక ఎస్‌బీఐ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. ఎస్‌బీఐ మేనేజర్ కిరణ్‌కుమార్ మహాపాత్రో మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగుల సంక్షేమానికి తారక్‌నాథ్ విశేషంగా కృషి చేశారన్నారు. అనంతరం వృద్ధులకు అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమంలో రవిబాబు, వెంకటేష్, షఫీ, నరేంద్ర, మహేష్, అనురాధ, శ్రీనివాస్, శేఖర్, రవిరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెదకంచర్లలో గడప-గడపకు మన ప్రభుత్వం



**వినుకొండ,జూన్20,ప్రభాతవార్త:** మండలంలోని పెదకంచర్ల గ్రామంలో నిర్వహించిన గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి ద్వారా పొందిన లబ్దిని తెలియజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తు_న్న ప్రభుత్వం సీఎం జగనన్నది అని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**పెదకూరపాడు, జూన్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని బలుసుపాడు గ్రామంలో మంగళవారం శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో వేద పండితులు పవన్‌శర్మ పాల్గొని ఉదయం 6 గంటలకు గణపత ఊజతో ప్రారంభించి పంచామృత అభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆంజనేయస్వామికి ఆకు పూజ నిర్వహించి భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేకంగా మల్లెపూలతో అలంకరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. ప్రత్యేక పూజలకు హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు.

## ఘనంగా వేమన యోగి జయంతి



**పెదకూరపాడు, జూన్ 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని 75 తాళ్ళూరు గ్రామంలో మంగళవారం వేమన యోగి జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో ఆధ్యాత్మిక గురువులు కవీశ్వరానంద స్వామి పాల్గొని వేమన యోగ ఆణిముత్యాలు, పద్యాలు వేల మందికి ఆదర్శంగా ప్రతి మనిషి జీవితానికి తోడ్పడే విధంగా మనిషిలో మార్పు ఆధ్యాత్మిక చింతన పొందాలంటే వేమన యోగి పద్యాలు పఠనం చేయాల్సి న అవసరం ఉందన్నారు. అనంతరం వేమారెడ్డి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు వేమన యోగి రచించిన పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొల్లి బ్రహ్మరెడ్డి, సిగ్గ వెంకటేశ్వరరావు, మహాలక్ష్మి సీతమ్మ, ముసలయ్య, సామ్రాజ్యం, నారాయణరెడ్డి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉంగుటూరులో రాత్రి వేళల్లో మట్టి తవ్వకాలు

**అమరావతి, జూన్ 20 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఉంగుటూరు గ్రామంలో మైనర్ ఇరిగేషన్ పరిధిలో ఉన్న చెరువులో అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. 126 ఎకరాల విస్తీర్ణం గల చెరువులో స్థానిక నాయకులు రాత్రి వేళల్లో 20 నుంచి 30 ట్రాక్టర్ల సహాయంతో నెమలికలు, ఉంగుటూరు గ్రామాలకు, పంట పొలాలకు, ప్రైవేట్ స్థలాలకు 6 నుంచి 700 వరకు మట్టిని అమ్ముకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక వైకాపా నాయకుని అండ దండలతో ఇష్టారాజ్యంగా మైనింగ్ మాఫియా చేస్తున్నారని ప్రజలు తెలిపారు. ట్రాక్టర్ల శబ్దానికి గ్రామంలోని ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా పోతుందని ప్రజలు తెలిపారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ప్రజలు అంటున్నారు. రాత్రి అయితే చెరువులో జేసిబిలు, ప్రొక్లైన్లతో వేల ట్రక్కుల మట్టి చుట్టుపక్కల గ్రామాలకు తరలి వెళ్తుందని ప్రజలు తెలిపారు. మైనింగ్, రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు నిద్రావస్థలో ఉన్నారన్నారు. అధికారపార్టీ నాయకులకు అధికారులు కొమ్ముకాస్తూ మామూళ్ళ మత్తులో విధులను నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రజలు అంటున్నారు. రాత్రి అయితే మైనింగ్ మాఫియా కొందరు యువతను మద్యం తాపించి ప్రశ్నించే వారిపై దౌర్జన్యానికి దిగ్గేందుకు రౌడీయిజం చేపిస్తున్నారని, అక్రమ మైనింగ్‌ను ప్రశ్నిస్తే ఎంతటివారినైనా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు యువతను పెడదారి పట్టించే విధంగా వైకాపా నాయకులు మద్యానికి బానిస చేసి అక్రమమైనింగ్‌కు కారణమవుతున్నారన్నారు. వాటర్ ట్యాంక్ సమీపంలో ఉండి అడిగిన వారిని సమీపంలో సంచరించి వారిని భయభ్రాంతులకు గురి చేసేలా మైనింగ్ మాఫియా దళం తయారైందని, అక్రమంగా తరలిస్తున్న మట్టిని నిలుపుదల చేసి, సంబంధిత నాయకులపై, అధికారులపై చర్యలు తీసుకోవాలని రెవిన్యూ, మైనింగ్, ఎస్ఈబి అధికారులను కోరారు.



## నేడు అంతర్జాతీయ యోగ దినోత్సవం



**అచ్చంపేట, జూన్ 20 ప్రభాతవార్త :** అంతర్జాతీయ యోగ దినోత్స వం సందర్భంగా ఆదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఇన్‌చార్జి హెచ్‌ఎం మల్లికార్జునరావు ప్రారంభించారు. యోగా మాస్టారు ఎ.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయురాలు డాక్టర్ ఆలపాటి సుజాత సహకారంతో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు యోగా వలన కలిగే ఉపయోగాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా మాస్టార్ కోటేశ్వరరావుతో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆది పురుష్ చిత్రాన్ని చిన్నారులతో కలిసి తిలకించిన కలెక్టర్ శివశంకర్



**నరసరావుపేట, జూన్ 20 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ మంగళవారం ఆదిపురుష్ చిత్రాన్ని చిన్నారులతో కలిసి తిలకించారు. పట్టణంలోని వి సెల్యులాయిడ్ సినిమా హాల్‌లో అనాధబాలలు, వృద్ధాశ్రమంలోని వృద్ధులు, ప్రభుత్వ బడి పిల్లలతో కలిసి ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ సుమారు రూ.500కోట్లతో ప్రభాస్ హీరోగా నిర్మించారని తెలిపారు. ఈ సినిమాను ఫ్రీ షోఇచ్చేందుకు ముందుకు వచ్చిన విజేత సినిమా హాల్ యాజమాన్యంను కలెక్టర్ అభినందించారు. అనాథ బాలలు, వృద్ధులు ఈ సినిమాను చూసి సంతోషం వ్యక్తం చేసారని కలెక్టర్ ఎల్ శివశంకర్ తెలిపారు.

## అక్రమ సంబంధం గురించి ప్రశ్నించినందుకు తనపై అసభ్య పదజాలంతో దూషణకు దిగారని ఫిర్యాదు

**యడ్లపాడు, జూన్ 20, ప్రభాతవార్త :** అక్రమ సంబంధం గురించి ప్రశ్నించినందుకు తనపై అసభ్య పదజాలంతో దూషణకు దిగారని స్ధానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు జరిగింది. కేసుకు సంబంధించి స్ధానిక ఎస్సై పైడి రాంబాబు వివరిస్తూ గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ఉయ్యాల రమాదేవికి, ఉసపర్తి కోటయ్యకు గత 25సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, అయితే వీరికి ఇరువురు అడ సంతానంలో ఒకరికి వివాహం జరిగిందని, అయితే గత రెండు సంవత్సరాల నుండి తన భార్యతో గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అక్రమ సంబంధం పెట్టుకోవటం పై భార్యను నిలదీయ్యాగా తను ఎదురు తిరగటం ఇరువురి మధ్య మనస్పర్థలు రావటంతో భార్య అలిగి పుట్టిల్లు అయిన పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి రావటం జరిగిందన్నారు. అయితే పుట్టింటికి వచ్చినా భార్య అక్రమ సంబంధం జరుపుతుందని తెలుసుకొని గ్రామానికి వచ్చి వారు ఉన్న ప్రాంతములో ఇద్దరిని పట్టుకొని ప్రశ్నించగా అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తి నన్ను ప్రత్తిపాడురా అక్కడ నీసంగతి చూస్తా అంటూ కులదూషణ చేస్తూ అతనిని ధూషించాడని ఫిర్యాదుచేయటం జరిగిందన్నారు. అతని ఫిర్యాదు అదారంగా కేసు నమోదుచేయటం జరిగిందని తెలిపారు.

# నారా భువనేశ్వరి సేవలు శ్లాఘనీయం

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** సమాజానికి నారా భువనేశ్వరి అందిస్తున్న సేవలు అనన్యం, శ్లాఘనీయం అని మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళవారం ప్రత్తిపాటి నివాసంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి



పుల్లారావు తన నివాసంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్పాటుచేసిన భారీ కేక్‌ను నియోజకవర్గ టిడిపి నాయకులు, మహిళామణులు, కార్యకర్తల సమక్షంలో కట్‌చేసి నారా భువనేశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనేశ్వరి పేద ప్రజలకోసం ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు, హెరిటేజ్ ఫుడ్స్ ద్వారా ఎంతోమందికి ఉపాధి కల్పిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవే పరమావధిగా సేవలు చేస్తూ మన్ననలు పొందుతున్నారని, ప్రకృతి వైపరిత్యాలు, ఇతర విపత్కర పరిస్థితులలో ప్రజలకు అండగా ఉంటున్నారని, ఎంతోమందికి ఉచిత విద్య అందిస్తూ భావితరాల భవిష్యత్తుకు బంగారుబాటలు వేస్తున్నారన్నారు. నారా భువనేశ్వరి అష్టైశ్వర్యాలతో నిండునూరేళ్లు ఉండాలని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. అనంతరం గడియారస్థంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న క్యాంటిన్‌లో నిరుపేదలకు, వలస కార్మికులకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ముఖ్యనాయకులు, పార్టీ నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి కౌన్సిలర్లు, గ్రామ, వార్డు, అధ్యక్ష,కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొనా న్నరు.

# తెదేపాతోనే బీసిలకు గుర్తింపు

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట,జూన్20,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీతోనే బీసిలకు గుర్తింపు, భరోసా లభిస్తుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మంగళ వారం పండరీపురంలోని తన నివాసం లో బీసిసెల్ ఆధ్వర్యంలో బీసీల భరోసాబాట కరపత్రాలను బీసి నాయకులతో కలసి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గా లకు



గుర్తింపునిచ్చి బీసి వర్గాలకు ఆర్థిక, రాజకీయ, సామాజికపరంగా ప్రాధాన్యత కల్పించింది తెలుగుదేశం పార్టీనే అని ప్రత్తిపాటి తెలిపారు. బీసిల సంక్షేమాన్ని వైకాపా ప్రభుత్వం విస్మరించిందని, నామమాత్ర పదవులను కట్టబెట్టి కపట ప్రేమ కనపరుస్తుందని అన్నారు. బీసీలను విడగొట్టి 54 కార్పోరేషన్లు ఎర్పాటుచేసి వాటికి నిధులు కానీ బడ్జెట్‌కానీ కేటాయించక అలంకారప్రాయంగా మార్చారని విమర్శించారు. జగన్ పాలనలో బీసిలకు మొండిచేయి చూపారని, బీసిలపై భౌతికదాడులు, ఆస్తుల ధ్వంసం చేయడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. గడిచిన నాలుగేళ్లలో బీసీలలో ఉన్న చేతివృత్తుల వారికి రుణాలు కూడా ఇవ్వలేదన్నారు. వైకాపా నేతలు బీసిలను అణగద్రొక్కుతున్నారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. టిడిపి హయంలో కలు వృత్తులు వారికి ఆదరణ పథకం ద్వారా పనిముట్లు పంపిణీచేసి ఆదుకున్నామని, బీసీల కోసం టిడిపి అమలుచేసిన పథకాలను వైకాపా ప్రభుత్వం ఆపివేసిందన్నారు. ఈ అరాచక ప్రభుత్వాన్ని సాగనంపటానికి బీసీలు ఏకం కావాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి రాగానే బీసిల రక్షణ కోరకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసి నాయకులు, పార్టీలో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

# నేడు విద్యార్థులకు ఆర్థిక విద్యపై ప్రత్యేక క్విజ్ పోటీలు

**యడ్లపాడు, జూన్ 20, ప్రభాతవార్త :** విద్యార్దులకు అర్దిక విద్యపై అవగాహన పెంచే లక్ష్యంతో బుధవారం ఉదయం 9గంటలకు మండల కేంద్రమైన యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదివే 8,9,10తరగతుల విద్యార్దులకు గ్రూపుకు ఇద్దరు చొప్పున టీములు చేసి 20ప్రశ్నలపై మండలస్దాయి క్విజ్ పోటీలు నిర్వహించటం జరుగుతుందని పాఠశాల హెచ్ఎమ్ జి విజయభారతి తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన పాఠశాల టీములకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల పురస్కారము అందజేయబడుతుందన్నారు. ఈ పోటీలలో అర్‌బిఐ ప్రతినిధిగా స్దానిక యూనియన్ బ్యాంకు వారిచే జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ అధ్వర్యంలో నిర్వహించటం జరగుతుందన్నారు. పాల్గొన్న విద్యార్దులకు సర్టిఫికెట్ ఇవ్వబడును. కావున మండలంలోని అందరూ జెడ్పీ పాఠశాల విద్యార్దులు పాల్గొనవల్సిందిగా తెలియజేయటం జరిగిందన్నారు.

# వైభవంగా శ్రీ జగన్నాధస్వామి రధోత్సవం

**గుంటూరు కల్చరల్, జూన్ 20, ప్రభాతవార్త :**

ఒరిసా ్స రాష్ట్రంలోని పూరీ జగన్నాథ రథయాత్రను పురస్కరించుకొని గుంటూరు నగరం



కొత్తపేటలోని శ్రీజగన్నాథస్వామి దేవస్థానంలో మంగళవారం రాత్రి 7.00లకు బలభద్ర సుభద్ర సమేత శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవం గుంటూరు నగరంలో నిర్వహించడమైంది.కార్యక్రమాన్ని దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ కార్యనిర్వహణాధికారి డి.శ్రీనివాసరావు దేవస్థానం చైర్మన్ జయప్రకాష్‌రెడ్డి ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు.కార్యక్రమంలో గుంటూరు నగరంలోని ఒరిస్సా రాష్ట్రానికి చెందిన భక్తులు,ధర్మకర్తల మండలి సభ్యులు విశాలాక్షి,వెంకట జ్యోతి,నరేష్‌కుమార్ రామకోటేశ్వరరావు,వెంకటరత్నం,శ్రీనివాసులు,అనిత,శివకుమారి,దేవస్థానం అర్చకులు,అయ య్యప్ప సిబ్బంది పాల్గొన్నారు.

# రేష్మికి కాంస్య పతకం

**గుంటూరు స్పోర్ట్స్, జూన్ 20, ప్రభాతవార్త :**

ఒడిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో ఈనెల 15-19వ తేది వరకు జరిగిన 62వ జాతీయ అంతరాష్ట్ర అథ్లెటిక్ పోటీల్లో గుంటూరుకు చెందిన కె.రష్మీ మహిళల జావలిన్‌త్రో ఈవెంట్‌లో 50.94మీటర్లు దూరం విసిరి కాంస్య పతకం సాధించినట్లు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు



జిల్లా కార్యదర్శి జి.వి.ఎస్.ప్రసాద్ తెలిపారు.రేష్మి గతంలో గుజరాత్‌లో జరిగిన 36వ జాతీయ క్రీడల్లో రజత పతకం సాధించింది.కె.రేష్మి జాతీయ పోటీల్లో పాల్గొనడానికి స్పాన్సర్ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు వారికి కృతజ్ఞతలు తెలిపారు.జాతీయ పోటీల్లో కాంస్య పతకం సాధించినందుకు జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యవర్గం,డిఎస్‌ఆర్ ఫ్రెండ్స్ సర్కిల్,రోటరీ క్లబ్,డిపిఎస్ డైరెక్టర్ చుక్కపల్లి రాకేష్,రేమాండ్స్ షోరూమ్ అధినేత టి.అరుణకుమార్‌లు,అథ్లెటిక్స్ సంఘం ఉపాధ్యక్షుడు,సహస్ర ఆర్థో న్యూరో క్లినిక్ అధినేత డాక్టర్ ఎం.శివకుమార్,చైర్మన్ జి.శేషయ్య,రోటరీ డైరెక్టర్ పి.ఆర్.అంకాల సుబ్బారావులు అభినందనలు తెలిపారు.

# వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి అన్ని అనుమతులు సిద్ధం

**మాచర్ల, జూన్ 20 ప్రభాతవార్త:** వరికపూడిశెట ప్రాజెక్ట్ నిర్మాణానికి అన్ని అనుమతులు సిద్ధంగా ఉన్నాయని, జూలై మొదటి వారంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం ఆయన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో కలిసి వెల్దుర్తి మండలంలో నిర్మించనున్న వరికపూడిశెల ప్రాజెక్ట్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ఎన్నో యేళ్ల కలగా మిగిలిన వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ పనులు తొందరలోనే ప్రారంభమవుతాయన్నారు. ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే పీఆర్కేలు ఈ ప్రాజెక్ట్ కోసం చేసిన కృషి అసాధారణమన్నారు. వీరికి ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులు మంజూరు జాప్యం వలన ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం అన్ని అనుమతులతో సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం అన్నింటిని నెరవేర్చామన్నారు. వరికపూడిశెల నిర్మాణ పనులు కూడా అతి త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ శివశంకర్, మాచర్ల మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి అంబటి, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే పీఆర్కే

# మెగా జాబ్‌మేళాకు ఏఎన్‌యు ముస్తాబు

**- ఉద్యోగాల కల్పన వర్సిటీ బాధ్యత : వీసి రాజశేఖర్**

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్19,ప్రభాతవార్త:** ఏఎన్‌యులో ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు వర్సిటీ ముస్తాబౌతుంది. ఈ జాబ్‌మేళాకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. జాబ్‌మేళాకు యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, ఇతర కళాశాలల్లో చదువుకున్న వారు అర్హులని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ వెల్లడించారు. శ్రీకాకుళం నుంచి కడప వరకు ఎవరైనా ఉద్యోగాలకు అర్హులుంటే ఏఎన్‌యు నిర్వహిస్తున్న జాబ్‌మేళాలో పాల్గొనాలని సూచించారు. డిగ్రీ, పీజీ, టెక్నికల్, నాన్ టెక్నికల్, కొత్త ఉద్యోగాలు కోరుకునేవారు, అనుభవం ఉన్నవారు సైతం జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునని వీసి తెలిపారు. జాబ్‌మేళాకు ప్రతిష్టాత్మక కంపెనీలు, సంస్థలు, ఇండస్ట్రీలు రానున్నాయని



పేర్కొన్నారు. జాబ్‌మేళాకు సంబందించిన ఏర్పాట్లపై అతిధి అధ్యాపకులు, కాంట్రాక్ట్ టీచర్లతో జాబ్‌మేళా కన్వీనర్,హెచ్ఆర్‌డి డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వీసి మాట్లాడుతూ గతేడాది రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళా ఎంతో విజయవంతం అయ్యిందని అందుకు సహకరించిన ప్రతీ అధ్యాపకునికి అభినందనలు తెలిపారు. రానున్న రెండు రోజుల్లో యూనివర్సిటీ నిర్వహించే మెగాజాబ్‌మేళాకు కూడా విజయవంతం చేయాలన్నారు. అందుకు ప్రతీ ఒక్క అధ్యాపకుడు తనకు అప్పగించిన విధులను నిర్వహించాలని ఆదేశించారు. విధుల నిర్లక్షం వహించవద్దని సూచించారు. జాబ్‌మేళాకు వచ్చే కంపెనీల ప్రతినిధులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని నిర్వహకులకు సూచించారు. నిరుద్యోగులకు వర్సిటీ నిర్వహించే జాబ్‌మేళాకు సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు పొందాలని ఆకాంక్షించారు. బట్టు నాగరాజు మాట్లాడుతూ వర్సిటీ నిర్వహించే మెగాజాబ్ మేళా కు మద్రాస్‌కు చెందిన సిటిజన్ ఫర్ చేంజ్ అనే ఇంటర్నేషనల్ సంస్థ సమన్వయంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈ మేళాకు ఐటి, ఐటిఇఎస్. బిపిఓ, కేపి.ఒ, ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, మొబైల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్స్. రిటైల్, ఇండస్ట్రీస్, బ్యాంకింగ్, ఎన్‌బిఎఫ్‌సి, టెలికామ్, ఇన్సూరెన్స్, మెడికల్, ఫార్మా వంటి దాదాపు 100కు పైగా కంపెనీలు వస్తున్నాయన్నారు. ఈ మేళాకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.సిద్దయ్య, ఇంజనీర్‌కుమార్‌రాజా పాల్గొన్నారు.

# దయా హృదయ సేవా సంస్థలో ఉచిత భోజనం,వసతి,విద్యావకాశాలు

**-అధ్యక్షులు తుమ్మూరు శ్రీహరి రెడ్డి**

**గుంటూరు కల్చరల్, జూన్ 20, ప్రభాతవార్త :**

మూడు దశాబ్ధాల క్రితం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ దయాకర్ సామాజిక స్పృహతో వీధి,అనాథ బాలలను చేరదీసి వారికి కావలసిన ఉచిత భోజనం,వసతి కల్పిస్తూ పాఠశాల నుండి కళాశాల స్థాయి



విద్యావంతులయ్యే అవకాశాలు కల్పించారని తద్వార అనేకమంది విద్యార్థులు ఇంజనీరు ్లు,ల్యాబ్ టెక్నిషియన్స్,అకౌంటెంట్ ్స తదితర రంగాల్లో స్థిరపడ్డారని ప్రముఖ ఆడిటర్,దయ హృదయ సేవా సంస్థ అధ్యక్షులు తుమ్మూరు శ్రీహరిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక అమరావతి రోడ్డు అన్నదాన సమాజం ప్రాంగణంలోని దయాహృదయ సేవా సంస్థలో ఇంజనీరింగ్ చదివే విద్యార్థికి పుస్తకాలు అందించిన అనంతరం అద్యక్షులు శ్రీహరిరెడ్డి మాట్లాడుతూ దయా హృదయ సేవా సంస్థకు క్రేన్,రోటరీ,ఐటిసి,పోలిశెట్టి,బొమ్మిడాల,ట్రిపుల్ ఎక్ ్స మాణిక్యవేలు వంటి నగరంలోని అనేక మంది ప్రముఖులు చేయూతనందించి పేద అనాథ బాలలు క్రమశిక్షణతో చదువుకొని వారి కాళ్ళపై వారు నిలబడేలా ప్రోత ్సహించారని చెప్పారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా 6వ తరగతి నుండి హైస్కూల్,జూనియర్,డిగ్రీ,పిజీ చదువుకునే మగవారికి ఉచిత వసతి,అల్పాహారం,భోజనంతో పాటు ఆర్థికంగా వెనుకబడ్డ విద్యార్థులకు దాతల సహకారంతో ఫీజులు కూడా చెల్లించే సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని జిల్లా,నగరంలోని అన్ని సామాజిక వర్గాలకు చెందిన పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగ పరచుకోవాలని కోరారు.ప్రవేశాల కొరకు అధ్యక్షులు ఆడిటర్ శ్రీహరిరెడ్డి,ఫోన్ నెంబర్ 94402 64619లో సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో కార్యదర్శి అంగలకుదుటి బ్రహ్మేంద్రరావు,కోశాధికారి కె.సు బ్రహ్మణ్యం సభ్యులు కొండా శివరామిరెడ్డి,పిపికే రామారావు,జి.శ్రీనివాస్,డాక్టర్ కే.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**గుంటూరు కల్చరల్, జూన్ 20, ప్రభాతవార్త :** యోగా శిక్షణా కార్యక్రమాలు,యోగా ప్రదర్శనలు,వివిధ రకాల ఆసనాలు,ప్రాణాయామం చేయడం యోగావల్ల కలిగే ప్రయోజనాల గురించి చైతన్య కలిగించే కార్యక్రమాలు నిర్వహిస్తూ జూన్ 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం విజ్ఞప్తిచేస్తుంది.ప్రముఖ యోగాచార్యులు అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ శరీరాన్ని,మనస్సుకు ఏకకాలంలో అదుపులో ఉంచుకొని ఏకాగ్రతను సాధించి,ఆరోగ్యాన్ని పెంపొందించే యోగాపై ప్రతి ఒక్కరూ మక్కువ పెంచుకోవాలన్నారు.అవగాహన



సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ అవగాహన సంస్థ ఇప్పటివరకు 1240ఉచిత యోగా శిక్షణ శిబిరాలు నిర్వహించిందని ఎంతోమంది యోగా గురువులు అవగాహన యోగా కేంద్రం ద్వారా శిక్షణ పొంది ఇప్పుడు అనేక ప్రాంతాల్లో యోగాచార్యులుగా విలసిల్లుతున్నారన్నారు.జూన్ 21న ప్రతిఒక్క యోగాగురువు యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో యోగాచార్యులు పి.కొండయ్య,తల్లం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# జేఈఈ అడ్వాన్స్‌లో తెలుగు విద్యార్థుల విజయ ఢంకా...

**గుంటూరు కల్చరల్, జూన్ 20, ప్రభాతవార్త :** దేశమంతా నివ్వెరపోయేలా జేఈఈ అడ్వాన్ ్సలో తెలుగు విద్యార్థులు విజయఢంకా మోగించడం పట్ల అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.మొదటి రెండు ర్యాంకులు తెలుగువారివే కావడం,టాప్-10 జాబితాలో 6గురు మనోళ్ళే అంటే తెలుగు విద్యార్థుల హవా ఏ రేంజిలో సాగిందో దేశం మొత్తానికి అర్థమవుతుందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.ఈ పరీక్ష రాసిన 1.8లక్షల మందిలో 43వేల మంది ఉత్తీర్ణులు కాగా వారిలో 10వేల మందికి పైగా అంటే దాదాపు నాలుగోవంతు తెలుగు విద్యార్థులు ఎక్కువమందితో ఉన్న హైదరాబాద్ జోన్ వారే కావడం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు గర్వపడాలని అవగాహన సంస్థ తెలియజేస్తుంది.

# కాశిరెడ్డి హత్య కేసును చేధించిన పోలీసులు

**సోదరుడే నిందితునిగా గుర్తింపు**

**మాచర్ల క్రైం, జూన్ 20 ప్రభాతవార్త:** గత నెల 30వ తేదీన మాచర్ల మండలం జమ్మలమడక వద్ద హత్యకు గురైన చల్లా కాశిరెడ్డి హత్య కేసును పోలీసులు చేధించారు. ఈ హత్య కేసు వివరాలను పట్టణంలోని రూరల్ పోలీస్‌స్టేషన్లో సీఐ సమీవుల్లా వెల్లడించారు. జమ్మలమడక గ్రామానికి చెందిన చల్లా పార్వతీరెడ్డి, కాశిరెడ్డిలు అన్నాదమ్ముళ్లు. గతంలో ఆస్థి వివాదంలో పార్వతీరెడ్డిని



హతమార్చేందుకు కాశిరెడ్డి ట్రాక్టర్‌తో ఢీకొట్టాడు. అయితే ఆ సంఘటనలో ప్రాణాలతో బయటపడిన పార్వతీరెడ్డి దీన్ని మనసులో పెట్టుకున్నాడు. కాగా పూర్వికుల నుంచి అన్నాదమ్ముళ్లకు 8 ఎకరాలు రాగా అందులో కాశిరెడ్డి 6 ఎకరాలను అతని పేరిట రాయించుకున్నాడు. ఆస్థివివాదాలకు తోడు పార్వతీరెడ్డి అప్పులబారిన పడడంతో కాశిరెడ్డిని హత్య చేసేందుకు పదకం పన్నాడు. గత నెల 30వ తేదీన పదకం ప్రకారం తన ట్రాక్టర్ డ్రైవర్ శ్రీకృష్ణ, బావమరిది సీతారామిరెడ్డితో కలిసి కాశిరెడ్డిని హత్య గావించాడు. కాగా నిందితులను సోమవారం రాత్రి పట్టణ శివారులోని రాయవరం జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకున్నట్లు సీఐ సమీవుల్లా తెలిపారు.

# స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

**గురజాల, జూన్ 20 ప్రభాతవార్త:** పట్టణంలోని పాతపాటమ్మ ఆలయంలో మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యాన అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ యేచూరి పద్మావతి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుండా కాశీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు బండి రవి, చింతపల్లి కొండలు, బాబురావు, హనుమంతురావు, గుండా శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన

**గురజాల, జూన్ 2న ప్రభాతవార్త:** ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలపై ఏవో సంధ్యారాణి అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని మాడుగుల రైతు భరోసా కేంద్రాన్ని ఆమె సందర్శించి రైతులతో మాట్లాడారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డుల కోసం నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం క్రాప్



ఇన్సూరెన్స్, ఇనుపుట్ సబ్సిడీ తదితర పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం కౌలు రైతు కార్డులను అర్హులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలో రైతులు మెళకువలు పాటించాలి

**జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు శివకుమారి**

**కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త:** ముందస్తు పత్తి పంట సాగు చేసిన రైతులు మెళకువలు పాటించాలని జిల్లా వ్యవసాయ ఉప సంచాలకులు శివకుమారి అన్నారు. మంగళవారం మండలంలోని పత్తి పంట సాగు చేసిన పొలాలను రైతులతో



కలిసి పరిశీలించారు. వేసవిలో పత్తిపంట సాగు చేసిన రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. రైతులు తమ పొలాలను ఎప్పటికప్పుడు భూసారా పరీక్షలు చేయించుకోవాలన్నారు. రసాయనిక ఎరువులు మీద ఆధారపడకుండా 20 శాతం పోషకాలతో కూడిన సేంద్రియ, పచ్చరొట్ట ఎరువులు వాడాలన్నారు. రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు పాల్గొన్నారు.

# వైఎస్సాఆర్ ఉచిత కంటి వైద్య శిబిరం

**కారంపూడి, జూన్ 20 ప్రభాతవార్త:** స్థానిక గ్రామ సచివాలయం2లో వైఎస్ఆర్ ఉచిత కంటి వైద్య శిబిరం మంగళవారం జరిగింది. కారంపూడి పీహెచ్‌సీ పరిధిలో నిర్వహించిన వైద్య శిబిరంలో సుమారు 200 మంది అవ్వాతాతలు పాల్గొన్నారు. వైద్య శిబిరానికి వచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కంటి వైద్య శిబిరంలో వైద్యాధికారి బత్తుల దుర్గారావు, డాక్టర్ రమ్య, సీహెచ్‌వో రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.




# జీవాలకు నట్టల నివారణ మందు పంపిణీ

**దుర్గి, జూన్ 20, ప్రభాతవార్త :**

దుర్గి పశువైద్యశాల ఆధ్వర్యంలో మంగళవారం జీవాలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. 956 గొర్రెలు, మేకలకు పలువురు ప్రజాప్రతినిధులు చేతులమీదుగా పశు వైద్యాధికారి దిలీప్ మందును త్రాపించారు. ప్రభుత్వం అందిస్తున్న నట్టల నివారణ మందును ప్రతి ఒక్క జీవాల పోషకులు తమ మేకలు, గొర్రెలకు తాపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, గ్రామ సర్పంచ్ మాణిక్యం, పశు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దుర్గి ఎంఈఓ -2 గా బెంజిమెన్

**దుర్గి, జూన్ 20, ప్రభాతవార్త :** దుర్గి మండల విద్యాశాఖాధికారి -2గా బెంజిమెన్ ఉద్యోగ బాధ్యతలు మంగళవారం స్వీకరించారు. ఈయన మాచర్ల మండలం కంభంపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగన్నతిపై ఇక్కడకు వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన బెంజిమెన్‌ను ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.



# బంతి అనుకుని బాంబ్‌తో ఆట.. చిన్నారులకు గాయాలు!



**కోల్‌కతా, జూన్20:** పిల్లలు బంతితో ఆటాడుకుంటుండగా బాంబు పేలి ఐదుగురు చిన్నారులు గాయపడ్డారు. అయితే బంతి అనుకుని బాంబుతో ఆటలాడుతుండగా పేలుడు సంభవించింది. ఈ షాకింగ్ ఘటన పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇమామ్‌నగర్‌లోని ఓ మామిడి తోటలో ఆడుకోవడానికి పిల్లలు వెళ్లారు. వారికి అక్కడ బంతి ఆకారంలో ఉన్న ఓ వస్తువు దొరికిందని,దానితో ఆటలాడుతుండగా బాంబుపేలిందని చెప్పారు. దీంతో ఐదు గురు చిన్నారులకు గాయాలయ్యాయని తెలిపారు. తక్షణమే చిన్నారులను చికిత్స కోసం బెనియాగ్రామ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఘటన గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకున్నారు. పరక్కా పోలీస్ స్టేషన్ అధికారి దేబబ్రత చక్రవర్తి ఆధ్వర్యంలో పోలీస్ బృందం ఘటనా స్థలిలో క్షుణ్ణంగా పరిశీలించింది. ఇదిలాఉండగా, బాంబు పేలుడు ఘటనతో మమతా బెనర్జీ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఆటస్థలంలో బాంబు పేలుడు ఘటనతో రాష్ట్రంలో శాంతి భద్రతల్లో డొల్లతనం మరోసారి రుజువైందని విపక్షాలు మండిపడుతున్నాయి. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల నామినేషన్ వేళ పలు ప్రాంతాల్లో బాంబులు, రాళ్ల దాడుల వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఇటీవల అల్లర్లు జరిగిన దక్షిణ 24 పరగణాల్లో పర్యటించిన బెంగాల్ గవర్నర్ సివి ఆనంద్‌బోస్ మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల విషయమై టిఎంసి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

# జెఇ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేసిన సిబిఐ

## ఇంట్లో సోదాలు, రహస్యంగా విచారణ

## దుర్ఘటన వెనుక కుట్ర ఉందని ఆధారాలు సేకరించిన సిబిఐ?

## ఒడిశా బహనాగా రైలు దుర్ఘటన



**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఒడిషాలోని బాలాసోర్ జిల్లా బహనాగా రైలు దుర్ఘటనలో మరో కీలక పరిణామం చోటు చేసు కుంది. ఈ కేసును విచారిస్తున్న సిబిఐ అధికారులు బహనాగా వద్ద గల బాలేశ్వర్ సిగ్నల్ జేఈ అమీర్ ఖాన్ ఇంటికి సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో సో దాలు చేబట్టి రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఈ దుర్ఘటన వెనుక కుట్ర కోణం వుందని మొదటి నుంచి రైల్వే శాఖ అనుమా నిస్తున్నట్లుగానే దీనికి సంబంధించి సిబిఐకి కీలక ఆధారాలు లభించాయని సమాచారం.

ఈ నెల రెండవ తేదీన జరిగిన బహనాగా రైలు దుర్ఘటన 292మంది ప్రయాణీకులను బలిగొనడం తెలిసిందే. హౌరా నుంచి చెన్నై వస్తున్న కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు బహనాగా స్టేషన్‌లో వున్నట్లుండి లూప్ లైన్‌లో ఆగివున్న గూడ్స్ రైలును ఢీకొనడం విదితమే. ఈ ఘటనలో 1200 మంది వరకు గాయపడ్డారు.

ఈ ఘటనలో కోరమండల్ ఎక్స్‌ప్రెస్ రైలు లోకో పైలట్ గుణనిధి మహంతి తీవ్రంగా గాయపడి కోలుకోగా అతన్ని కలిసేందుకు కుటుంబ సభ్యులకు ఇప్పటి వరకు అనుమతి ఇవ్వక పోవడం ట్విస్ట్‌గా చెప్పాలి. ఈ ఘటనపై మొదట రైల్వే సేఫ్టీ కమిషనర్ విచారించి సిగ్నల్ టాంపరింగ్ వల్ల కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైలు అనూహ్యంగా లూప్‌లైన్‌లో దూసుకుపోయి గూడ్స్ రైలును ఢీకొందని తేల్చింది. ఇందులో కోరమాండల్ ఎక్స్ ప్రెస్ రైలు లోకో పైలట్ తప్పిదం లేదని కూడా అధికారులు తేల్చారు. అనంతరం ఈ ఘటనపై రైల్వేశాఖ సిబిఐ విచా రణకు కోరగా కేంద్రం ఆ మేరకు ఆదేశాలు ఇచ్చింది. దీనిపై సిబిఐ జూన్ ఆరవ తేదీన సిబిఐ విచారణ మొదలవగా రెండువారాలుగా సాగుతున్న ఈ దర్యాప్తులో సోమవారం నాడు అనూహ్యఘటన చోటుచేసుకుంది. బహనాగా స్టేషన్ సమీపంలోని బాలేశ్వర్‌లో జూనియర్ సిగ్నల్ ఇంజినీర్ (జేఈ) అమీర్ ఖాన్ ఇంటికి సిబిఐ అధికారులు సీల్ వేశారు. రైల్వేలో జేఈ స్థాయిలో పనిచేసే ఇంజినీర్లు పాయింట్ మిషిన్లు, ఇంటర్ లాకిం సిస్టమ్స్‌లు, సిగ్నల్‌లతో సహా సిగ్నలింగ్ పరికరాల ఏర్పాటు, నిర్వహణ, మరమ్మతులకు సంబంధించిన విధులు నిర్వహిస్తారు.

రైళ్లు ఒకచోటు నుంచి మరోచోటుకు సాఫీగా వెళ్లేందుకు ఇవే కీలకపాత్ర వహి స్తాయి. ఇంతటి కీలక పాత్రలో వుండే జేఈ అమీర్ ఖాన్ ఇంటిని సిబిఐ అధికారులు సీలు వేయడంతో పాటు అతని ఇంట్లో అతని సమక్షంలోనే సోదాలు నిర్వహించడం కల కలం రేపింది. బహనాగా దుర్ఘటనకు ఎలక్ట్రానిక్ ఇంటర్ లాకింగ్ సిస్టం తారుమారు చేయడం ప్రధాన కారణంగా తేలడంతో ఇందులో అమీర్‌ఖాన్ పాత్ర వుందని సిబిఐకి ఆధారాలు లభించినట్లు తెలిసింది. ఈ క్రమంలోనే జేఈ అమీర్‌ఖాన్ ఇంట్లో సోదాలు నిర్వహించి, అతని ఇంటికి సీల్ వేసిన అధికారులు అతడిని రహస్య ప్రాంతంలో సుదీ ర్ఘంగా విచారించారు. అమీర్ ఖాన్‌ను విచారించిన సిబిఐ అధికారులు ఇదే సమయంలో సోరోలోని తెంటెయ్ ఛక్ అనే ప్రాంతంలో వున్న బాలేశ్వర్ బహనాగా స్టేషన్ మాస్టర్ ఇం టిని సైతం సిబిఐ అధికారులు తనిఖీ చేశారు.

# వైభవంగా జగన్నాథుడి రథయాత్ర

## 10 లక్షలకు పైగా భక్తులతో కిటకిట

## ఢిల్లీలో జగన్నాథ ఆలయంలో రాష్ట్రపతి ముర్ము ప్రార్థనలు

## ప్రజలకు ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా సిఎం శుభాకాంక్షలు



**భువనేశ్వర్, జూన్ 20:** ప్రఖ్యాత జగన్నాథుని రథయాత్ర సందర్భంగా పూరీ నగరం భక్తులతో కిటకిటలాడుతోంది. ఒడిశాతోపాటు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో శ్రీక్షేత్రం పరిసరాలతోపాటు అక్కడి వీధులన్నీ కిక్కిరిసిపోతున్నాయి. 'జై జగన్నాథ' నినాదాలతో పూరీ నగరంలో మార్మోగుతోంది. మంగళవారం ఉదయం జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనుల విగ్రహాలను రథాలపై ప్రతిష్ఠించి తర్వాత మంగళ హారతి చేపట్టారు. మధ్యాహ్నం ఒంటిగంటకు పూరీ రాజు గజపతి దివ్యసింగ్‌దేవ్ రథాలపై చెరాపహర (బంగారు చీపురుతో ఊడ్చడం) చేశారు. మూడు గంటల నుంచి భక్తులు లాగుతున్నారు. సాయంత్రం రథాలు గుండిచా మందిరానికి చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని భావిస్తున్నట్లు శ్రీ జగన్నాథ్ టెంపుల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యపరిపాలనా అధికారి రంజన్ కుమార్‌దాస్ తెలిపారు. బలభద్ర, సుభద్ర, శ్రీ జగన్నాథుడి విగ్రహాలను శ్రీ గుండిచ ఆలయం వరకు రథయాత్రతో తోడ్కొని వెళతారు. 12వ శతాబ్దం నాటి మందిరం ముందు ఉంచుతారు. భక్తుల ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో 80 ప్లాటూన్ల బలగాలను మోహరించారు. సాగరతీరం కావడంతో తీరంలో కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ సైతం గస్తీ నిర్వహిస్తోంది. పూరీ రథయాత్ర నేపథ్యంలో 125 ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ నడుపుతోంది. ఇదిలా ఉండగా పూరీ రథయాత్ర ప్రారంభానికి ముందు ఢిల్లీలోని హౌజ్‌కాస్‌లో ఉన్న జగన్నాథ్ మందిరం వద్ద రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రార్థనలు నిర్వహించారు. పూరీ రథయాత్ర సందర్భంగా ప్రధాని నరేంద్రమోడీ ప్రతిఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. 'ఈ పవిత్రఉత్సవాన్ని జరుపుకున్నంటున్న వేళ జగన్నాథస్వామి మన జీవితాలను ఆరోగ్యం, సంతోషం, ఆధ్మాతిక భావనలతో నిండుగా ఉంచాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు. అంతేగాకుండా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, ఒడిశా ముఖ్యమంత్రి నవీన్‌పట్నాయక్ సైతం ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, ధర్మేంద్ర ప్రధాన్ పూరీ చేరుకున్నారు. పూరీ శంకరాచార్యస్వామి అయిన నిశ్చలానంద సరస్వతి ఆశీర్వాదం తీసుకున్నారు. **ఇంటి బాల్కనీ కూలిపోయి ఒకరు మృతి , ఐదుగురికి గాయాలు:** అహ్మదాబాద్‌లో జగన్నాథ రథయాత్ర ఊరేగింపును వీక్షించడానికి ఓఇంటి బాల్కనీలో చాలామంది గుమిగూడటంలో అది కూలిపోయిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. అలాగేజార్ఖండ్‌లోని హజారిబాగ్‌లో రథయాత్ర సందర్భంగా పిడుగు పడడంతో 9 మంది గాయపడ్డారు.

# గుజరాత్, రాజస్థాన్‌లో బిపర్జాయ్ తుఫానువల్ల భారీ నష్టం



**గాంధీనగర్, జూన్20:** బిపర్‌జాయ్ తుఫాను వాయుగుండంగా మారడంతో గుజరాత్, రాజస్థాన్‌ల్లోని పలు ప్రాంతాల్లో గత 24 గంటల్లో భారీ వర్షాలు కురిసాయి. గుజరాత్ బనస్కాంత జిల్లా ధనేరా తాలూకాలో వరదలు సంభవించాయని అధికారులు తెలిపారు. 20 వరకు పశువులు కొట్టుకుపోయాయన్నారు. వచ్చే రెండు రోజుల్లో సౌరాష్ట్ర ప్రాంతంలో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వానలు పడే అవకాశం ఉందని భారత వాతావరణశాఖ పేర్కొంది. అదేవిధంగా, రాజస్తాన్‌లోని అనేక ప్రాంతాల్లో గత రెండు రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. సంబంధిత ఘటనల్లో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే 15 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాలి, సిరోహి, బర్మేర్, జలోర్ జిల్లాల్లో చాలా ప్రాంతాలు నీట మునిగాయి. పలు గ్రామాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. వరదల్లో చిక్కుకున్న 265 మందిని యంత్రాంగం కాపాడింది. అజ్మేర్‌లో కురిసిన వానకు స్థానిక జెఎల్ఎన్ ఆసుపత్రిలోకి వరద ప్రవేశించింది. 18 మంది రోగులను ఇతర వార్డులకు అధికారులు తరలించారు. రాజస్తాన్ మీదుగా ఏర్పడిన అల్పపీడనం బుధవారం కల్లా బలహీనపడుతుందని ఐఎండి తెలిపింది. అస్సాంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురియడంతో పంటపొలాలు, గ్రామాలు,పట్టణాలు నీటి ముంపునకుగురయ్యాయి. లఃంపూర్‌లోని 25,200 మంది సహా మొత్తం 33,400 మంది వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండి హెచ్చరికలు జారీ చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలో భారీ వర్షాలు కురుస్తుండటంతో యంత్రాంగం పాఠశాలకు సెలవు ప్రకటించింది. రోడ్లపైకి భారీగా నీరు చేరడంతో పాటు చెట్లు విరిగి పడగటంతో వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది.

# దేశంలో కరోనా తాజా కేసులు 36, మృతి ఒకరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటి వరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,93,579 చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖవెల్లడించింది.మొత్తంబాధితుల్లో ఇప్పటివరకు 4,44,59,838 మంది కోలుకోగా 1844మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,897 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనాపాజిటీవ్ కేసులసంఖ్య 81,69,679కిచేరగా,80,20,986మంది వరకు కోలుకున్నారు. 1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య69,06,878కి చేరింది.అందులో 68,33,834 మంది కోలుకున్నారు. 71,938 మంది మరణించారు.

# అభ్యర్థుల నేరచరిత్ర వెల్లడిలో రాజకీయ పార్టీలు విఫలం

## ఆ పార్టీలపై చర్యలు తీసుకోవాలని ఇసికి ఎఫ్‌డిఆర్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నేరచరిత్రకు సంబంధించిన విషయాలను వెల్లడించడంలో ఆయా రాజకీయ పార్టీలు విఫలమైనట్లు ఎన్నికల సంస్కరణల వేదిక అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పేర్కొంది. ఇలా విఫలమైన పార్టీలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు ఇప్పటికే రాజకీయ పార్టీలను మందలించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది. 2023 త్రిపుర, మేఘాలయా, నాగాలాండ్, కర్ణాటక రాష్ట్రాల్లో ఎన్నికలు జరగగా 2022లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మణిపూర్, పంజాబ్ ఎన్నికలు జరిగాయి. అంతకుముందు 2021లో పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీలకు పోలింగ్ జరిగింది. వాటిలో పోటీచేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించడంలో విఫలమైన ఆయా పార్టీలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ఎడిఆర్ కోరింది. అటువంటివారి జాబితాను ఎన్నికల సంఘం తక్షణమే సుప్రీంకోర్టుకు తెలియజేయాలని కోరింది. వాటిపై చర్యలు తీసుకునే విషయాన్ని పరిశీలించాలని సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు, తదనంతరం ఎన్నికల సంఘం విడుదల చేసిన నిబంధనల ప్రకారం, తమ అభ్యర్థులపై పెండింగ్‌లో ఉన్న కేసులతో పాటు నేర స్వభావం గురించి రాష్ట్ర, జాతీయ స్థాయిలోని రాజకీయ పార్టీలు తమ వెబ్‌సైట్లో పొందుపరచాలి. అంతేకాకుండా అటువంటి వారిని ఎందుకు ఎంపిక చేసుకున్నారు? అనే విషయాన్ని తెలియజేయడంతోపాటు నేరస్వభావం లేనివారిని ఎందుకు ఎంపిక చేసుకోలేదనే విషయాన్ని రాజకీయ పార్టీలు వెల్లడించాలి. ఈ క్రమంలోనే 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల నేర చరిత్రను వెల్లడించకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.అందుకుగాను కోర్టు ధిక్కరణ కింద పది రాజకీయ పార్టీలకు భారీ జరిమానా విధించిన విషయం తెలిసిందే.




# మోడీ యుఎస్ పర్యటనపై చైనా అక్కసు



**బీజింగ్, జూన్ 20:** ప్రధాని మోడీ అమెరికా పర్యటనపై చైనా అక్కసు వెళ్లగక్కింది. ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థ అమెరికాపై విమర్శలు గుప్పించింది. భారత్‌ను ఎగదోస్తోందని, బీజింగ్‌కు వ్యతిరేకంగా న్యూఢిల్లీని ఒక అడ్డుగోడలా వాడుకోవాలని వాషింగ్టన్ భావిస్తోందని తీవ్ర పదజాలం వాడింది.'చైనా పురోగతిని అడ్డుకునేలా భారత్‌ను ఉసిగొల్పేందుకు అమెరికా ప్రయత్నాలను ముమ్మరం చేస్తోంది. చైనాపై వేధింపులకు దిగుస్తోంది. చైనా దూకుడుకు అడ్డుగోడలా భారత్‌ను ఉపయోగించుకోవాలని అమెరికా చేస్తోన్న ప్రయత్నాలపై భారత్‌లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అమెరికా వేస్తోన్న భౌగోళిక రాజకీయ లెక్కలు విఫలమవు తున్నాయి. ఎందుకంటే ప్రపంచ సరఫరా గొలుసులో చైనా స్థానాన్ని భారత్‌తో పాటు మరే ఆర్థికవ్యవస్థ భర్తీ చేయలేదు. అమెరికా వేసే భౌగోళిక రాజకీయ లెక్కల్ని తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. చాలా మంది భారతీయ ప్రముఖులు భయపడుతున్నట్లుగా, ఢిల్లీతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి వాషింగ్టన్ చేస్తోన్న తీవ్ర ప్రయత్నాలు ప్రధానంగా చైనా ఆర్థిక అభివృద్ధిని దెబ్బతీయడం కోసమే. ఆ రెండు దేశాలు ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలనుకుంటే, చైనాను లక్ష్యంగా చేసుకోవడానికి బదులు ముందుగా రెండింటి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలి' అని చైనా దౌత్యవేత్త వాంగ్ ఈ వాసుకొచ్చారు. అలాగే అమెరికా మాటలు మాత్రమే చెబు తుందని, వాటిలో దేనిని పాటించదని భారత్‌ను చైనా హెచ్చరించింది. చైనాను నియంత్రించేందుకు ఆ దేశం ఆడుతున్న ఆటలకు దూరంగా ఉండాలని కోరింది. చైనాతో ఆర్థిక, వాణిజ్య సహకారాన్ని ప్రోత్సహించడం భారత వృద్ధికి ఎంతో ముఖ్యమని వ్యాఖ్యానించింది.

# టైటానిక్ శకలాలను చూసేందుకు వెళ్లి..బిలియనీర్ గల్లంతు!



**లండన్, జూన్ 20:** ఉత్తర అట్లాంటిక్ మహా సముద్రంలోని జలగర్భంలో నిక్షిప్తమైన టైటానిక్ మహానౌక శకలాలను చూసేందుకు వెళ్లిన ఓ మినీ జలాంతర్గామి ఆచూకీ గల్లంతైంది. దీనిలో యుఎఇలో నివసించే బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అడ్వెంచర్ టూరిజం చేయడం ఆయన హాబీ. ఈ ప్రమాదంతో అమెరికా, కెనడా రక్షణ బృందాలు అప్రమత్తమయ్యాయి. 22 అడుగుల పొడవున్న ఆ మినీ జలాంతర్గామి ఆచూకీ కనుగొనేందుకు ఇరు దేశాల కోస్ట్‌గార్డ్ బృందాలు కొన్ని వందల చదరపు కిలోమీటర్లలో గాలింపు చర్యలు చేపట్టాయి. దాదాపు 13వేల అడుగుల లోతున్న చోట ఆ మినీ జలాంతర్గామి చప్పుళ్లు వినేందుకు సోనార్లను జారవిడిచారు. ఈ మునిగిపోయిన జలాంతర్గామిలో మొత్తం ఐదుగురు ఉన్నట్లు రియర్ అడ్మిరల్ జాన్ ముగెర్ పేర్కొన్నారు. వారెవరనేది ఇంకా కచ్చితంగా గుర్తించలేదని పేర్కొన్నారు. అందులో ఉన్న వారిని రక్షించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని పేర్కొన్నారు. వారు యాత్రను మొదలుపెట్టిన 1.45 గంటల్లో కమ్యూనికేషన్‌ను కోల్పోయారని అమెరికా కోస్ట్‌గార్డ్ బృందం పేర్కొంది. పి-8నిఘా, సి-130 రవాణా విమానాలను కూడా రంగలోకి దించారు. వాణిజ్య నౌకలను కూడా గాలింపులో భాగస్వాములను చేశారు. మునిగిన ఆ జలాంతర్గామిలో ఇంకా 72గంటలకు సరిపడా ఆక్సిజన్ ఉన్నట్లు సమాచారం. 10,432 కిలోల బరువున్న జలాంతర్గామి 4వేల మీటర్ల లోతు వరకు వెళ్లగలదు. ఈ మునిగిపోయిన మినీ జలాంతర్గామిలో బ్రిటన్‌కు చెందిన బిలియనీర్ హామీష్ హార్డింగ్ (58) కూడా ఉన్నట్లు ఆయన కంపెనీ యాక్షన్ ఏవియేషన్స్ ఇన్‌స్టాగ్రామ్ పోస్టు ఆధారంగా తెలుస్తోంది. 'జలాంతర్గామి ఇప్పుడే బయల్దేరింది. హామీష్ విజయవంతంగా డైవింగ్ చేస్తున్నారు' అని దానిలో వెల్లడించింది. గతంలో హామీష్ ఈ భూమిపై ఉన్న సముద్ర గర్భాల్లో అత్యంత లోతైన ప్రదేశమైన పసిఫిక్‌లోని ది ఛాలెంజర్ డీప్‌'ను సందర్శించిన తొలి బృందంలో సభ్యుడిగా కూడా ఉన్నాడు. 2022లో బ్లూఆరిజిన్ స్పేస్ ఫ్లైట్‌లో కూడా ఇతడు సభ్యుడు. ఈయన ఆస్తి సుమారు ఒక బిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. టైటానిక్ శకలాలు చూపించేలా ఓషన్ గేట్ అనే సంస్థ నిర్వహిస్తున్న ఈ యాత్ర టిక్కెట్ ధర 2.50 లక్షల డాలర్లు. ఈ యాత్రలో భాగంగా 400 మైళ్ల దూరం ప్రయాణిస్తారు. ఈ మినీ జలాంతర్గామిలో అత్యాధునిక సేఫ్టీ ఫీచర్లున్నాయని ఓషన్ గేట్ కంపెనీ చెబుతోంది.

# ఆదిపురుష్‌ని బ్యాన్ చేయండి

## ప్రధానికి సినీ వర్కర్స్ అసోసియేషన్ లేఖ

**న్యూఢిల్లీ, జూన్20:** ఆదిపురుష్ విడుదలైనప్పటి నుంచి ఒకదాని తర్వాత మరొకటి వివాదాలు చుట్టుముడుతూనే ఉన్నాయి. ఈ సినిమాను నిషేధించాలంటూ ప్రధాని నరేంద్ర మోడీకి ఆల్ ఇండియన్ సినీ వర్కర్స్ అసోసియేషన్ లేఖ రాసింది. సినిమా స్క్రీన్‌ప్లే, అందులోని డైలాగులు రాముడు, హనుమంతుడి గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని, వెంటనే సినిమాను నిలిపివేయాలని కోరింది. ఆదిపురుష్ సినిమా హిందువుల మనోభావాలను, సనాతన ధర్మాన్ని తీవ్రంగా దెబ్బతీసేలా ఉంది. శ్రీరాముడు అందరికి దేవుడు. ఈ సినిమాలోని డైలాగులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న



ప్రతి భారతీయుడిని బాధపెట్టేలా ఉన్నాయి అని లేఖలో పేర్కొన్నారు. దేవుళ్లను వీడియో గేమ్‌లలో పాత్రల్లా చిత్రీకరించారని మండిపడ్డారు. ఇంతటి అవమాన కరమైన చిత్రం భారతీయ సినిమా చరిత్రలో భాగం కాకూడదని సినీ ఆర్టిస్టుల అసోసియేషన్ చెప్పింది. శ్రీరాముడిపై, రామాయణంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని పూర్తిగా విధ్వంసం చేసేలా ఈ సినిమా ఉందని మండిపడింది. థియేటర్లలో సినిమా ప్రదర్శనను వెంటనే నిలిపివేయాలని, భవిష్యత్తులో ఓటిటిలో కూడా ప్రదర్శించవద్దని, ఈ మేరకు ఆదేశించాలని ప్రధాని మోడీని కోరింది. ఆదిపురుష్ దర్శకుడు, రైటర్‌పై కేసు పెడతామనిచెప్పింది.రామాయణం ఆధారంగా దర్శకుడు ఓంరౌత్ తెరకెక్కించిన సినిమా ఆదిపురుష్.జూన్ 16న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా ఇప్పటివరకు రూ.340కోట్లువసూలు చేసిందని చిత్రబృందం ప్రకటించింది.

# ట్రక్కులో టిఎన్‌టి నింపి..శత్రువుపైకి వదిలి.. రష్యా కొత్త వ్యూహం..




**మాస్కో, జూన్ 20:** ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం కొత్త మలుపులు తిరుగు తోంది. తాజాగా రష్యా కొన్ని టన్నుల టిఎన్‌టి నింపిన ఓ ట్రక్కును ఉక్రెయిన్ సైనికులపైకి వదిలి రిమోట్ సాయంతో పేల్చేసింది. ఈ విషయాన్ని రష్యా రక్షణ శాఖకు చెందిన ఓటెలిగ్రామ్ ఛానల్‌లో వెల్లడించారు.ఈ ట్రక్కులో 3.5 టన్నుల కుపైగా టిఎన్‌టిని నింపి ఐదు ఎఫ్ఎబి-100బాంబులను అమర్చారు. సాధారణంగా ఒక ఎఫ్ఎబి-100బాంబులో 100 కిలోల పేలుడు పదార్థం ఉంటుంది. దీని గురించి ఈ రష్యా కమాండర్ వివరిస్తూ, శత్రువుకు 300 మీటర్ల దూరంలో ట్యాం కును వారిపైకి మళ్లించి, మా సైనికుడు దూకేసి వెనక్కి వచ్చేశాడు. ఆ వాహనం వారి వద్దకు వెళ్లాక రేడియో కంట్రోల్ సాయంతో నేను దానిని పేల్చివేశాను అని పేర్కొన్నాడు. ఆ ట్యాంకులో టన్నుల కొద్దీ పేలుడు పదార్థాలు ఉండడంతో భారీగా విస్ఫోటం సంభవించి షాక్‌వేవ్ పుట్టుకొచ్చింది. ఈ ఘటనలో ఉక్రెయిన్ సేనలు భారీ నష్టాన్ని చవిచూసినట్లు రష్యా వెల్లడించింది. ఈ దాడి మొత్తాన్ని డ్రోన్ సాయంతో రష్యన్లు చిత్రీకరించారు. మరో రష్యా వార్ బ్లాగర్ మాత్రం, సదరు ట్యాంకు ఉక్రెయిన్ సైనికుల వద్దకు చేరక ముందే ఓ మందుపాతరపైకి వెళ్లి పేలి పోయిందని వెల్లడించాడు. ఈదాడి మరింకాలోని ఉక్రెయిన్‌స్థావరంపై జరిగిందని వెల్లడించాడు.

# యూనివర్సిటీ ప్రవేశ పరీక్షలో కిల్లర్ క్వశ్చన్లు ఉండవు

## వెల్లడించిన దక్షిణ కొరియా

**సియోల్, జూన్20:** యూనివర్సిటీ ప్రవేశాల కోసం దక్షిణ కొరియా నిర్వహించే ఓ పరీక్ష ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన విషయం తెలిసిందే. అయితే అందులో వచ్చే కొన్ని కఠినమైన ప్రశ్నలు అక్కడి యువతలో తీవ్ర ఒత్తిడికి కారణమవుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. దీంతో ఈ పరీక్షలో కీలక మార్పులకు దక్షిణ కొరియా ప్రభుత్వం ఉపక్రమించింది. అందులో కిల్లర్ క్వశ్చన్లుగా పిలిచే ప్రశ్నలు ఇకనుంచి లేకుండా చూస్తామని దక్షిణ కొరియా విద్యాశాఖ ప్రకటించింది. దక్షిణకొరియాలో పన్నెండో తరగతి పాసైన విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి సన్అంగ్ అనే ప్రవేశపరీక్ష నిర్వహిస్తారు. ఏటా నవంబరులో నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు భారీ పోటీ ఉంటుంది. ఒకేరోజు ఎనిమిది గంటలపాటు జరిగే ఈ పరీక్షకు దాదాపు 5లక్షల మంది హాజరవుతుంటారు. కొరియా భాషతోపాటు ఇంగ్లీష్, గణితం, చరిత్ర, సైన్సు తదితర సబ్జెక్టుల్లో విద్యార్థుల నైపుణ్యాలను విశ్లేషించే ప్రశ్నలుంటాయి. కేవలం కాలేజీ భవితనే కాకుండా కెరీర్,వివాహం వంటి విషయాల్లోనూ ఈ పరీక్ష కీల పాత్ర వహిస్తుందట. అందులో వచ్చే కొన్ని కఠిన ప్రశ్నలను కిల్లర్ క్వశ్చన్స్‌గా పేర్కొంటుంటారు. సాధారణ విద్యార్థులకు ఇవిశాపంగా మారుతున్నాయనే వాదన ఉంది. ఈ పరీక్షలో గట్టెక్కేందుకు ప్రైవేటు ట్యూషన్లను పెట్టుకోవడం తల్లిదండ్రులకు ఆర్థికంగా భారంగా మారడంతో పాటు విద్యార్థులను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తుందని తేలింది. మరోవైపు విద్యావ్యవస్థలో తీవ్ర పోటీ కారణంగా పిల్లల్లో ఒత్తిడి, ఆత్మహత్యల రేటు పెరుగుతోందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాపరీక్షల తీరుపై తీవ్ర విమర్శలు వస్తుండటంతో వీటిలో మార్పులు చేయాలని దక్షిణకొరియా విద్యాశాఖ నిర్ణయించింది.సాధ్యమైనంత వరకు అటువంటి ప్రశ్నలు ఉండకుండా దీన్ని రూపొందిస్తామని విద్యాశాఖ మంత్రి లీజూ హో ప్రకటించారు. సన్అంగ్ పరీక్ష జరిగేరోజున దేశం మొత్తం నిశ్శబ్దంగా మారుతుంది. టివిలు, మ్యూజిక సిస్టమ్స్ మూగబోతాయి.రోడ్లమీద ట్రాఫిక్‌పిల్లలకుఅడ్డంరాకూడదని కోర్టులు,బ్యాంకు లూ స్టాక్‌మార్కెట్‌తో సహా కార్యాలయాలన్నింటినీ ఆలస్యంగా ప్రారంభించి త్వరగా మూసేస్తారు.ఏకాగ్రతకి భంగం కలకుండా చూడటానికి దేశమం తటా విమానాల రాకపోకల్ని నిలిపివేస్తారు.మిలిటరీ శిక్షణ,నిర్మాణ పనులనూ ఆపేస్తారు. విద్యార్థుల కోసం బస్సులు, ట్యాక్సీలను ఉచితంగా నడుపుతారు. పోలీసులతో పాటు ప్రత్యేక బలగాలు కూడా విద్యార్థుల కోసం అందుబాటులో ఉంటాయి.



# బెంగాల్ పంచాయతీ ఎన్నికలకు కేంద్ర దళాలు

## మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

**న్యూఢిల్లీ, జూన్20:** పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికల వేళ మమతా బెనర్జీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. బెంగాల్‌లోని సున్నితమైన జిల్లాల్లో కేంద్రబలగాలను మోహరించాలంటూ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశిస్తూ, హైకోర్టుఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టులో మమతాబెనర్జీ సవాల్ చేయగా, సుప్రీంకోర్టు ఆ పిటిషన్లను తోసిపుచ్చింది. బెంగాల్‌లో ఒకే రోజులో పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరగాలన్నదే హైకోర్టు ఆదేశాల వాస్తవ ఉద్దేశమని జస్టిస్ బివినాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన వెకేషన్ బెంచ్ స్పష్టంచేసింది. బెంగాల్‌లో పంచాయతీ ఎన్నికల కోసం కేంద్ర బలగాలను మోహరించడానికి అనుకూలంగా కోల్‌కతా హైకోర్టు ఈ నెల 15న తీర్పునిచ్చింది. ముఖ్యంగా రాష్ట్రపోల్ ప్యానల్ గుర్తించిన సున్నితమైన ఏడు జిల్లాల్లో కేంద్ర పారామిలిటరీ బలగాలను తప్పనిసరిగా మోహరించాలని ఆదేశించింది. స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు పశ్చిమబెంగాల్ రాష్ట్ర పోలీస్ బలగాలతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం కేంద్ర ఎన్నికలను మోహరించాలని, కోరాలని తాముభావిస్తున్నట్లు జస్టిస్ హిరణ్య భట్టాచార్యతో కూడి ధర్మాసనం పేర్కొంది. రాష్ట్రంలో హింసాత్మకఘటనలు చోటుచేసుకున్న అన్ని జిల్లాల్లోనూ కేంద్ర బలగాలను మోహరించాలంటూ ఎస్ఇసికి ఆదేశాలిచ్చింది. జులై8న పశ్చిమబెంగాల్ పంచాయతీ ఎన్నికలు జరగాల్సి ఉండగా గతవారం నామినేషన్ల సందర్భంగా పలు చోట్ల హింసాత్మకఘటనలు చోటుచేసుకుని సుమారు ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

# మహిళ మృతికి కారకులను శిక్షించాలి

## దిశ ఫౌండేషన్ డిమాండ్

**తాడేపల్లిగూడెం,జూన్20,ప్రభాతవార్త:** బకాయి వసూలులో అతి కర్కశంగా వ్యవహరించి మహిళపై దాడి చేసి ఆ మహిళ మనస్తాపానికి గురై చివరకు ఆత్మహత్యకు పాల్పడి ప్రాణం కోల్పోయేలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దిశ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రాష్ట్ర కోశాధికారి కొల్లా విజయలక్ష్మి డిమాండ్ చేసారు. తాడేపల్లిగూడెం రూరల్ మండలం నీలాద్రిపురం గ్రామంలో నాగలక్ష్మి అనే మహిళ రోడ్డు ప్రక్కన టిఫిన్ సెంటర్ నడుపుతూ అక్కడే నివసిస్తోంది. ఈమె వద్దకు తేతలికి చెందిన కొందరు మహిళలు, పురుషులు వచ్చి బాకీ వసూలు కోసం దాడి చేసారు. గ్రామ సర్పంచ్ రాజమహేంద్రవరపు లక్ష్మణరావు వద్దకు కూడా వెళ్లగా ఆ మహిళకు అప్పు ఇచ్చినట్లు ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రశ్నించగా అలాంటివేమీ లేవని చెప్పడంతో అయితే వెళ్లిపోవాలని చెప్పారు. అయిన ప్పటికీ వారు వినకుండా ఆ మహిళ వద్దకు వెళ్లి దాడికి దిగారు. దీంతో మనస్తాపానికి గురైన నాగలక్ష్మి ఏలూరు కాల్వలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనను దిశ ఫౌండేషన్ సభ్యు లు ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారా యణ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో వెంటనే ఆయన స్పందించి పోలీసులకుఆదేశాలు జారీచేసారు. సర్పంచ్ లక్ష్మణరావు, దిశ టీమ్ రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి మహిళ మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రూరల్ మండలం మహిళా ప్రెసిడెంట్ నూనెరాధ, దిశ టీమ్ సభ్యులుపాల్గొన్నారు.



ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కు విన్నవిస్తున్న దిశ టీమ్ సభ్యులు

# సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్‌లు ముందంజ: గవర్నర్ కృష్ణాజీ

**తాడేపల్లిగూడెం,జూన్20,ప్రభాతవార్త:** సేవా కార్యక్రమాలలో వాసవి క్లబ్‌లు ముందంజలో ఉన్నాయని జిల్లా గవర్నర్ కృష్ణాజీ అన్నారు. తాడేపల్లిగూడెం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ లను మంగళవారం ఆయన సందర్శించారు. గవర్నర్ పర్యటన సందర్భంగా వాసవి, వాసవి వనిత క్లబ్‌లు సంయుక్తంగా 20 రకాల సేవా కార్యక్రమాలు చేపట్టాయి. వాసవి క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు శీమకుర్తి రాజా, వనిత క్లబ్ అధ్యక్షురాలు ఆలపాటి అచ్యుతలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు దాతలు సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు జరిగాయి. తొలుత గవర్నర్ కృష్ణాజీ ని పూర్ణకుంభ స్వాగతంతో స్థానిక వాసవి మాత ఆలయానికి తీసుకువచ్చి వాసవి మాతకు విశేషమైన పూజలు నిర్వహించారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి ఆడిటోరియం వద్ద గత జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిరుపేద మహిళలకు జీవనోపాధి నిమిత్తం రెండు కుట్టు మిషన్లను గ్లోయింగ్ స్టార్ కిట్టి సభ్యులు, ఛార్మి లేడీస్ కిట్టి సభ్యులు దాతృత్వంతో అందజేసారు. 50 మంది వృద్ధులకు చీరలు, దుప్పట్లు, బియ్యం, వృద్ధాప్య పెన్షన్లు పంపిణీ చేసారు. స్థానిక పాతూరు సంజీవ నగర్ మునిసిపల్ హైస్కూల్ లో గ్లోయింగ్ స్టార్ కిట్టి సభ్యులు ఆలపాటి కృష్ణ కుమార్ దాతృత్వంతో పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని, మడిపల్లి భాస్కరం, నున్న బాలత్రిపుర సుందరరావు (సుందరం) సౌజన్యంతో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బిస్కెట్లు, చాక్లెట్లు అందజేసారు. అనంతరం 9వ వార్డు అంగన్‌వాడీ స్కూల్ లో పిల్లలకు స్టీలు కంచలు, గ్లాసులు పంపిణీ చేసారు. వాసవి క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్, సెక్రటరీ, ట్రెజరర్‌ల సౌజన్యంతోపౌష్టికాహారం, మందులు అందజేసారు. పొన్నగంటి సత్య కోటేశ్వరి దాతృత్వంతో గోశాలకు దాణా అందజేసారు. పడాల వృద్ధాశ్రమంలో మట్టే లావణ్య దాతృత్వంతో సిమెంట బెంచ్ అందజేసారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు టవల్స్, సబ్బులు, పండ్లు పంపిణీ చేసారు. మరోవైపు స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి సత్రంలో విజయవాడ కామినేని హాస్పటల్స్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. ఇసిజి, ఎకో, షుగర్, బిపి పరీక్షలు ఉచితంగా చేసారు. ఈ సందర్భంగా గవర్నర్ కృష్ణాజీని శాలువాలు, కిరీటం, గజమాలతో సత్కరించి జ్ఞాపిక అందజేసారు. ఆయన మాట్లాడుతూ తన చేతులు మీదుగా వాసవి, వనిత క్లబ్ లు ఇంత పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. తమ జిల్లా పరిధిలో తాడేపల్లిగూడెం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్‌లు సేవా కార్యక్రమాలతో ముందంజలో ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమాలలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మండవల్లి నాగేంద్రరావు, కార్యదర్శి మండా బ్రహ్మాజీ, కోశాధికారి నున్న బాలత్రిపుర సుందరరావు (సుందరం), రీజియన్ ఛైర్మన్ జి.బాలమురళీకృష్ణ, డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ కేదార్‌శెట్టి రవికుమార్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ జి.వెంకటేశ్వర్లు, జోన్ ఛైర్‌పర్సన్ నున్న శ్రీనాగలక్ష్మి, వనిత క్లబ్ సెక్రటరీ పొన్నగంటి స్వర్ణకాంతి, ట్రెజరర్ కొకకళ్ళ ప్రభ, వాసవి క్లబ్ సెక్రటరీ పసుమర్తి అనిల్, ట్రెజరర్ మండ పవన్, సింహాద్రి పద్మ, మహాలక్ష్మి, కె.రాణి, స్వర్ణరోజా, లీల, శాంతి, జి.మంగ, కె.సుశీల, పి.వాసవి, పి.విజయలక్ష్మి, పి.పద్మావతి, డిస్ట్రిక్ట్ జాగృతి ఛైర్మన్ పులవర్తి రాంపండు, పులవర్తి మల్లికార్జున్, భోగవల్లి రమేష్,మద్దుల బాలాజీ, పొన్నగంటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు. దాతలను సత్కరించి జ్ఞాపికలు అందజేసారు.



పడాల వృద్ధాశ్రమంలో వాసవి, వనిత క్లబ్ సేవా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గవర్నర్ కృష్ణాజీ

# షణ్ముఖునికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూన్ 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో అధ్యాత్మిక చింతన వెల్లి విరుస్తుంది. ధార్మిక దివ్యక్షేత్రంలో ప్రతి రోజూ ధార్మిక కార్యక్రమాలతో తులతూగుతుంది. స్థానిక భక్తులే కాకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కూడా ఆధ్యాత్మిక చింతతనలో తన్మయత్వం పొందుతున్నారు. పట్టణానికి ఓ వైపు దుర్గంబా కొండ మరో వైపు సుబ్రమణ్యం స్వామి ఆలయం కుమారస్వామి తిప్పగా వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుంది. మంగళవారం పట్టణంలోని సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణంలోని తేరు వీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయం అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న కుమారస్వామి కొండపై వెలసిన సుబ్రమణ్యం స్వామి ఆలయం, శ్రీకాళహస్తీశ్వరాలయంలో రంగుల గోపురం పక్కన వెలసిన స్వామి, ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో విశేషాభిషేకాలు నిర్వహించారు. ముఖ్యంగా తేరువీధిలో వెలసిన 'షణ్ముఖ స్వామి' ఆలయంలో స్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు. వందలాది లీటర్ల పాలు, పెరుగు, తేనే, విభూది, గంధం, కుంకుమ, పసుపు, సకల సుగంధ ద్రవ్యాలతో పూజలు అభిషేకాలు నిర్వహించారు. చూపరులను ఇట్టు ఆకట్టుకునే రీతిలో అర్చకులు ప్రసాద్, మురళిలు తీర్చి దిద్దుతున్నారు.



షణ్ముఖస్వామికి ప్రత్యేక అలంకారాలు

**షణ్ముఖ స్వామి ఆలయానికి పోటెత్తున్న భక్తులు:** శ్రీకాళహస్తి పట్టణంలోనూ, ఆలయంలో పలు సుబ్రమణ్యం స్వామి ఆలయాలున్నాయి. అయితే తేరువీధిలో ఆలయప్రధానార్చకులు స్వర్గీయ బాబు గురుకుల్స్‌కు చెందిన ఆలయం షణ్ముఖ స్వామి ఆలయం. ఇక్కడ సుబ్రమణ్యం స్వామి ఆరుముఖాలతో వెలసి దర్శనమిస్తున్నారు. ఈ ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉండటంతో ఇక్కడకు పట్టణ నలు మూలల నుంచి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. భక్తులు ప్రతి ఒక్కరు పాలను, పెరుగును అందిస్తున్నారు. వాటితో అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఇక ఇక్కడ స్వాములు నిర్వహిస్తున్న అలంకారాలు ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. ఇక భక్తులు వచ్చిన వారికి దాన ధర్మాలు చేస్తున్నారు. ఇక్కడ వెలసిన వినాయకుడు మహిమాన్వితుడని చెబుతారు. ఉదయం సూర్యోదయం నుంచి రాత్రి 9గంటల వరకు ఈ ఆలయంలో విశేష పూజలు, అలంకారాలు నిర్వహిస్తున్నారు. కాగా ఆలయంలోని రంగుల గోపురం పక్కనే వల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం వెలసి భక్తుల కొంగు బంగారంగా వరాలిస్తున్నారు. ముఖ్యంగా ఇక్కడి ఆలయాల్లో కణితలు వచ్చిన వారు స్వామికి బెల్లం ముద్దలను నైవేద్యంగా పెట్టి పట్టణ నడిబొడ్డులోని నారద పుష్కరణిలో వేస్తున్నారు. కొన్ని వారాలకు వారికి నయం అవుతుందనే నమ్మకం ఉంది.

# ఎసిబికి చిక్కిన ఎర్రగుంట్ల సిఐ మంజునాథరెడ్డి

### ఓ లారీ యజమానిని వేధిస్తూ లంచం డిమాండ్

### రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన ఓ పాత్రికేయుడు

### ఇరువురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న తిరుపతి ఎసిబి అదనపు ఎస్పీ దేవప్రసాద్

**కడప క్రైం, జూన్ 20, ప్రభాతవార్త:** అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అధికారులు జూలు విధిలించారు. లంచం డిమాండ్ చేస్తూ మధ్యవర్తిద్వారా లంచం తీసుకుంటున్న కడప జిల్లా ఎర్రగుంట్ల సీఐ మంజునాథరెడ్డిని మంగళవారం ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఇతనికి లంచం ఇచ్చే విషయంలో మధ్యవర్తిగా కొనసాగిన పాత్రికేయుడును కూడా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ అవినీతి సీఐ మంజునాథరెడ్డి అరెస్టుకు సంబంధించి తిరుపతి ఏసీబీ అదనపు ఎస్పీ దేవప్రసాద్ అందించిన వివరాల మేరకు.. ఎర్రగుంట్లకు చెందిన గరీష గంగాధర్‌రెడ్డి 2018లో ఓ లారీని కొనుగోలు చేసి దాని ద్వారా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గరీష గంగాధర్‌రెడ్డి ఎర్రగుంట్ల గనుల్లో ఉన్న నాపరాయి పౌడర్‌ను ప్రొద్దుటూరు తదితర ప్రాంతాల్లోని ఇటుక బట్టీ



వ్యాపారస్థులకు సరఫరా చేస్తూ వ్యాపా రం చేసుకుంటున్నా డు. ఈ క్రమంలో సీఐ మంజునాథరెడ్డి నాపరాయి పౌడర్‌ను సరఫరా అక్రమమని లారీని అదుపులోకి తీసుకోవడంతో పాటు ఓనర్ గంగాదర్‌రెడ్డిపై కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు గురిచేసే వాడు. ఈ నేపథ్యంలో నెలకు గతంలో రూ.15వేలు లంచం ఇచ్చేం దుకు గంగాదర్‌రెడ్డి అంగీకరించి ప్రతి నెలా ఇచ్చేవాడు. అయితే సీఐ మంజునాథరెడ్డి నెల నెలా రూ.15వేలు సరిపోదని లోడుకు రూ.3300 చెల్లించాలని అదీ లేనిపక్షంలో రూ.1000 ఇవ్వాలని డిమాండ్ చేయడంతో గంగాధర్‌రెడ్డి అంత డబ్బు ఇవ్వలేనని తన లారీని ఇంటి వద్దనే ఉంచుకున్నాడు. అయితే స్థానికంగా ఉన్న ఓ పాత్రికేయుడు లారీ ఓనరుకు, సీఐల మధ్య నెల మామూళ్ల విషయంలో రాజీ కుదుర్చి నెలకు రూ.18వేలు ఇచ్చేలా ఇరువురిని ఒప్పించాడు. ఈ క్రమంలో గంగాధర్‌రెడ్డి ఈనెల 10వ తేదీ పాత్రికేయుడు ద్వారా రూ.18వేలు వారిద్దరి మధ్య జరిగిన ఒప్పందం మేరకు సీఐ తీసుకున్నాడు. అయితే ఇంకా రూ.8600 ఇవ్వాలని గంగాదర్‌రెడ్డిపై సీఐ ఒత్తిడి చేయడంతో పాటు లారీని ఆపి కేసులు పెడతామని బెదిరిం చడంతో ఆయన కడప ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. ఈ మేరకు తిరుపతి ఏసీబీ అదనపు ఎస్పీ దేవప్రసాద్ తన సిబ్బందిని ఆదేశించి మధ్యవర్తి ద్వారా రూ.8600నగదు తీసుకుంటుండగా వారిని పట్టుకున్నారు. సీఐ మంజునాథరెడ్డి, పాత్రికేయుడును అదుపులోకి తీసుకొని విచారించి వారిరువురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్పీదేవప్రసాద్ తెలిపారు. గత కొంత కాలంగా జిల్లాలో పోలీసు శాఖతో పాటు పలు శాఖల్లో ఈ అవినీతి అక్రమాలు జోరుగా సాగుతున్నా ఏసీబీ స్తబ్దుగా ఉంటోంది. అయితే గరిష గంగాధర్‌రెడ్డి ఫిర్యా దుతో తమ ఉనికి కోసం ఒక్కసారిగా ఏసీబీ పోలీసుశాఖపైనే దాడి చేసి సీఐని అరెస్టు చేయడం పట్ల జిల్లాలో చర్చనీ యాంశంగా మారింది. దీంతో అవినీతి అధికారులగుండెల్లో దడ పుట్టడంతో పాటు ఒక్కసారిగా లంచం తీసుకుంటున్న అధికారులు ఉలిక్కిపడ్డారు.

# పవన్‌కల్యాణ్ ప్రసంగంపై ముద్రగడ లేఖ

**కాకినాడ బ్యూరో, జూన్ 20, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు సూటి ప్రశ్నలతో కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం లేఖ విడుదల చేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి ముద్రగడ స్వగృహంలో మంగళవారం విడుదల చేసిన లేఖలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్రలో పదేపదే ప్రసంగాలలో తొక్క తీస్తా నార తీస్తా కింద కూర్చోబెడతా అనడం సరైన చర్య కాదని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఎంతమందిని తొక్క తీశారో నార తీశారో సెలవు ఇవ్వాలి అని పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యేలపై తిట్ల దండకం కాదండి రాష్ట్ర సమస్యలపై దృష్టి సారించండి అంటూ హితవు పలికారు. పార్టీ పెట్టిన తర్వాత పలువురి చేత ప్రేమించబడాలి కాని వీధి రౌడీలా మాట్లాడటం సరైన చర్య కాదు పవన్ కళ్యాణ్ అంటూ ఛలోక్తులు విసిరారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ మీరన్నట్టే దొంగ అయితే వచ్చి ఎన్నికల్లో ఆయనపై పోటీ చేసి ఓడించాలంటూ సవాల్‌గా లేఖలో పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు తన లేఖ ద్వారా సూటి ప్రశ్నలను కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం వేశారు.

# కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల ఇళ్లల్లో సోదాలు

### అక్రమ సంపాదనతో కూడబెట్టిన ఆస్తుల డాక్యుమెంట్లు,నగదు, ఆభరణాలు స్వాధీనం

**విజయవాడ క్రైం,జూన్ 20,ప్రభాతవార్త:** అవతవకలకు పాల్పడిన కమర్షియల్ టాక్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తున్న నలుగురు ఉద్యోగులను అరెస్ట్ చేసిన పటమట పోలీసులు, వారితో పాటు పరారీలో ఉన్న మరో ఉద్యోగి ఇంటిపై దాడులను మంగళవారం నిర్వహించారు. విజయవాడ డివిజన్, కమర్షియల్ టాక్స్ కార్యాలయ డిప్యూటీ కమీషనర్ గత నెల 30న తమ డివిజన్ లోని ఇంటలిజెన్స్ విభాగంలోని కొంత మంది ప్రభుత్వాధికారులు ఉద్దేశ్యపూర్వకంగా ప్రభుత్వాదాయానికి నష్టం కలిగించే విధంగా డీలర్లు, వ్యాపారస్థులతో కుమ్మక్కై వారి పదవులను దుర్వినియోగం చేస్తూ వారి స్వప్రయోజనాల కోసం తనిఖీలు, దాడులు చేస్తూ సమన్ల రూపంలో తప్పుడు రికార్డులు సృష్టించి, పంపిణీ రిజిష్టర్‌లోని ఫైళ్ళను మాయం చేసి ఎపి జిఎస్‌టి చట్టం 2017 క్రింద పొందుపర్చబడిన విధిని ఉల్లంఘించారని ఇచ్చిన ఫిర్యాదుపై పటమట పోలీసులు కేసు నమోదు చేశారు. దీని దర్యాప్తుపై సిపి క్రాంతి రాణా టాటా ఏసిపి స్థాయి అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర విచారణ జరిపి నిందితులను గుర్తించారు. విజయవాడ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న జిఎస్‌టి అధికారి బి.మెహర్ కుమార్, గుడివాడ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న జిఎస్‌టి అధికారి కె.సంధ్య, చీఫ్ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ కెవి చలపతి, విజయవాడ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్నన ఆఫీస్ సబార్డినేట్ ఎం.సత్యన్నారాయణ, చీఫ్ కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరిం టెండెంట్ కె.రామ సూర్యనారాయణలపై కేసు నమోదు చేశారు. వీరిలో నలుగురిని అరెస్ట్ చేసి రిమాండుకు పంపారు. వారు చేసిన అవకతవకలపై, వారు కల్గి ఉన్న అక్రమ ఆస్థులపై పూర్తి సమాచారం సేకరించేందుకు ఎసిబి కోర్టు నుండి ముందస్తుగా అనుమతిని పొందారు. సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని పర్యవేక్షణలో సెంట్రల్ ఎసిపి భాస్కరరావు నేతృత్వంలో ఆరు ప్రత్యేక బృందాలు నిందితుల ఇళ్ళపై మంగళవారం ఏక కాలంలో సోదాలను నిర్వహించారు. ఈ సోదాల్లో నిందితులు అక్రమ సంపాదనతో కూడబెట్టిన ఆస్థులకు సంబంధించిన డాక్యుమెంట్లు, నగదు, బంగారు, వెండి ఆభరణాలు, విలువైన సమాచారం నిక్షిప్తమై ఉన్న నిందితులకు చెందిన లాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్‌లు, కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో కనిపించకుండా పోయిన ఫైల్స్ వివరాలను సేకరించారు. మరిన్ని విలువైన ఆస్థి పత్రాల కోసం, కేసుకు సంబంధించిన ఇతర ఫైళ్ళ కోసం ఇంకా సోదాలను కొనసాగిస్తున్నారు. ఇప్పటి వరకు సోదాల్లో స్వాధీనం చేసుకున్న సొత్తును నేడు కోర్టుకు వశపరుస్తామని ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా తెలిపారు.



సోదాల కోసం నిందితుల ఇళ్ల వద్దకు చేరిన పోలీసులు

# మార్గదర్శిలో అక్రమాలు నిజమే

### ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో అనేక అక్రమాలు జరిగాయని ఎపి సిఐడి అదనపు డిజి సంజయ్ తెలిపారు. హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ 1982 చిట్‌ఫండ్ చట్టాన్ని మార్గదర్శి సంస్థ ఉల్లంఘించి అక్రమంగా పెద్ద ఎత్తున డిపాజిట్లు సేకరించిందని, ఈ నిధులను ఇతర కంపెనీలకు బదలాయించడంతో పాటు వివిధ మార్గాల్లో తప్పుడు పద్ధతుల్లో పెట్టుబడులుగా పెడుతో ందని తెలిపారు. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌పై మార్చి పదవ తేదీన విచారణ చేబట్టామని, ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఏడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని ఆ యన అన్నారు. ఇందులో ఎ1గా రామోజీరావు, ఎ2గా శైలజా కిరణ్, ఎ3, ఎ4గా మార్గదర్శి ఫోర్‌మెన్, ఎ5గా ప్రిన్సిపల్ ఆడిటర్ శ్రవణ్ కుమార్ నిందితుల పేర్లను చేర్చినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు ఐదుగురు నిందితులను విచారించినా వారు సహకరించలేదని సంజయ్ వెల్లడించారు. వేల కోట్ల రూపాయల ్లా వాదేవీలు నిర్వహిస్తున్న మార్గదర్శి కంపెనీ లెక్కలు చూస్తే అంతా అయారాం, గయారాం, గోల్‌మాల్ గోవిందం తరహాలో వుందని ఎవరికయినా అర్థమవుతుందని ఆ యన తెలిపారు. ఈ కేసులో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఇచ్చిన సమాచారం ఆడిటింగ్ చేశామన్నారు. 108 బ్రాంచిలతో నాలుగు రాష్ట్రాల్లో మార్గదర్శి కార్యకలాపాలు సా గిస్తోందని, ఎపిలో 37 శాఖలు, 2351 గ్రూప్‌లు వున్నాయని ఆయన తెలిపారు. రెండు జిఒల ద్వారా ప్రభుత్వం 1035కోట్ల ఆస్తులను అటాచ్ చేసిందని సంజయ్ తెలిపారు. మార్గదర్శికి ఆస్తులతో పాటు మ్యూచువల్ ఫండ్స్ కూడా వున్నాయని, కంపెనీ మూతపడితే ఖాతాదారులకు డబ్బులు చెల్లించాల్సి న బాధ్యత స్టాంప్స్, రిజిస్ట్రేషన్ శాఖకు వుంటుందని సంజయ్ తెలిపారు.

# అందుబాటులోకి ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా ప్రశ్న పత్రాలు

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపిలో ఇటీవల జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్1 మెయిన్స్ ప్రశ్నా పత్రాలు అందరికి అందుబాటులోకి వచ్చాయి. ఏపీపీఎస్సీ వీటిని ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచాయి. జూన్ 3 నుంచి 10వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 10 కేంద్రాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు 5,028 మంది అభ్యర్థులు హాజరయ్యారు. తాజాగా ఏపీపీఎస్సీ అధికా రులు ఈ పరీక్షపేపర్లను ఏపీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసారు. పరీక్ష రాసిన వారితో పాటు ఈ తరహా పరీక్షలకు సిద్ధ పడుతున్న అభ్యర్థులకు ఇవి ఉపకరిస్తాయని ఏపీపీఎస్సీ అభివృద్ధి పడుతుంది. ఈ పేపర్లను పోటీ పరీక్షలకు హాజరయే ్య వారు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, వీటి డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్‌లో ప్రత్యేకంగా ఒక లింక్‌ను నిర్దేశించారు. దానిపై లింక్ చేసి, ప్రశ్నా పత్రాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చును.

# ఐకమత్యమే బలం..రాబోవు ఎన్నికల్లో అదే మన విజయం

### ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అధికారం లోవున్న మనమంతా రాష్ట్రస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు



పార్టీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

పలు బాధ్యతలను నిర్వర్తిస్తున్న మనమంతా సంఘటితంగా పనిచేస్తే మళ్ళీ విజయం సాధిస్తామని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని అభివృద్ధిపరంగా అగ్రభాగాన నిలుపుతున్నామని ప్రభుత్వ సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో, దాతల తోడ్పాటుతో అసంఖ్యాక పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్ మహ్మద్‌పేట గ్రామంలో రాత్రి ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత కార్యకర్తలు ఉదయభానుకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం అభివృద్ధి-సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తాను ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేనివారే ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. చంద్రబాబు చెప్పే మాటలన్నీ అబద్దాలేనని, ప్రజలు ఎవ్వరూ వీరి మాటలను నమ్మేస్థితిలో లేరని అన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించేందుకు ప్రతి కార్యకర్త కృషిచెయ్యాలని, మళ్ళీ జగన్మోహనరెడ్డిని సిఎంగా చేయటం ద్వారానే రాష్ట్రంలో అభివృద్ధి పనులు, పేదలకు అద్భుతమైన పథకాలు అందుతాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాలకు 175 స్థానాల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తంచేశారు.

కాగా కార్యక్రమంలో కెడిసిసి ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, జగ్గయ్యపేట నియోజకవర్గ యువజన నేత, కౌన్సిలర్ సామినేని వెంకటకృష్ణప్రసాదు, యార్డు ఛైర్మన్ ముత్తినేని విజయశేఖర్ తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండల వైఎస్ఆర్‌సిపి బిసిసెల్ అధ్యక్షునిగా చాపల వెంకటేశ్వర్లును నియమించినట్లు విప్‌ఉదయభాను ప్రకటించారు.

# పేదలను హింసించడం జగన్‌కు ఆనందం

### పాదయాత్రలో నారా లోకేష్

**రాపూరు(నెల్లూరు), జూన్20 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద ప్రజలను హించించడం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ఆనందమని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. యువగళం పాదయాత్ర 132వ రోజు మంగళవారం రాపూరు మండలంలోని అంజనేయపురం, రాపూరు, మద్దెలమడుగు, మసీదుపేట, బండేపల్లి, సిద్దవరం గ్రామాలలో నిర్వహించారు. అనంతరం అక్కడి నుండి తిరుపతి జిల్లా డక్కిలి మండలంలో పాదయాత్ర ప్రవేశించింది. రాపూరులో పలువురు మహిళలు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి లోకేష్‌కు వారి సమస్యలను చెప్పుకున్నారు. కరెంటు చార్జీలు విపరీతంగా పెంచారని, నిత్యావసర సరుకులు ధరలు అకాశాన్ని అంటుతున్నాయని, వంట గ్యాస్ ధర విపరీతంగా పెంచారని తెలిపారు. ఇందువల్ల వచ్చే ఆదాయం చాలక బతకడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పేదలు భాదపడుతుంటే జగన్ ఆనందపడుతాడనితెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పన్నులు భారం తగ్గిస్తామని, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఆందిస్తామనిచెప్పారు. మద్దెలమడుగు సెంటర్‌లో మండలంలోని జోరేపల్లి గ్రామస్తులు లోకేష్‌ను కలసి తమ గ్రామం నుండి సిద్దవరం గ్రామానికి 2 కిలోమీటర్లు రోడ్డు పారెస్ట్‌లో వుందని అందువల్ల రోడ్డు లేకపోవడంతో తాము వెంకటగిరి తిరుపతి వెళ్లాలంటే ఆదనంగా 17 కిలోమీటర్లు చుట్టూ తిరిగి వెళ్లాల్సివస్తుందని, అటవీ అనుమతితో రోడ్డు నిర్మిస్తే తామకు దూరంతో పాటు, కాలం కూడా ప్రయాణానికి కలిసి వస్తుందని తెలిపారు. లోకేష్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి ఆదికారంలోకి వచ్చిన తరువాత ప్రజలను గాలికి వదిలివేశాడన్నారు. టిడిపి ఆధికారంలోకి వచ్చిన వెంటనే అటవీ అనుమతులతో రోడ్డు నిర్మించి ప్రజల ఇబ్బందులు తీర్చుతామని తెలిపారు. పాదయాత్రలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, టీడీపీ నాయకులు డాక్టర్ బొలగల మస్తాన్ యాదవ్, ఆనం కైవల్యా రెడ్డి, ఆనం శుభకర్‌రెడ్డి, టిడిపి నాయకులు దందోలు వెంకటేశ్వరరెడ్డి, కొండ్లపూడి రాఘవరెడ్డి, పచ్చిగళ్ల రత్నం, నువ్వుల శివరామ కృష్ణ షేక్ ముక్తియార్, పెద్ద ఎత్తున జిల్లాలోని పలువురు టిడిపి అగ్రనేతలు, పెద్ద ఎత్తున టిడిపీ కార్యకర్తలు వున్నారు.



పాదయాత్ర చేస్తున్న నారా లోకేష్

# మచిలీపట్టణంలో బాలికపై అత్యాచారం

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా మచిలీపట్టణంలో ఘోరం చోటు చేసుకుంది. ఒక బాలికకు మత్తు మందు ఇచ్చి అత్యాచారం చేసాడో యువకుడు. నగరానికి చెందిన సతీష్ అనే యువకుడు కొంత కాలం కితం స్థానికు రాలైన ఒక బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఆమెను మంచి మాటలతో మచ్చిక చేసుకున్నాడు. ఆమె స్నేహంగా మసులుతూ వచ్చాడు. ఆమెను ఎదో విధంగా లోబర్చుకోవాలని సతీష్ ప్రయత్నించాడు. అయితే ఆ బాలిక అతనితో హద్దులు మీరి ప్రవర్తించడానికి అవకాశం కల్పించలేదు. ఈ క్రమంలో అతను బాలిక విషయాన్ని తన స్నేహితులు కల్యాణ్, మణికంఠలకు తెలిపాడు. దాంతో వాళ్ళు సతీష్‌ను ఆమెను నమ్మకంగా పిలిపించి అత్యాచారం చేయమని సలహాఇచ్చారు. వాళ్ళు చెప్పినట్లుగానే బాలికను కలవాలని ఉందని ఓ ప్రాంతానికి పిలిపించాడ. ఆమెకు తెలియకుండా మత్తు మందు కలిపిన డ్రింక్‌ను తాగించాడు. అది తాగిన తరువాత బాలిక మత్తులోకి జారుకుంటుండగా ఆమెను తీసుకుని ఓలాడ్జికి తీసుకుని వెళ్ళాడు. అక్కడ ఆమె అత్యాచారానికి పాల్పడ్డాడు. మత్తునుంచి కోలుకున్న తరువాత సతీష్‌ను ఆమె నిలదీసింది. అయినప్పటికి ఇంటికి వెళ్ళి జరిగిన వాస్తవాన్ని తల్లిదండ్రులకు వివరించి. వాళ్ళతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఈ ఘటనపై 376ఫోక్సో కేసును నమోదు చేసారు. సతీష్‌ను అరెస్ట్‌చేసికోర్టులో హాజరుపరిచారు. అతనికి సహకరించిన ఇద్దరు స్నేహితులు పరారీలో ఉన్నారు.

## పోలీసుల అదుపులో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేత సూర్యనారాయణ!

**విజయవాడ,జూన్20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారనే ఆరోపణలపై విజయవాడ పటమట పోలీసులు నమోదు చేసిన కేసులో ఏ5 నిందితునిగా ఉన్న ఏపీ ఉద్యోగుల సంఘం నేత కెఆర్ సూర్యనారాయణను పోలీసుల అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.అధికారికంగా ఆయన అరెస్ట్‌ను పోలీసులు ధృవీకరించాల్సి ఉందన్నారు.సూర్యనారాయణ ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం విజయివాడ ఏడిజే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఈ నెల 15వ తేదిన తిరస్కరించింది. ఈనెల ఒకటవ తేది నుంచి అజ్ఞాతంలో ఉన్న సూర్యనారాయణ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తునే ఉన్నాయి.ఈ క్రమంలో విశాఖ, విజయవాడ, ఢిల్లీతో పాటు పలునగరాల్లో గాలించిన పోలీసులు నిన్న సూర్యనారాయణను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.నగరంలోని ఓ రహస్య ప్రదేశంలో ఆయనను ఉంచి విచారణ జరుపుతున్నట్లు సమాచారం. సూర్యనారాయణ వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగిగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల్లో ఒక సంఘం నేతగా ఆయన ఏపీ ప్రభుత్వంపై నేరుగా గవర్నర్‌కు ఫిర్యాదు చేసి,వివాదాల్లో ఇరుకున్నారు.ఆయనకు ఈ విషయంలో ప్రభుత్వం ద్వారా నోటీసు అందుకున్నారు.ఈ నోటీసుకు ఆయన వివరణ ఇవ్వాల్సిన తరుణంలో హైకోర్టు ద్వారా తాత్కాలిక ఉపశమనం పొందారు.అయితే ఆయన ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించారనే అభియోగాల్లో నిందితునిగా పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ క్రమంలో ఆయన ముందస్తు బెయిల్ కోసం ఆయన న్యాయస్దానంను ఆశ్రయించారు.అయితే ఆయనకు ఆ దిశలో ప్రతికూల ఫలితం వచ్చింది.దాంతో ఆయన అరెస్ట్ అనివార్యమైన స్దితిలో అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు.ఇప్పుడు ఆయన పోలీసుల అదుపులో ఉన్నారంటున్నారు.

# విశాఖలో కీచక స్వామీజీ లీలలు

### 15యేళ్ల బాలికపై లైంగిక దాడి
### గొలుసులతో బంధించి అత్యాచారం చేసినట్టు బట్టబయలు
### తప్పించుకొని విజయవాడ చేరుకొన్న బాధితురాలు
### విజయవాడ దిశా పీఎస్‌లో కేసు నమోదు
### ఎంవీపీ పీఎస్‌కు బదలీ, దర్యాప్తు



**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త:** స్వామి జీ ముసుగులో కొందరు ఎన్నో ఆచారకాలకు పాల్పడుతున్నారు. అక్రమ దందాలు నడపడమే కాదు...మహిళల పట్ల అసభ్యంగా ప్రర్తిస్తున్నారు. మాయమాటలు చెప్పి ముసుగులో దింపడమో తమ మాట వినకపోతే బలవంతంగా లొంగదీసుకోవడమో చేస్తున్నారు. చివరికి కామంధులు మైనర్ బాలికల్ని కూడా విడిచిపెట్టడం లేదు తాజాగా విశాఖ నగరంలో ఈ తరహా ఘటనే వెలుగు చూసింది స్వామీజీ ముసుగులో లీలలు కొనసాగిస్తున్నట్టు గుట్టురట్టయి ్యంది వివరాల్లోకి వెళ్తే విశాఖ నగరంలో కీచక స్వామీజీ లీలలు వెలుగులోకి వచ్చాయి 15ఏళ్ల బాలికపై అత్యాచారం ఘటన వెలుగు చూసింది ఆశ్రమంలో బాలికపై కీచక స్వామి లైంగిక దాడికి పాల్పడినట్లు బాధితురాలు వాపోతుంది. వెంకోజీపాలెంలోని జ్ఞానానంద రామానంద ఆశ్రమంలో ఘటన చోటుచేసుకుంది 15ఏళ్ల బాలికపై పూర్ణానంద స్వామి గొలుసులతో బంధించి బాలికపై అత్యాచారం చేసిన వైదనం బట్టబయలైంది. అయితే బాలిక అతని చెంత నుంచి తప్పించుకుని విజయవాడకు చేరుకుంది. బాలకి తల్లిదండ్రులు చిన ్నప్పుడే చనిపోవడంతో పాప పెద్దమ్మ పాపను ఆశ్రమంలో చేర్పించింది. ఆ స్వామిజీపై కఠిన చర్యలు తీసుకోవాలని బంధువులు వాపోతున్నారు. ఈ ఘటనపై విజయవాడ దిశా పోలీసులు కేసు నమోదు చేసారు. తదుపరి దర్యాప్తు అనంతరం ఈ కేసును విశాఖలో ఎంవిపి పోలీసు స్టేషన్ కు బదిలీ చేశారు.

**బాలిక సాహసం..స్వామీజీ బండారం బట్టబయలు:** విశాఖలోని వెంకోజీపాలెంలో శ్రీ జ్ఞానానంద పేరుతో సంపూర్ణనంద స్వామిజీ ఒక ఆశ్రమం నడుపుతున్నాడు. ఈ ఆశ్రమంలో ఓ బాలిక పెరుగుతోంది. రాజమండ్రి దగ్గరలోని గండెపల్లికి చెందిన ఆ బాలిక చిన్నప్పుడే తన తల్లిదండ్రుల్ని కోల్పోయింది. తనకు పన్నెండేళ్ల వయసు ఉన్నప్పుడు ఆ ఆశ్రమంలో చేరింది. అప్పటి నుంచి అక్కడే ఉంటున్న ఆ బాలికపై కీచక స్వామి లైంగిక దాడి చేశాడు. తర్వాత ఎంతో సాహసంతో చాకచక్యంగా వ్యవహరించి ఆ ఆశ్రమం నుంచి బాలిక బయటడింది. వారి కంట పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఎక్కడికైనా పారిపోవాలనుకొని ఓ ట్రెయిన్ ఎక్కింది ఆ ట్రెయిన్లో కంకిపాడు కు చెందిన ఓ కుటుంబానికి ఆ యువతి దొరికింది. తనకు జరిగిన అన్యాయం గురించి వారికి వివరించింది. ఆ కుటుంబ సమాయంతో ఆ బాలిక విజయవాడ సీడబ్ల్యూసీకి చేరింది అంతకుముందే ఆ కుటుంబం కంకిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అక్కడి నుంచి ఆ బాలికని తీసుకెళ్లి విజ యవాడ సీడబ్ల్యూకి ఆ కుటుంబం అప్పగించింది సీడ బ్ల్యూకి ఆ కుటుంబం అప్పగించింది. సీడబ్ల్యూసీ ద్వారా ఆ బాలిక దిశ పోలీసుల్ని ఆశ్రయించింది. ఆ బాలిక ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి విచారణ అనంతరం విశాఖలోని ఎంవీపీ పీఎస్‌కు బదిలీ చేశారు.

## ముద్రగడ..ఎవరికోసం .. దేనికోసం ఈ ఆరోపణలు

### కాపులకు రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్న జగన్‌కు వత్తాసు పలకడం సిగ్గుచేటు: బాబ్జీ



**కొత్తపేట, జూన్ 20, ప్రభాతవార్త:** రాజకీయాలకు, కాపు ఉద్యమానికి దూరంగా ఉంటున్నానని చెప్పిన ముద్రగడ పద్మనాభం ఇప్పుడు ఏ కారణంతో బయటకు వచ్చి ఆరోపణలు చేస్తున్నారో చెప్పాలని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడారు. కాపు ఉద్యమ సమయంలో ముద్రగడ పద్మనాభం తనను, తన కుటుంబాన్ని పోలీసులు వేధించారని టిడిపి ప్రభుత్వంపైనా, చంద్రబాబు పైనా అవాస్తవ ఆరోపణలు చేస్తూ కులసు ్థలను పక్కదోవ పట్టించారన్నారు. అగ్రకుల రిజర్వేషన్లలో 5శాతం కాపులకు కేటాయించిన చంద్రబాబు నాయుడును నిత్యం విమర్శించిన ముద్రగడ రిజర్వేషన్లు అవసరం లేదన్న జగన్‌ని ఒక్కమాట అనలేకపోయారని ధ్వజమెత్తా ్రరు. ఎన్నికల అనంతరం వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యమం నుంచి పక్కకు తప్పుకున్నట్టు ప్రకటించి చేతులు దులిపేసుకున్న ముద్రగడ ఇప్పుడు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేకతను, పాలక ఎమ్మెల్యేల పనితీరుపై ఒక ప్రతిపక్ష పార్టీ అధ్యక్షుడిగా విమర్శనాత్మకంగా మాట్లాడుతుంటే ఆయనపై లేఖల పేరుతో విమర్శలు చేయడం ఆయన తీరుకు అద ్దం పడుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ పార్టీని స్థాపించి గత పదేళ్లుగా ఆ పార్టీ అధినేతగా రాజకీయ కార్యక్రమాలు నిర్వహిసు ్తంటే ఆయనను సినీ నటుడిగా పేర్కొంటూ పద్మనాభం లేఖ రాయడం ఆయన స్వభావానికి నిదర్శనంగా నిలుసు ్తందన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి వైసిపి అధినేత వైఎస్ జగన్ తరుపున ఆయన పని చేయడాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనించారన్నారు. 1994లో కొత్తపేటలో స్వర్గీ ్గయ సలాది స్వామి నాయుడు కాపు రిజర్వేషన్ పోరాట సమితి తరుపున అలుపెరగని పోరాటం చేస్తే ఆ ఉద్యమాన్ని తన చేతుల్లోకి తీసుకుని రాష్ట్ర కాపు నాయకుడిగా పద్మనాభం నిజ స్వరూపం గుర్తు చేశారు. కేవలం తన ప్రయోజనాలే పరమావధిగా కార్యక్రమాలు చేపట్టే పద్మనాభం నిజ స్వరూపం ఆయన లేఖలతో బహిర్గతం అయ్యిందన్నారు. టిడిపి పార్టీ పైనా, ఇతర పార్టీలపైనా విమర్శలు చేయాలను కుంటే మళ్ళీ రాజకీయాల్లోకి వచ్చి చేయాలన్నారు. అంతే తప్ప కులం ముసుగులో ఆరోపణలు చేస్తే కులస్థులు ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్న విషయాన్ని పద్మనాభం గ్రహించాలని హితవు పలికారు.

# దొంగ కేసులు పెట్టడంలో సిఎం జగన్‌కి డాక్టరేట్ ఇవ్వాలి

### వైఎస్ కుటుంబం నవ్వుల పాలు అవుతుంటే బాధేస్తోంది: మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి

**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో :** దొంగ కేసులు పెట్టడంలో సీఎం వైఎస్ జగన్‌కి డాక్టరేట్ ఇవ్వాలని, వైఎస్ కుటుంబం నవ్వుల పాలు అవుతుంటే బాదేస్తోందని మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలో బిజెపి 9 ఏళ్ల పాలనపై బిజెపి మహజన సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నేత, మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డితోపాటు బిజెపి ఏపి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ సునీల్ డియోదర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ తీర్పుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తీరని నష్టం చేకూరుతుందని, ఈ విషయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంలు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ సీఎం, బిజెపి నేత కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి సామాన్య ప్రజల కష్టాలు తెలుసు కాబట్టే దేశంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలనను కొనసాగిస్తున్నారన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 9ఏళ్ల పాలనలో దేశంతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని విధాలా సహకారాన్ని అందిస్తున్నారన్నారు. తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో సాగునీటి రంగానికి జీవనాడి అయిన పోలవరం నిర్మాణంవల్ల రాయలసీమకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించే రాష్ట్ర విభజనను వ్యతిరేకించానన్నారు. ప్రధానంగా క్రిష్ణ ట్రిబ్యూనల్ (బ్రిజేష్‌కుమార్) కమిటీ నిర్ణయం వల్ల మిగులు జలాలపై ఆంధ్రప్రదేశ్‌కు నష్టం చేకూరే అవకాశం ఉన్నందు వల్ల సుప్రీం కోర్టులో తాను సీఎంగా ఉన్న సమయంలో పిటీషన్ వేసి ఆ తీర్పును నిలువరించ గలిగామన్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతోందని, ఇప్పటికైనా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సీఎంలు ఈ తీర్పుపై దృష్టి కేంద్రీకరించి బ్రిజేష్‌కుమార్ తీర్పుపై పోరాడాలని లేదంటే రానున్న రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తాగునీటి విషయంలో తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాల పునర్విభజన వల్ల అస్తవ్యస్థంగా జిల్లాలఏర్పాటు జరిగిందని ఆయన విమర్శించారు. కేంద్రంలో, రాష్ట్రంలో సుపరిపాలన కావాలంటే బిజెపి పాలన వల్లే సాధ్యమవుతుందని రాష్ట్రప్రజలు ఈ విషయంలో జాగ్రత్తగా వహించి రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆదరించాలని సూచించారు. బిజెపి ఏపి రాష్ట్ర సహాయ ఇన్‌చార్జ్ సునీల్ డియోదర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అత్యధిక ప్రాధాన్యత ఇస్తుంటే స్పెషల్ స్టేటస్ పేరిట బంగారు ఉంగరాన్ని కాదని ఇనుప ఉంగరాన్ని రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీ నేతలు కోరుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కుటుంబ పాలన, అవినీతి పాలన, కులతత్వ పార్టీల పాలన ప్రాంతీయ పార్టీలో ఉందని, ఇందుకు భిన్నంగా బిజెపి అభివృద్ధి పాలనను బిజెపి అందిస్తుందని, రానున్న రోజుల్లో బిజెపిని రాష్ట్ర ప్రజలుఆదరించాలని సూచించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కనంపల్లి చిరంజీవిరెడ్డి,జిల్లాఅధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులుతోపాటు పలువురు రాయలసీమ నేతలు పాల్గొన్నారు.






సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, హాజరైన బిజెపి నేతలు

## ధర్మవరం ఎమ్మెల్యే అండతో రెచ్చిపోతున్న గూండాలు

### మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ




మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ

**అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో:** ధర్మవరం నియోజకవర్గంలో రోజురోజుకీ శాంతి భద్రతలకు పెద్ద ఎత్తున భంగం వాటిల్లుతోంది. ధర్మవరం ఎమ్మెల్యే అండదండలతో నియోజకవర్గ వ్యాప్తంగకెక్కడో ఒక చోట ప్రతిరోజు దొమ్మిలు, దౌర్జన్యాలు, దాడులు, హత్యాయత్నాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అండతో వైసీపీ గూండాలు రెచ్చిపోతున్నారని ఎమ్మెల్యేకు, అతను పెంచిపోషిస్తున్న గూండాలను ప్రజలు తరిమికొట్టే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. పోలీసులు సైతం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. నిన్నటి రోజున వైసీపీ గూండాల చేతిలో చిన్న రామయ్య అనే వ్యక్తి బలయ్యాడన్నారు. మృతి చెందిన చిన్న రామయ్య భౌతికకాయాన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆయన సందర్శించి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ధర్మవరంలో ఆరాచక పాలన అంతమయ్యేందుకు సమయం దగ్గర పండిందని ఆయన ధ్వజమెత్తారు. బత్తలపల్లి ఎస్.ఐ వైసీపీ కండువా కప్పుకుని విధులు నిర్వహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. నిరంతరం కొందరు పోలీసులు ఎమ్మెల్యే ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తగిన మూల్యం వారు చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.బత్తలపల్లి సంఘటనకు బాధ్యులైన వారిని, ఆ దాడికి ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన సత్యసాయిజిల్లా ఎస్పీని కోరారు. బత్తలపల్లి వైసీపీ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న శివకృష్ణను పరామర్శించే వైద్యఖర్చుల కోసం 50వేల రూపాయల ఆర్థికసహాయాన్ని గోనుగుంట్ల బాధిత కుటుంబానికి అందజేశారు.

# అమ్మవారికి ఆషాఢం సారె

## కనకదుర్గమ్మ సేవలో కేరళ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 20, ప్రభాతవార్త :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా మహారాజ మండపము 6వ అంతస్థులో ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ మూర్తి శ్రీ కనకదుర్గమ్మకు సారె సమర్పించడానికి వివిధ ప్రాంతాలకు చెందిన బృందముల వారు రాగా ఆలయాధికారులు వారిని స్వాగతించి, ఉత్సవ మూర్తికి పూజలు నిర్వహించి, అందరికి ఆశీర్వచనాలు అందచేయడం జరిగింది.

**కనకదుర్గమ్మ సేవలో కేరళ రాష్ట్ర మంత్రులు ఎమ్మెల్యేలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయానికి మంగళవారం కేరళ రాష్ట్ర పశు సంవర్ధక మరియు డైరీ డవలప్‌మెంట్ శాఖ మంత్రి జె చెంచురాణి మరియు కేరళ రాష్ట్ర శాసన సభ్యులు రాగా వారికి ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి, అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ట్రస్ట్ సభ్యులు బచ్చు మాధవీకృష్ణ, ఏఈవో పి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

**గురువారం ఆలయ హుండీలు లెక్కింపు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల దేవస్థానం మహామండపము 6వ అంతస్థులో 22న ఉదయం 8 గంటల నుండి హుండీల లెక్కింపు కార్యక్రమము నిర్వహించబడుతుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

**నిత్యాన్నదాన పథక విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు హైదరాబాద్, కూకట్‌పల్లి, వెస్ట్రన్ హిల్స్‌కు చెందిన రాలి భానుమూర్తి కుటుంబ సభ్యులతో కలసి రూ.1,00,000/-లు విరాళమును ఆలయాధికారులకు అందచేశారు.

దాతలకు అమ్మవారి దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటము, ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.





అమ్మవారి ఆలయంలో కేరళ మంత్రులు మరియు ఎమ్మెల్యేలు, ఆలయ అధికారులకు అన్నదాన విరాళం అందిస్తున్న దాతలు

# లక్షలోపు రుణాలు మాఫీ ఉత్త మాటేనా?

> వెంటనే రూ.21వేల కోట్లు విడుదల చేయండి
>
> 31 లక్షల మంది రైతులకు రుణాలను తక్షణమే మాఫీ చేయండి
>
> వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** ఎన్నికలలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవడం లేదని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. రెండు సార్లు ఓట్లు వేసిన ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చరిత్ర ఈ ముఖ్యమంత్రికి దక్కుతుందన్నారు. దేశానికి రైతే పెద్ద దిక్కు అని, రైతు కష్టపడకుంటే అన్ని వ్యవస్థలు, రంగాలు ఆగిపోతాయన్నారు. అలాంటిరైతుల బాగోగులు చూడటం లేదన్నారు. 2014 మాదిరి ఎన్నికల్లో రైతులందరికి లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, 2018 ఎన్నికలల్లోనూ అదే హామి ఇచ్చి రైతులను బురిడి కొట్టించారు. రెండోసారి అదికారంలోకి వచ్చి నాలుగేండ్లు దాటిని ఇప్పటి వరకు రుణామాఫీ చేయలేదన్నారు. విడుదల వారీగా 90వేలలోపు రుణామాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారు. కేవలం రూ.37వేలలోపు రుణాలు ఉన్న రైతులకు మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. 5.66 లక్షల మందికి మాత్రమే రుణామాఫీ చెప్పి మోసం చేశారు. కేవలం రూ.37వేలలోపు రుణాలు ఉన్న రైతులను మాత్రమే మాఫీ చేసి చేతులు దులుపుకున్నారు. సిఎం కెసిఆర్ తీరుతో రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నా్రన్నారు. అది కెసిఆర్ దొర పుణ్యం అన్నారు. రైతు రుణమాఫీ కాకపోవడంతో రైతులు మనస్థాపం చెంది పురుగుల మందు తాగుతున్నా కెసిఆర్ ఇచ్చిన హామిని నెరవేర్చడం లేదన్నారు. చనిపోయిన రైతు కుటుంబాలను బ్యాంకర్లు వేదిస్తున్నా, కెసిఆర్‌కు దున్నపోతు మీద వానపడ్డట్లుగా ఉందన్నారు. లోన్లు ఇచ్చిన బ్యాంకులు, రైతులను డిఫాల్టర్లుగా ముద్రవేశారన్నారు. ఈ విషయంలో కెసిఆర్ సిగ్గుతో తలదించుకోవాలన్నారు. రుణమాఫీతో నిధులను పక్కదారి పట్టించిన ఘనత సిఎం కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. ఆనాడు మహానేత వైఎస్సాఆర్ ఇచ్చిన హామి ప్రకారం యేడాదిలోనే రుణామాఫీ చేస్తే, కెసిఆర్ నాలుగేండ్లు దాటినా ఇచ్చిన హామి నిలబెట్టుకోలేదన్నారు. మాట ఇస్తే తలనరుక్కుంటానని చెప్పే కెసిఆర్ వేల సార్లు మాట తప్పారన్నారు. మాట మార్చారన్నారు. ఇకనైనా రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పి, రైతులకు రుణామాఫీ చేయాలని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. రైతులందరికి రూ.లక్ష రూపాయల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తమది కిసాన్ సర్కార్ అని దేశాలు తిరిగి దొంగ ప్రచారం చేసుకుంటున్న కెసిఆర్ ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలని, లేకపోతే రైతులంతా మీ సర్కారుపై తిరగబడి, మీ కారుకూతల సర్కారును బొందపెడతారన్నారు.

## హైదరాబాద్‌కు తరలివెళ్లనున్న ఎంపి ఎంవివి

### రాజకీయాలు, వ్యాపారలావాదేవీల వల్లే అసత్యఆరోపణలు

**విశాఖపట్నం, జూన్ 20, ప్రభాతవార్త:** విశాఖపట్నం వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇటీవలే రౌడీషీటర్ హేమంత్ మరో ఐదుగురితో కలిసి ఎంపీ భార్య, కుమారుడు, ఆడిటర్‌ను కిడ్నాప్ చేయడం సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. ఈ సంఘటన జరిగిన తర్వాత ఎంపీ కీలక నిర్ణయం తీసుకున్నారు. విశాఖపట్నాన్ని వదిలేసి హైదరాబాద్ వెళ్లిపోవాలని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉన్న వ్యాపారాలపై ఎక్కువ దృష్టి పెట్టనున్నారు. ఏపీలో రాజకీయాలు, వ్యాపారాలు ఒకేసారి చేయడం కష్టమైపోతోందని, రాజకీయాల్లో ఉండటం వల్ల ఎవరో ఒకరు ఏదో ఒకటి వ్యాఖ్యానిస్తుంటే బాధ కలుగుతోందని ఎంపీ అన్నారు. విశాఖలో ప్రజాసేవ కోసం రాజకీయాలు చేస్తానని, వ్యాపారం మాత్రం హైదరాబాద్‌లో చేయాలనే నిర్ణయానికి వచ్చినట్టు తెలిపారు. అధికార పార్టీలో ఉండటం వల్ల తనపై అసత్య ప్రచారాలు ఎక్కువగా వస్తున్నాయని, వైజాగ్ అభివృది ్ధలో ఎంవీవీ బిల్డర్స్ ముఖ్యపాత్ర పోషించిందని చెప్పారు.



ఇక్కడి ప్రజలకు మంచి ప్లాట్లతో పాటు మంచి సరీ ్వస్ కూడా అందించామనే తృప్తి ఉందన్నారు. డబ్బుల కోసం కిడ్నాప్ చేశారని, విశాఖ వదిలి వెళ్లనని, రాజకీయాలకు ముడిపెట్టి వ్యాపారాలను ఎత్తి చూపుతున్నా రన్నారు. ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేందుకు హైదరాబాద్ వెళ్లాలను కుంటున్నట్టు చెప్పారు. తన కుటుంబ సభ్యులను కిడ్నాపర్లు చిత్రహింసలకు గురిచేశారని, వారి స్థానంలో తానుంటే చచ్చిపోవడం లేదంటే చంపడమో చేసేవాణ్ని అన్నారు. ఈ విషయమై ప్రత్యేకంగా సీఎంను కలిసే ఉద్దేశం లేదన్నారు. కిడ్నాపర్లకు శిక్ష పడేంతవరకు తాను ఏం చేయాలో అంతా చేస్తానన్నారు. గతంలో మధురవాడలోని సాయిప్రియ గార్డెన్స్ వద్ద ఎంపీ ఎంవీవీ చేపట్టిన ప్రాజెక్టు విషయంలో కూడా వివాదం తలెత్తిన సంగతి తెలిసిందే. ఎంపీపై కేంద్ర ఇంటెలిజెన్స్ విభాగానికి చెందిన నాన్ కేడర్ ఎస్పీ ఒకరు ఆరోపణలు చేశారు.

## విధుల్లో చేరిన హైదరాబాద్ కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ 15 రోజుల సెలవు ముగించుకుని మంగళవారం నాడు విధుల్లో చేరారు. విదేశీ పర్యటన నిమిత్తం ఆయన 15 రోజుల పాటు సెలవులో వెళ్లడం తెలిసిందే. కమిషనర్ సెలవులో వున్న సమయంలో శాంతి భద్రతల అదనపు కమిషనర్ విక్రం సింగ్ మాన్ ఇంఛార్జి కొత్వా ల్‌గా వ్యవహరించారు. కాగా మంగళవారం ఉదయం కొత్వాల్ బాధ్యతలు తీసుకోవడంతో పాటు అధికారులతో రోజువారి సమావేశాలు నిర్వహించారు. కాగా కమిషనర్ ఆనంద్ సెలవుపై వెళ్లిన విషయాన్ని, ఆయన స్థానంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ ఇంఛార్జిగా నియమించిన విషయాన్ని పోలీసు శాఖ రహస్యంగా వుంచడం గమనార్హం.

## నేటి నుంచి తెలంగాణలో 15 కేంద్రాల్లో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మూల్యాంకనం ప్రారంభం

### జూలై రెండో వారంలో ఫలితాలు

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ముగియడంతో నేటి(బుధవారం) నుంచి మూల్యాంకనను ప్రారంభించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 15 కేంద్రాల్లో మూల్యాంకనాన్ని ప్రారంభించనున్నారు. అందులో ఒకటి ఒకేషన్ విద్యార్థుల జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రం.

ఈ నెల 12 నుంచి 17 వరకు ఇంటర్మీడియట్ ప్రధాన పరీక్షలు జరగగా.. సోమవారం, మంగళవారంలో బ్రిడ్జి కోర్సు పరీక్షలు జరిగాయి. మూల్యాంకనాన్ని జులై మొదటి వారంలో పూర్తి చేయనున్నారు. జులై రెండో వారంలో ఫలితాలను వెల్లడించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకనం కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించడం లేదు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 933 కేంద్రాలను ఏర్పాటు చేశారు.

మొదటి సంవత్సరం పరీక్షలకు 2,70,583 మంది విద్యార్థులు.. ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 1,41,742 మంది కలిపి మొత్తంగా 4,12, 325 మంది విద్యార్థులు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సెకండియర్ విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు.

## పిల్లల జీవితాలకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాలు

### బిజెపి నేత విక్రమ్‌గౌడ్

**హైదరాబాద్, జూన్ 20, ప్రభాతవార్త:** పిల్లల జీవితాలకు బలమైన పునాది అంగన్‌వాడీ కేంద్రాల నుంచే ప్రారంభం అవుతుందని బిజెపి నేత విక్రమ్‌గౌడ్ అన్నారు. మంగళవారం గోషామహల్ నియోజకవర్గం పరిధిలో 53 అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలకు ఉచితంగా ప్రీ మెటీరియల్ పంపిణీ చేశారు.

# ధోనీ లెజెండ్‌గా ఎలా మారాడంటే!

## ఆసక్తికర ఘటనను పంచుకున్న మాజీ క్రికెటర్




**న్యూఢిల్లీ:** ఎంఎస్ ధోనీ క్రికెట్‌లో ఈ పేరే ఓ సంచలనం. టీమిండియాకు రెండోసారి వన్డే ప్రపంచకప్ అందించినా ఐపిఎల్‌లో తన జట్టును అయిదో సారి విజేతగా నిలబెట్టినా ఆ క్రెడిటంతా మహేంద్రుడికే దక్కుతుంది. ఇలా తనదైన వ్యూహాలతో ముందుకు సాగుతూ ఎంతో మంది యువ ఆటగాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తాడు ఈ దిగ్గజం. అతడి గొప్పతనం గురించి తెలిపే ఎన్నో ఘటనలు ఉన్నాయి. వాటిలో ఓ ఆసక్తికరమైన విషయాన్ని మాజీ ఆటగాడు ఆకాశ్ చోప్రా పంచుకున్నాడు. తన ఆలోచనా విధానంతో ధోని ఓ లెజెండ్‌గా ఎలా మారాడో వివరించాడు. 2004లో టీమిండియా జింబాబ్వే, కెన్యా పర్యటనలో ఉంది. ఆ సమయంలో ధోనీ కంటే దినేశ్ కార్తీక్‌కు జట్టులో ఎక్కువ ప్రాధాన్యం ఉండేది. మహీ రిజర్వ్ కీపర్‌గా ఉండగా డికె తుది జట్టులో ఉన్నాడు. ఓ సమయంలో నెట్స్‌లో డికెకు ధోనీ బౌలింగ్ చేయడం చూశా. వెంటనే ధోనీ వద్దకు వెళ్లి ఎందుకు అతడికి బౌలింగ్ చేస్తున్నావు? అతడు నీకు పోటీ కదా. అతడు బాగా ఆడితే నీకు అవకాశాలు రావు కదా. నువ్వు బ్యాటింగ్ లేదా కీపింగ్ ప్రాక్టీస్ చేయాలి. ఎందుకు బౌలింగ్ చేస్తున్నావు? అని ప్రశ్నించాను. వెంటనే దానికి ధోనీ నన్ను ఆపొద్దు, నేను బౌలింగ్ చేయాలి. నువ్వు బ్యాటింగ్ చేస్తానంటే నీకూ బౌలింగ్ చేస్తా అని బదులిచ్చాడు అని చోప్రా ట్విటర్ వీడియోలో ఆనాటి ఘటనను గుర్తు చేసుకున్నాడు. ఆ తర్వాత ధోనీ ఆలోచనా విధానం ఇన్ని సంవత్సరాలుగా అతడిని ఓ విజయవంతమైన క్రికెటర్‌గా ఎలా మార్చిందో నాకర్థమైంది. అతడు ప్రపంచంలోనే గొప్ప క్రికెటర్‌గా ఎలా మారాడో తెలిసింది అని చోప్రా అన్నాడు. అప్పుడు ధోనీ చెప్పిన సమాధానంలోని అర్థం నాకు తెలిసింది. కావాలనుకున్నదాన్ని అతడు ఎలా సాధించగలిగాడో నాకర్థమైంది. ధోనీ , దినేశ్ కార్తిక్‌ను కానీ మరే ఇతర ఆటగాడిని కానీ పోటీగా అనుకోలేదు. అతడితోనే అతడు పోటీ పడ్డాడు. అందుకే అంటుంటారు నీకు నువ్వే పోటీ. ఎప్పుడూ బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తుండాలి అని అంటూ ఆనాటి ఘటనను వివరించాడు. ధోనీ తన గేమ్‌లో మాస్టర్. తన గొప్పతనాన్ని తిరిగి ఆవిష్కరించుకుంటూనే ఉంటాడు. అతడికి ఎవరైనా పోటీ ఉన్నారంటే అది అతడు మాత్రమే అంటూ మహేంద్రుడి గురించి ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు. ఇక ఇటీవల ముగిసిన ఐపిఎల్‌లో తిరిగి చెన్నై జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు ధోనీ. అయిదోసారి ధోనీ సేన విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే. విజేతగా గెలిచి అత్యధిక సార్లు టైటిళ్లు గెలిచిన ముంబయి రికార్డును సమం చేసిన విషయం తెలిసిందే.

# ఐపిఎల్ 2023 : సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి శుభ్‌మన్ గిల్!

**హైదరాబాద్:** టీమిండియా యువ క్రికెటర్ శుభ్‌మన్ గిల్ సంచనల నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్‌లో తాను ప్రాతినిథ్యం వహిస్తున్న గుజరాత్ టైటాన్స్‌కు గుడ్‌బై చెప్పే యోచనలో గిల్ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. అన్ని అనుకున్నట్లు జరిగితే ఐపిఎల్ 2024లో శుభ్‌మన్ గిల్ సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ప్రాతినిథ్యం వహించే అవకాశం ఉంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఆరెంజ్ ఆర్మీలో ఆటగాడిగానే కాకుండా కెప్టెన్‌గా జట్టును నడిపించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ శుభ్‌మన్‌గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ఆ జట్టు వర్గాలు పేర్కొన్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో పాటు పంజాబ్ కింగ్స్ ఫ్రాంచైజీ కూడా గిల్‌కు కెప్టెన్సీ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఆఫర్‌కు శుభ్‌మన్‌గిల్ అంగీకరిస్తే ట్రేడింగ్ ద్వారా గుజరాత్ టైటాన్స్ నుంచి అతన్ని తెచ్చుకునేందుకు ఈ రెండు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయని, అతని కోసం డబ్బులతో పాటు ఇతర ఆటగాళ్లను కూడా వదుకునేందుకు ఈ రెండు జట్లు రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు శుభమన్‌గిల్ కూడా దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నాడని ప్రచారం జరుగుతోంది.




సూపర్‌ఫామ్‌లో ఉన్నప్పుడే అవకాశాలను అందిపుచ్చువాలని, ఐపిఎల్ ఫ్రాంచైజీకి సారథ్యం వహించడం ద్వారా టీమిండియా కెప్టెన్‌గా ఎదగవచ్చని గిల్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటం, 2023 వన్డే ప్రపంచకప్ తర్వాత అతన్ని సారథ్య బాధ్యతల నుంచి తప్పించే అవకాశాలు ఉండటంతో గిల్ తన ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. హార్దిక పాండ్యా పరిమిత ఓవర్ల కెప్టెన్‌గా కొనసాగినా సుదీర్ఘ ఫార్మాట్‌లో తాను సారథ్య బాధ్యతలు అందుకోవచ్చనే యోచనలో గిల్ ఉన్నట్లు సమాచారం. ఒకవేళ హార్దిక్ కెప్టెన్‌గా కొనసాగినా అతని డిప్యూటీగానైనా తనకు అవకాశం లభిస్తుందని ఈ క్రమంలోనే ఐపిఎల్‌లో వీలైనంత త్వరగా కెప్టెన్ కావాలనే ఉద్దేశంతో గిల్ ఉన్నట్లు తెలుస్తోంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో శుభ్‌మన్ గిల్ అసాధారణ ప్రదర్శన కనబరిచిన విషయం తెలిసిందే. 17 మ్యాచ్‌లలో మూడు సెంచరీలు, 4 హాఫ్ సెంచరీలతో 890 పరుగులు చేసిన గిల్ ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా నిలిచాడు.

# పంత్‌లేకపోవడం తీరని లోటే

## కానీ భరత్‌ను బలిపశువును చేయొద్దు: మాజీ కెప్టెన్



**న్యూఢిల్లీ:** ఆంధ్ర క్రికెటర్, టీమిండియా వికెట్ కీపర్ కెఎస్ భరత్‌కు భారత మాజీ కెప్టెన్ అంజుమ్ చోప్రా అండగా నిలిచారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో టీమిండియా ఓటమికి అతడిని కారణంగా చూపడం సరికాదంటూ మద్దతు ప్రకటించారు. దయచేసి అతడిని బలిపశువును చేయవద్దంటూ మేనేజ్‌మెంట్‌కు విజ్ఞప్తి చేశారు. కాగా స్వదేశంలో ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ సందర్భంగా టీమిండియా తరఫున అరంగేట్రం చేశాడు కెఎస్ భరత్. స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ స్థానంలో వికెట్ కీపర్‌గా అవకా శం దక్కించుకున్న అతడు తన విధులను చక్కగా నిర్వర్తించాడు. కానీ కొంతమంది మాత్రం అతడు బ్యాటర్‌గా పంత్ స్థానాన్ని భర్తీ చేయలేకపోయాడంటూ విషం చిమ్మారు. ఈ క్రమంలో ఇంగ్లండ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ 2023లో భరత్ బ్యాటింగ్ తీరుపై కూడా పెదవి విరిచారు. కాగా డబ్ల్యుటిసి ఫైనల్లో ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన భరత్ తొలి ఇన్నింగ్స్‌లో 5 పరుగులకే అవుట్ కాగా రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం 23 పరుగులు చేయగలిగాడు. ఇక ఈ ప్రతిష్టాత్మక ఫైనల్లో టీమిండియా 209 పరుగుల తేడాతో ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కెఎస్ భరత్ బ్యాటింగ్ ప్రదర్శనపై అనవసరపు విమర్శల నేపథ్యంలో అంజుమ్ చోప్రా అతడికి మద్దతు ప్రకటించారు. జులై 12న మొదలుకానున్న వెస్టిండీస్ పర్యటనకు భరత్ స్థానంలో ఇషాన్ కిషన్‌కు చోటు ఇవ్వనున్నారన్న వార్తల నేపథ్యంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ రిషబ్‌పంత్ అందుబాటులో లేకపోవడం టీమిండియాకు తీరని లోటే. కానీ అతడిని దృష్టిలో పెట్టుకుని కెఎస్ భరత్ పట్ల అనుచితంగా ప్రవర్తించడం సరికాదు. నిజానికి వికెట్ కీపర్‌గా అతడు తన బాధ్యతలను చక్కగా నెరవేరుస్తున్నాడు. తన ప్రైమరి జాబ్ కూడా వికెట్ కీపింగే కదా! రిషబ్ పంత్ మాదిరే అతడు కూడా బ్యాటింగ్ అదరగొట్టాలని భావించడం పొరపాటే అవుతుంది. భరత్ లోయర్ ఆర్డర్‌లో ఆడుతున్నాడు. వాస్తవానికి టాపార్డర్ బ్యాటింగ్ బాధ్యతను నెత్తినవేసుకోవాలి. మిడిలార్డర్ వాళ్లకు సపోర్టుగా ఉంటుంది. ఇక లోయర్ ఆర్డర్ వీరందరికీ తమ వంతు సహకారం అందిస్తుందంతే! ఈ విషయాలను మనం ఖచ్చితంగా దృష్టిలో పెట్టుకోవాలని. అంతేగానీ బ్యాటింగ్ సరిగా లేదంటూ అతడిని విమర్శించడం సరికాదు అని అంజుమ్ చోప్రా చెప్పుకొచ్చారు. వికెట్ కీపర్‌గా కెఎస్ భరత్ రాణిస్తున్నాడని అతడిని అదే కోణంలో చూడాలని విజ్ఞప్తి చేశారు. కాగా జులై 12, ఆగస్టు 13 వరకు టీమిండియా వెస్టిండీస్‌లో పర్యటించనుంది.

# ఆటపై ఉన్న అవగాహనతోనే యువరాజ్‌ను కాదని ధోనీని కెప్టెన్ చేశాం

## -మాజీ సెలెక్టర్




**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఉన్న నాయకత్వ లక్షణాలతో పాటు ఆటపై ఉన్న అవగాహనతోనే అతన్ని సారథిగా ఎంపిక చేశామని అప్పటి భారత సెలెక్టర్ భూపిందర్ సింగ్ తెలిపారు. జట్టులో గౌతమ్ గంభీర్, యువరాజ్‌సింగ్, వీరేంద్ర సెహ్వాగ్ వంటి సీనియర్లను కాదనిధోనిని ఎంపిక చేయడానికి గల కారణాలు ఇవేనని ఆయన తాజాగా వెల్లడించారు. డబ్ల్యుటిసి ఫైనల్ ఓటమి నేపథ్యంలో మరోసారి టీమిండియా ఆటతీరుపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో భూపిందర్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. జట్టులో ఉన్న ఆటగాళ్లలో ఒకరిని సారథిని చేయాలని మేం అనుకోలేదు. మేం కెప్టెన్‌గా నియమించానుకునే ఆటగాడికి క్రికెట్‌పై అవగాహన ఉండటంతో పాటు సరైన బాడీ లాంగ్వేజ్, జట్టును ముందుండి నడిపించే నాయకత్వ సామర్థ్యం, టీమ్ వనరులను ఉపయోగించుకునే నైపుణ్యాలు ఉండాలనుకున్నాం. ఇవన్నీ మాకు ధోనీలో కనిపించాయి. సారథిగా ప్రకటించే ముందు ధోనీ ఆటతీరు, బాడీ లాంగ్వేజ్, ఇతరులతో ఎలా మాట్లాడుతున్నాడనే విషయాలను క్షుణ్ణంగా పరిశీలించాం. దాంతో మాకు అతనిపై సానుకూల అభిప్రాయం ఏర్పడింది. అప్పుడే ధోనీని సారథిగా ఎంపిక చేశాం అని భూపిందర్‌సింగ్ చెప్పుకొచ్చాడు. ధోనీ సారథ్యంలో టీమిండియా మూడు ఐసిసి టైటిళ్లు గెలిచింది. 2007 టీ 20 వరల్డ్‌కప్, 2011 వన్డే ప్రపంచకప్‌తో పాటు 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది. అప్పటినుంచి 10ఏళ్లు అయినా టీమిండియా ఐసిసి టైటిల్‌గెలవలేకపోయింది. ద్వైపాక్షిక సిరీస్‌లు గెలిచినా ఐసిసి టోర్నీల్లో నాకౌట్ చేరినా టైటిల్ మాత్రం అందుకోలేకపోతోంది. ఈ క్రమంలోనే ఐసిసి టోర్నీల్లో భారత్ విఫలమైనప్పుడల్లా ధోనీ అభిమానులు రచ్చ చేస్తున్నారు.

# ప్రేమపై కింగ్ కోహ్లీ క్రిప్టిక్ పోస్ట్

## అర్థంకోసం డిక్షనరీ కనిపెట్టమంటున్న నెటిజన్లు





**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లి నుంచి ఏ చిన్న పోస్ట్ వచ్చినా అది సోషల్ మీడియాను ఓ ఊపు ఊపేస్తుంది. అదే క్రిప్టిక్ పోస్ట్. అయితే దాని అర్థం ఏమిటో తెలియక నెటిజన్ల తలతిరిగిపోతోంది. అలాంటి పోస్ట్‌నే కోహ్లి మళ్లీ పెట్టాడు. చివరిసారిగా ఆస్ట్రేలియాతో ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన కింగ్ కోహ్లి మంగళవారం ప్రేమ గురించి ఇన్‌స్టా స్టోరీ పెట్టాడు. అందులో ప్రేమ అనేది మనల్ని పంచుకున్న వారికి గుర్తింపు. మీఆనందాన్ని కోరుకునేది మీరే అనిఅర్థం వచ్చేలా ఓ కొటేషన్ షేర్ చేశాడు. అయితే ఆ పోస్ట్‌ని కోహ్లి ఎందుకు పెట్టాడు? ఎవరి కోసం పెట్టాడనే వివరాలు తెలియరాక అటు విరాట్ అభిమానులు, ఇటు నెటిజన్లు పిచ్చెక్కిపోతున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను షేర్ చేస్తున్నారు. ఇంకా దానిపై పలువురు నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. ఈ పోస్ట్‌కి ఎవరైనా అర్థం చెప్పండయ్యా కోహ్లి పోస్ట్‌లకు అర్థం చెప్పే డిక్షనరీ ఎవరైనా కనిపెడితే బాగుంటుంది అంటూ రాసుకొచ్చారు.

# వాణిజ్యం

# అలీబాబాకు కొత్త చైర్మన్, సిఇఒ

**బీజింగ్, జూన్ 20:** చైనాకు చెందిన దిగ్గజ వ్యాపార సంస్థ అలీబాబాలో నాయకత్వ మార్పు చోటు చేసుకుంది. ఎనిమిదేళ్లుగా చైర్మన్‌గా వ్యవహరిస్తున్న డేనియల్ ఝూంగ్‌ను పదవి నుంచి తప్పించారు. ఆయన స్థానంలో ప్రస్తుతం ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న జోసెఫ్ సాయ్ బాధ్యతలు స్వీకరించనున్నారు. అలీబాబాలో కీలకంగా ఉన్న టావోబావో, మాల్ ఆన్‌లైన్ వాణిజ్య విభాగాలకు చైర్మన్‌గా ఉన్న ఎడ్డీ వూ, అలీబాబా గ్రూప్‌నకు సిఇఒగా వ్యవహరించనున్నారు. కంపెనీ షేర్ల పతనం, కొవిడ్ తర్వాత పుంజుకోవడంలో సంస్థ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న తరుణంలో నాయకత్వ మార్పు జరగడం విశేషం. కొత్త బాధ్యతలు స్వీకరించనున్న జోసెఫ్ సాయ్, ఎడ్డీ వూ ఇరువురూ అలీబాబా సహ-వ్యవస్థాపకుడు జాక్ మాకు నమ్మకస్తులు కావడం విశేషం. పైగా వీరివురూ కంపెనీ సహ-వ్యవస్థాపకులు కూడా. క్లౌడ్ కంప్యూటింగ్ నుంచి లాజిస్టిక్స్, అంతర్జాతీయ వాణిజ్యంలో కంపెనీని పటిష్టపరుస్తామని ఇటీవలే అలీబాబా ప్రకటించింది. ఇందుకోసం ఆరు మార్గాల పునర్వ్యవస్థీకరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు తెలిపింది. ఈ తరుణంలో ఝూంగ్ కీలక పదవి నుంచి వైదొలగనుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. క్లౌడ్ బిజినెస్‌కు ఝూంగ్ నేతృత్వం కొనసాగుతుందని అలీబాబా గ్రూప్ తెలిపింది. 2015లో ఝూంగ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీ ఆన్‌లైన్, భౌతిక స్టోర్లను మిళితం చేస్తూ ఆయన తీసుకొచ్చిన కొత్త రిటైల్ వ్యాపార నమూనా మంచి విజయాన్ని అందుకుంది. దీంతో మాల్స్, సూపర్‌మార్కెట్ల విభాగంలో అలీబాబా అగ్రస్థానానికి చేరుకుంది. ఈ క్రమంలో చైనాలోనే అత్యంత విలువైన కంపెనీగా అలీబాబా అవతరించింది.




# పసిడిపై యేటా 13శాతానికిపైగా రాబడి!




**న్యూఢిల్లీ, జూన్ 20:** సార్వభౌమ బంగారం బాండ్లు పెట్టుబడి దారులకు మంచి రాబడులను అందిస్తున్నాయి. గత ఎనిమిదేళ్ల గణాంకాలను చూస్తే ఇదే విషయం తెలుస్తోంది. 2015లో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. భౌతిక బంగారంలో పెట్టుబడులను తగ్గించేందుకు, ఈ డిజిటల్ బంగారం బాండ్‌ను తీసుకొచ్చింది. భౌతిక బంగారంపై పెట్టుబడులను తగ్గిస్తే అది దిగుమతుల భారాన్ని తగ్గిస్తుంది. తద్వారా కరెంట్ ఖాతా లోటు కూడా తగ్గుతోంది. 2015 నుంచి ఇప్పటివరకు ఆర్‌బిఐ 66 విడతల్లో బంగారం బాండ్లలో పెట్టుబడులను స్వీకరించింది. అప్పటి నుంచి చూసుకుంటే సగటు వార్షిక రాబడి రేటు 13.77 శాతంగా ఉన్నట్లు గణాంకాలు తెలియచేస్తున్నాయి. నాటి నుంచి ప్రతి విడత సార్వభౌమ బంగారం బాండ్ల పథకంలో ఇన్వెస్ట్ చేస్తూ వచ్చి ఉంటే, యేడాదికి కనిష్టంగా 4.48 శాతం నుంచి గరిష్టంగా 51.89 శాతం చొప్పున రాబడులు వచ్చాయి. పైగా దీనికి యేటా ఆర్‌బిఐ చెల్లించే 2.5శాతం వడ్డీరేటు అదనం అని చెప్పుకోవాలి. సార్వభౌమ బంగారం బాండ్లలో పెట్టుబడులు పెట్టిన వారికి, పెట్టుబడి విలువపై యేటా 2.5 శాతం చొప్పున పథకం కాల వ్యవధి ఎనిమిదేళ్ల పాటు వడ్డీ చెల్లిస్తారు. కాల వ్యవధి ముగిసిన తర్వాత అప్పటి మార్కెట్ విలువ ఆధారంగా బంగారం పరిమాణంపై చెల్లింపులు చేస్తారు. అంతేకాకుండా ఎనిమిదేళ్లపాటు ఇందులో పెట్టుబడి కొనసాగించి వారికి లాభం ఎంత వచ్చినా దానిపై పన్ను ఉండదు.

# ఇండియాలో స్మార్ట్‌ఫోన్ల తయారీ: గూగుల్

**వాషింగ్టన్, జూన్ 20:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజాలు ఒక్కొక్కటిగా భారత దేశానికి తమ ఉత్పత్తిని మారుస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా తన పిక్సెల్ స్మార్ట్‌ఫోన్ల తయారీకి కొంతమేర భారత్‌కు తరలించే పనిలో గూగుల్ ఉంది. భారత్ అందిస్తున్న ప్రోత్సాహకాలతో ఇప్పటికే ఐఫోన్ మేకర్ ఆపిల్ రికార్డుస్థాయిలో ఉత్పత్తిని కొనసాగిస్తోంది. తాజాగా ఇదే అవకాశాన్ని వినియోగించుకోవాలని గూగుల్ యత్నిస్తోంది. ఇందులో భాగంగా లావా ఇంటర్నేషనల్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్ ఇండియా లిమిటెడ్, ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ సంస్థలతో ముందస్తు చర్చలు ప్రారంభించింది. వీటి ద్వారా తయారీని ఇండియాకు మార్చే టెక్ దిగ్గజం ఉంది. చైనాలో కఠినమైన కొవిడ్ లాక్‌డౌన్ నిబంధనలు, అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం వంటి కారణాలతో అప్రమత్తమవుతున్న అనేక కంపెనీలు, మోడీ ప్రభుత్వం అందిస్తున్న అందిపుచ్చుకునేందుకు తమ తయారీని ఇండియాకు షిఫ్ట్ చేస్తున్నాయి. గత నెలలో కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయంలో సిఇఒ సుందర్ పిచాయ్‌ని కలిసిన తర్వాత తాజా అభివృద్ధి వెలుగులోకి వచ్చిం ది. ఈ క్రమంలో భాగస్వామ్య చర్చల కోసం గూగుల్ ఎగ్జిక్యూటివ్‌లలో దాని వినియోగదారు హార్డ్‌వేర్ విభాగం ఆపరేటింగ్ చీఫ్ అనా కొరల్స్, గ్లోబల్ సప్లైనింగ్ ప్రొడక్ట్ ఆపరేషన్స్ సీనియర్ డైరెక్టర్ మ్యాగీ వీ ఈనెలలో ఇండియాను సందర్శించారు. గత యేడాది 9 మిలియన్ల పిక్సెల్ స్మార్ట్‌ఫోన్‌లను తయారు చేసిన గూగుల్ తన ఉత్పత్తిని చైనా, వియత్నాం నుంచి తరలించే ప్రణాళికతో ఉందని తెలుస్తోంది.




# టాటాలకు గట్టి పోటీ ఇస్తున్న ఇండిగో..

**ముంబై, జూన్ 20:** దేశీయ విమానయాన రంగంలో మెజారిటీ వాటాను కలిగి ఉన్న ఇండిగో టాటాల ఎయిర్ ఇండియాకు పోటీ ఇవ్వడంలో తగ్గేదే లేదంటోంది. ఇందుకోసం ప్యారిస్ ఎయిర్ షో వేదికగా చారిత్రాత్మక డీల్ ప్రకటించింది. యూరోపియన్ ఏవియేషన్ కంపెనీ ఎయిర్‌బస్‌లోని ఎ320 కుటుంబానికి చెందిన 500 విమానాలకు ఆర్డర్ పెట్టింది. చరిత్రలో ఎయిర్‌బస్ కంపెనీకి ఇంత పెద్ద సంఖ్యలో విమానాల ఆర్డర్ చేయలేదని ఇండిగో ప్రకటించింది. ఈ మెగా కొనుగోలు డీల్ విలువ 55 బిలియన్ డాలర్లని తెలుస్తోంది. పెద్ద ఆర్డర్ కారణంగా కంపెనీకి తక్కువ ధర ప్రయోజనం లభించనుంది. దీనికి ముందు టాటాల యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా 2022 ఫిబ్రవరిలో 470 విమానాల కోసం మెగా ఆర్డర్ పెట్టింది. బోయింగ్ సంస్థతో చేసుకున్న ఈ డీల్ విలువ దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైనదిగా వెల్లడైంది. ప్రస్తుతం ఏవియేషన్ రంగంలో మెజారిటీ కస్టమర్లకు కలిగి ఉన్న ఇండిగో రెండు దశాబ్దాల్లోనే స్టార్టప్ కంపెనీ స్థాయి నుంచి 60శాతం మార్కెట్ వాటా పొందింది. ఇదే క్రమంలో గత యేడాది మార్కెట్లోకి వచ్చిన ఆకాశ కూడా తన సేవలను విస్తరించేందుకు నిధులను సమీకరిస్తోంది. ప్రస్తుతం ఇండిగో 300ల కుపైగా విమానాలతో సేవలను కొనసాగిస్తోంది. ఈ కంపెనీకి ఇప్పటికే ఆర్డర్ పెట్టిన 480 విమానాల డెలివరీ పూర్తికావాల్సి ఉంది. అయితే తాజాగా కొత్త విమానాల కోసం ఆర్డర్ చేయడం ద్వారా 2030-35 నాటికి స్థిరమైన డెలివరీలను పొందుతుందని తెలుస్తోంది. 2006లో గురుగావ్ కేంద్రంగా సేవలను ప్రారంభించిన కంపెనీ ఇప్పటి వరకు మొత్తంగా 1,330 విమానాలకు ఎయిర్‌బస్ వద్ద ఆర్డర్ పెట్టింది.




# ఎలక్ట్రిక్ కార్లపై మహిళల ఆసక్తి

**ముంబై, జూన్ 20:** మహిళలు ఎలక్ట్రిక్ కార్ల పట్ల మక్కువ చూపిస్తున్నారు. టాటా మోటార్స్ సంస్థ టియాగో ఎలక్ట్రిక్ కార్ల విక్రయ గణాంకాలు ఇదే విషయాన్ని తెలియచేస్తున్నాయి. చిన్న పట్టణాల్లో టియాగో ఈవీ అమ్మకాలు ఎక్కువగా నమోదవుతున్నాయి. గతేడాది సెప్టెంబర్‌లో విడుదలైన టియాగో ఈవీ కారు ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్ రికార్డులు సృష్టిస్తోంది. తక్కువ ధరకు మెరుగైన ఫీచర్లతో ఈ కారు వస్తుండడం పట్ల కస్టమర్లు మక్కువ చూపిస్తున్నారు. ఇప్పటికే 15వేల యూనిట్లను ఈ సంస్థ విక్రయించింది. మరింత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే ఇప్పటి వరకు విక్రయించిన యూనిట్లలో మహిళలు సొంతం చేసుకున్నవి అధిక సంఖ్యలోనే ఉన్నాయి. సుమారు 24 శాతం కొనుగోలుదారులు మహిళలుగా ఉన్నారు. కానీ కార్ల పరిశ్రమలో సగటు మహిళా కస్టమర్లు 12శాతంగానే ఉండడం విశేషం. అంటే సంప్రదాయ కార్లతో పోలిస్తే ఎలక్ట్రిక్ కార్ల వైపు మొగ్గు చూపించే మహిళలు రెట్టింపు సంఖ్యలో ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా టియాగో ఈవీ కస్టమర్లలో 56శాతం మంది వయసు 49యేళ్లలోపు ఉండడం గమనించొచ్చు.




# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 20:** దేశీయ స్టాక్‌మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే బాటలో కొనసాగాయి. కనిష్టాలవద్ద కొనుగోళ్ల మద్దతుతో పుంజుకున్న మార్కెట్లు చివరి అరగంటలో స్పష్టమైన లాభాల్లోకి మళ్లాయి. చివరికిసెన్సెక్స్ 159.40 పాయింట్లు లాభపడి 63,327.70 పాయింట్లు వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 61.25పాయింట్లు పెరిగి 18,816.70 పాయింట్ల వద్ద నిలిచింది. టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎన్‌టిపిసి, యాక్సిస్ బ్యాంకు, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, ఎల్‌అండ్‌టి, విప్రో, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్,సన్‌ఫార్మా, ఎంఅండ్‌ఎం, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, ఎస్‌బిఐ, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి. ఇన్నోవేటర్స్ ఫకేడ్ సిస్టమ్స్‌కు రెండు భారీ ఆర్డర్లు లభించాయి. కంపెనీ షేరు 10శాతం పెరిగి రూ.145.20 వద్ద నిలిచింది. 500 నేరో బాడీ విమానాల ఆర్డరును ఎయిర్‌బస్‌కు ఇచ్చినట్లు ఇండిగో ప్రకటించిన నేపథ్యంలో కంపెనీ షేరు రూ.2,490 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 0.28 శాతం పెరిగి రూ.2,439 వద్ద నిలిచింది.

# ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్‌పై సెబి కొరడా..

**ముంబై, జూన్ 20:** పెట్టుబడి దారుల ప్రయోజనాలను కాపాడేందుకు సెబి మరోసారి రంగంలోకి దిగింది. క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసినందుకు కార్వీ సంస్థపై ఇటీవల చర్యలు చేపట్టింది. తాజాగా ఇదే ఆరోపణల నేపథ్యంలో బ్రోకరేజ్ సంస్థ ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్‌పై కొరడా ఝుళిపించింది. కొత్త ఖాతాదారులను ఆన్‌బోర్డ్ చేయకుండా రెండేళ్లపాటు నిషేధించింది. ఏప్రిల్ 2011 నుంచి జనవరి 2017 మధ్య ఐఐఎఫ్ఎల్ ఖాతా పుస్తకాలను కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటరీ అనేకసార్లు తనిఖీ చేసిన తర్వాత ఆ ఆదేశాలు జారీచేసింది. తన యాజమాన్య ట్రేడ్‌ల సెటిల్‌మెంట్ కోసం క్లయింట్ల నిధులను దుర్వినియోగం చేసిందని సెబి తన విచారణలో తేలింది. అలాగే డెబిట్ బ్యాలెన్స్, క్లయింట్ల ట్రేడ్‌ల విషయంలోనూ ఉల్లంఘనలు జరిగినట్లు గుర్తించింది. ఐఐఎఫ్ఎల్‌కు సంబంధించిన పూర్తి డేటాను పరిగణనలోకి తీసుకుంటే, క్రెడిట్ క్లయింట్ల సొమ్మును దుర్వినియోగం చేసింది. తన స్వంత యాజమాన్య ట్రేడ్‌లకు నిధులు సమకూర్చింది. తద్వారా సెబి 1993 సర్క్యులర్‌లోని నిబంధ నలను ఉల్లంఘించింది అని సెబి సభ్యులు ఎస్‌కె మొహింతి తన 64 పేజీల తుది ఉత్తర్వులో పేర్కొన్నారు. ఏప్రిల్ 2011 నుంచి జూన్ 2014 మధ్య 42 ట్రేడింగ్ రోజులలో తన స్వంత లావాదేవీలకు నిధుల కోసం క్రెడిట్ బ్యాలెన్స్‌లను కలిగిన ఖాతాదారుల నిధులను కంపెనీ ఉయోగించింది. సెబి ప్రవర్తనా నియమావళికి నమోదిత బ్రోకర్లు అందరూ కట్టుబడి ఉండాలి. అయితే ఈ నిబంధనలను కూడా బ్రోకింగ్ సంస్థ ఉల్లంఘించినట్లు తేలింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14